ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 222 పేజీలు: 10+4 వెల: 6.50



భారత్‌లో బయటపడిన మంకీపాక్స్ తొలికేసు 5
రైలు కిందపడి కానిస్టేబుల్ ఆత్మహత్య 6




ఆదివారం మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న హైడ్రా

# అక్రమ కట్టడాలపై మరింత 'వేటు'

## ఒకే రోజు మూడు నిర్మాణాలను తొలగించిన హైడ్రా

## 208 విల్లాలను సీజ్ చేసి వాటికి నోటీసులు

## జయభేరి కన్‌స్ట్రక్షన్స్‌కు నోటీసులు

## తామే తొలగిస్తామన్న నటుడు మురళీమోహన్

**హైదరాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** నగరంలో అక్రమ కట్టడాలను కూల్చివేసే పనిని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) కొనసాగిస్తోంది. మాదాపూర్‌లోని సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన అపార్టుమెంట్‌ను కూల్చివేశారు. మల్లంపేట కత్వా చెరువు, దుండిగల్‌లోని అనధికారిక విల్లాలను కూడా హైడ్రా కూల్చివేస్తోంది. ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్‌లోని విల్లాలను హైడ్రా కూల్చివేసింది. సున్నం చెరువు మొత్తం వైశాల్యం 26 ఎకరాలు, చెరువలోని ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లలో అక్రమనిర్మాణాలుచేపట్టారు. వీటిలో భారీ షెడ్లు, భవనాలు ఉన్నాయి. హైడ్రా అధికారులు వాటిని కూల్చివేస్తున్నారు.సున్నంచెరువు ఎఫ్‌టిఎల్‌లో సర్వే నంబర్లు 12,13,14,16లో పదుల సంఖ్యలో షెడ్లు నిర్మించి అక్రమార్కులు వ్యాపారాలు సాగిస్తున్నారు. భారీనిర్మాణాల మధ్యఈ కూల్చివేతలు కొనసాగాయి.దీంతో కొందరు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో హైడ్రా అధికారులు మరో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. రెండేళ్లక్రితం కూల్చివేసిన మున్సిపల్ అధికారులు, మళ్లీ యజమాని నిర్మాణం చేపట్టారు. అనుమతులు లేకుండా జి ప్లేస్2 నిర్మాణం చేపట్టడంతో హైడ్రా అధికారులు ఎంట్రీ ఇచ్చారు. కూల్చివేసిన మళ్లీ నిర్మాణం చేపట్టారని కూల్చివేశారు అధికారులు. ఇక మరోవైపు షబ్బీర్ భాయ్ బిర్యానీ వాలా హోటల్‌ను కూల్చివేశారు. దీంతో హోటల్ యజమాని అడ్డుకున్నారు. ఇది అక్రమ నిర్మాణ మని అందుకే కూల్చేస్తున్నట్లు >>2



## నివాసం ఇళ్లను కూల్చివేయం

### నిర్మాణదశలోనివే కూలుస్తున్నాం

### ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఉన్న స్థలాలు, ఇళ్లు కొనుగోలు చేయెద్దు: హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** ఎట్టి పరిస్థితుల్లోనూ సామాన్య ప్రజలు ఇప్పటికే నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోమని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ >>2


బాధితుల ఆత్మహత్య యత్నంతో ఉద్రిక్తత 7


# లెక్కలకందని వరద నష్టం

## క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న మంత్రులు, అధికారులు

## నేటి మధ్యాహ్నంలోగా నివేదికలు పంపాలని సిఎస్ ఆదేశం

## ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన డి.సిఎం భట్టి, మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్ 8:** కొద్దిరోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు తీవ్ర నష్టం మిగిల్చాయి. ప్రకృతి విలయంతో సర్వస్వంకోల్పోయిన వారెందరో,ఒకరిది గూడు అయితే, మరొకరిది ఆరుగాలంశ్రమించి పండించిన పంట. ఇలా ఒకటా, రెండా భారీ వరదతో గంటల వ్యవధిలోనే సర్వస్వం కోల్పోయిన పరిస్థితి, వర్షం తగ్గుముఖం పట్టడంతో అధికారులు ముంపు ప్రాంతాల బాట పట్టారు. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ ఎంత నష్టం వాటిల్లిందో ఆరా తీస్తున్నారు. జోరు వానలకి సూర్యపేట జిల్లా వ్యాప్తంగా ఆపార నష్టం వాటిల్లింది. ఈసారి వరదల వల్ల జరిగిన నష్టం ఎప్పుడూ జరగలేదని జిల్లా వాసులు వాపోతున్నారు. వానలు తగ్గుముఖం పట్టడంతో నష్టాన్ని లెక్కించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. సుమారు 27వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 15చోట్ల చెరువులు,ఆరుచోట్ల కాల్వల కట్టలు తెగిపోవడంతో వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. మొత్తం 11 చోట్లరహదారులు ధ్వంసమయ్యాయి. 16ప్రాంతాల్లో రహదారులపై నుంచి వర్షం నీరు ప్రవహించడంతో పాక్షికంగా దెబ్బతిన్నాయి. వాటి తాత్కాలిక మరమ్మత్తులకు రూ.92.50లక్షలు, శాశ్వత మరమ్మతులకు రూ. 2280 లక్షలు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. కోదాడ మండలంలో తొగర్రాయి, కూచిపూడి వరద బాధల నుంచి ఇంకా తేరుకోలేక పోతున్నాయి. గ్రామాల్లో 15కి పైగా ఇళ్లు కూలిపోగా మరో 15 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వరదలతో 4 గేదెలు,20 గొర్రెలు వరదల్లో కొట్టుకుపోయి మృత్యువాత పడ్డాయి. వరద తాకిడికి ఇంట్లో వస్తువులు చెల్లాచెదురై కట్టుబట్టలే మిగిలాయి. తినడానికి తిండిలేక ఉండటానికి ఇళ్లులేక గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వమే స్పందించి అన్ని విధాల ఆదుకోవాలంటూ బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. కరీంనగర్ జిల్లా రాగంపేటలో పందివాగు వరదతో సమీపగ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. >>2



ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, అధికారులు


వరద బాధితుల కోసం ఎంత ఖర్చయినా వెనుకాడం: భట్టి 7


# బాధితులకు పూర్తిసాయం

## ముందుగా ఉన్న నిధులు ఖర్చు చేయండి

## గతంలో ఖర్చు లెక్కలు చెప్పని బిఆర్ఎస్ ప్రభుత్వం

## వరద ప్రాంతాల్లో పర్యటించనున్న కేంద్ర బృందం

## పూర్తి నివేదిక పంపండి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ఆదివారం ఖమ్మం ధంసలాపురం కాలనీలో బాధితుల గోడు వింటున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** తుఫాన్ ఉప్పెనతో సర్వసం కోల్పోయిన బాధితులను ఆదుకోవాల్సిన సమయం ఇది. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు. రాజకీయాలకు అతీతంగా మేము ఉన్నామంటూ సర్వసం కోల్పోయిన బాధితులలో ఆత్మస్థైర్యంను నింపి వాళ్లకు బాసటగా నిలిచి ఆదుకునేందుకు వచ్చాం. భారత ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తెలంగాణలో జరిగిన తుఫాన్ భీభత్సంపై వెంటనే అడిగి తెలుసుకున్నారు. కేంద్ర అన్ని విధాలా అదుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలాగే పని చేస్తోందని కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి పేర్కొన్నారు. ఆదివారం మున్నేరు పరివాహక ప్రాంతాల్లోని వరద బాధితులను పరామర్శించేందుకుగాను కిషన్‌రెడ్డి, ఎంపీలు,ఈటల రాజేందర్, విశ్వేశ్వర్‌రెడ్డిలతో పాటుగా రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార యంత్రాంగంతో కలిసి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ధంసలాపురం కాలనీ, తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలలో పర్యటించారు. మున్నేరు వరదకు ఇండ్లు, వస్తు సామాగ్రిని,పంటలు కొల్పోయిన బాధిత కుటుంబాలను కిషన్‌రెడ్డిలతో పాటు బృందం పరామర్శించి ఓదార్చారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద అపత్కాల విపత్కర నిధులు రూ.1345కోట్లు ఉన్నాయని వాటిని ఖర్చు చేయాలని కోరారు.వాటితో పాటు అస్తి, పంట, ఇండ్లు కోల్పోయిన వారికి కేంద్ర ప్రభుత్వం మరింత సహాయం >>2



# మరో 3 రోజులు అతి భారీ వర్షాలు

## ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు8:** అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో మున్సిపల్ అధికారులు సిద్ధం అయ్యారు. ఏవైనా వరద సమస్యలు తలెత్తితే వెంటనే సహాయం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు అవసరమైతే తప్పబయటకు రావద్దని అధికారులు >>2

# పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నేడు తీర్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు8:** పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సోమవారం తెలంగాణ హైకోర్టు తీర్పును వెల్లడించనుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటీషన్‌పై ఆగస్టులో విచారణ జరిపిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలకు స్పీకర్‌ను ఆదేశించాలని బిఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. తమ ఫిర్యాదును స్పీకర్ స్వీకరించలేదంటూ ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి,వివేకానంద కోర్టు తలుపు తట్టారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోపు స్పీకర్ అనర్హత వేటు వేయాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ మారిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని కోరారు. సోమవారం వెలువడే తీర్పుపై అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతల్లో ఉత్కంఠ నెలకొంది.


నేడు 16వ ఫైనాన్స్ కమిషన్ మీటింగ్
15వ కమిషన్ నిధులు రానట్లే! 6




# సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు జర్నలిస్టులే

## ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో వారూ భాగస్వాములవ్వాలి

## నిజమైన జర్నలిస్టులకే ఇక అక్రెడిటేషన్ కార్డులు

## పేట్ బషీరాబాద్ స్థల పత్రాలను జర్నలిస్టు యూనియన్‌కు అందించిన సిఎం రేవంత్

3



సివి ఆనంద్ శ్రీనివాస్ రెడ్డి

# సిటీ కొత్వాల్‌గా సివి ఆనంద్

## విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు శ్రీనివాస్ రెడ్డి మార్పు

## ఎసిబి చీఫ్‌గా విజయ్ కుమార్

## పలువురు సీనియర్ ఐపిఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాల వేళ రాష్ట్ర సర్కారు సీనియర్ ఐపిఎస్ అధికారులను ఆకస్మికంగా బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. నగర పోలీసు కమిషనర్‌గా ఎసిబి డిజిగా వున్న సి.వి ఆనంద్ మరోసారి నియమితులయ్యారు. ఇప్పటి వరకు సిటీ కొత్వాల్‌గా పనిచేసిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజిగా నియమితులయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల వేళ అక్టోబర్ నెలలో సిటీ కమిషనర్‌గా వున్న సి.వి ఆనంద్‌ను ఎన్నికల కమిషన్ ఉన్న పళంగా బదిలీ చేసి ఎన్నికల విధులకు దూరంగా వుంచడం తెలిసిందే. ఆయన స్థానంలో సందీప్ శాండిల్యాను నియమించడం విదితమే. దీని తరువాత ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం ఆనంద్‌కు ఎసిబి డిజిగా పోస్టింగ్ ఇచ్చింది. కాగా గత డిసెంబర్ నెలలో సిటీ కమిషనర్‌గా వున్న సందీప్ శాండిల్యాను తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) డైరక్టర్‌గా బదిలీ చేసి ఆయన స్థానంలో కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. శ్రీనివాస్ రెడ్డి సిటీ కమిషనర్‌గా పది నెలల పాటు పనిచేశారు. అయితే గణేష్ చవితి రోజున ఆకస్మికంగా సిటీ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిని బదిలీ అయ్యారు. దీంతో పాటు ఎసిబి డిజిగా పోలీసు క్రీడలు, సంక్షేమ విభాగం అదనపు డిజిగావున్న విజయ్ కుమార్‌ను ఎసిబి బాస్‌గా నియమించారు. వీరితో పాటు శాంతి భద్రతల అదనపు డిజిగా వున్న మహేష్ భగవత్‌కు పోలీసు పర్సనల్ విభాగం అదనపు బాధ్యతలను, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండిగా వున్న రమేష్‌కు పోలీసు క్రీడలు, సంక్షేమ విభాగం అదనపు బాధ్యత లను ఇస్తూ ఆదేశాలు వెలు వడ్డాయి. మరోవైపు రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్‌గా నియమితులైన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదివారం >>2

# సన్నబియ్యం సాధ్యమేనా?

## వరిధాన్యం సాగువిస్తీర్ణం 50.31లక్షల ఎకరాలు

## సన్నరకాలు 30లక్షల ఎకరాలు

## ఎకరాకు సగటున 21 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి



**హైదరాబాద్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** పౌరసరఫరాలశాఖ చౌకధరల దుకాణాల ద్వారా జనవరి నుంచి ఆహారభద్రత కార్డు కలిగిన లబ్దిదారులకు సన్నబియ్యం సరఫరా చేసేందుకు సన్నాహాలు చేపట్టినా రాష్ట్రంలో ఏడాదికి సరిపడేంత సన్నబియ్యం సేకరణ సాధ్యాసాధ్యాలపై అనిశ్చితి నెలకొంది. తెలంగాణలో ఖరీఫ్ సీజనల్ వరి పంట సాధారణ సగటు విస్తీర్ణం 50.31లక్షల ఎకరాలు ఉంది. వరిధాన్యం గింజపొడుగు బట్టి గ్రేడ్‌లుగా విభజిస్తారు. గ్రేడ్ ఏ రకంకు కనీసమద్దతు ధర ఎక్కువగా ఉంటుంది. పొడుగు గింజ వుండే దొడ్డు రకాలను గ్రేడ్-ఏ కేటగిరి కింద కొనుగోలు చేయడంతో ఐఆర్ 64,ఎంటియు 1010,హంస,సురేఖ దొడ్డు రకాలను ఎక్కువగా సాగు చేసేవారు. దేశవ్యాప్తంగా వరిధాన్యం పంట సాగు విస్తీర్ణం పెరగడంతో తెలంగాణలో ఉత్పత్తి అయ్యే బాయిల్డ్ రైస్‌కు డిమాండ్ తగ్గింది. దీనితో ప్రభుత్వం దొడ్డురకం వరిధాన్యం సాగు విస్తీర్ణం నిరుత్సాహపరిచేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తూ వచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో వరివేస్తే "ఉరే" అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నరకాలు ప్రోత్సహించడానికి రూ.500 బోనస్ ప్రకటించింది. మరోవైపు కొనుగోలు చేసిన సన్నరకాలు పిడిఎస్ ద్వారా పంపిణీ చేయడానికి కార్యాచరణ కూడా తయారించారు.తెలంగాణలో ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలకు,మధ్యాహ్నం భోజనంకు 292949 టన్నులు సన్నబియ్యం సరఫరా చేస్తున్నారు. దీనికితోడు అదనంగా జనవరి నుంచి రేషన్‌షాపులకు సరఫరా చేసేందుకు 21,67,880టన్నులు అవసరమవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 89.87లక్షల కుటుంబాలకుల చెందిన 2.81 కోట్లు మంది లబ్దిదారులు కడుపునిండా మూడు పూటలు తినడానికి ఆహారభద్రత కార్డులతో చౌకధరల దుకాణాల నుంచి బియ్యం కొనుగోలు చేస్తారు. అంగన్‌వాడీ కేంద్రాలు,మధ్యాహ్నంభోజనం పథకం, హాస్టల్‌కు, చౌకధరల దుకాణాల లబ్దిదారులకు ఏడాది 25లక్షల టన్నుల సన్నబియ్యం సరఫరా చేయాల్సి ఉంటుంది. 100 క్వింటాళ్ళ ధాన్యం మిల్లింగ్ చేస్తే 68కిలోల బియ్యం ఉత్పత్తి అవుతాయి. ఈలెక్కన 36.76లక్షల టన్నుల ధాన్యం రైతుల నుంచి సేకరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఖరీఫ్‌లోనే సన్న రకాలు పండించే అవకాశం ఉంటుంది. సన్నరకాలు వానాకాలం పంటనుంచి సేకరణ చేయాల్సి ఉంటుంది. ఖరీఫ్ సీజన్ >>7

# కోతల రుణమాఫీతో కుటుంబాల్లో చిచ్చు: హరీష్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్ 8:** అన్నదాత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానిది పచ్చి మోసమని, అందరికీ రుణమాఫీ అయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పారని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రుణమాఫీ కాలేదని ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. రుణమాఫీ అయితే ఆయన ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. ఇది ఆత్మహత్య కాదని >>2



అమెరికాలోని డల్లాస్‌లో రాహుల్ గాంధీకి స్వాగతం పలుకుతున్న ప్రవాసభారతీయులు

# అక్రమ కట్టడాలపై మరింత 'వేటు'

>> తెలిపారు. దీంతో భారీగా స్థానికులు మోహరించడంతో పోలీసులు చెదరగొట్టారు. హైడ్రా ప్రకంపనలు కొనసాగుతు న్నాయి. చెరువులను అక్రమించి అక్రమంగా నిర్మిం చిన పలునిర్మాణాలను కాంగ్రెస్ ప్రభు త్వం నిర్థాక్షిణ్యంగా తొలగించడం సంచలనం రేపుతోంది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు ఎవరి ఇంటిని హైడ్రా వదలడం లేదు. ఈ క్రమంలో తాజాగా టిడిపి మాజీ ఎంపి, ప్రముఖ సినీ నటుడు, నిర్మాణ మురళీమోహన్‌కు చెందిన జయభేరి సంస్థకు షాక్ ఇచ్చారు. హైదరాబాద్‌లోని రంగలకుంట చెరువులో జయభేరి సంస్థకు చెందిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని హైడ్రా నోటీసులు జారీ చేసింది. 15 రోజుల్లో నిర్మాణాలు కూల్చివేయాలని నోటీసులులో పేర్కొన్నారు. లేనిపక్షంలో తామే కూల్చివేస్తామని నోటీసులో తెలిపారు. ఫైనాన్షియల్ జిల్లాలోని రంగళాల్ కఉంట చెరువులోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలను తొలగిం చాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా, హైడ్రో నోటీసులపై మురళీమోహన్ స్పందించారు. రంగలాల్ కుంట చెరువు బఫర్ జోన్‌లో మూడు అడుగుల మేరకు రేకులషెడ్డు ఉన్నట్లు గుర్తించారు."ఆషెడ్ మేమే తొలగించేస్తాం. నేను 33 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నాను. ఏనాడు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదు. మంగళవారంలోపు తాత్కాలిక షెడ్ తొలగిస్తాం" అని మురళీమోహన్ స్పష్టం చేశారు.

# నివాసం ఇళ్లను కూల్చివేయం

>> ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఆక్రమిత స్థలాల్లో ఉంటున్న సామాన్య వ్యక్తులకు సంబంధించిన ఇళ్లు, నివాసాలు కూల్చివేయడం లేదన్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో కొత్త నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కట్టడాలను హైడ్రా కూల్చివేస్తుందన్నారు. మాదాపూర్ సున్నం చెరువు, దుండిగల్‌లోని మల్లంపేట చెరువులో ఆదివారం కూల్చివేసిన కట్టడాలు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. అమీన్‌పూర్‌లో కూల్చివేసిన నిర్మానాలకు సంబంధించి కాంపౌండ్ గోడలు, కొన్ని గదులు, షెడ్‌లు అక్రమణకు గురయ్యాయన్నారు. ఈ నిర్మాణాలు వైసిపి నేత, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి చెందినవిగా తెలిపారు. సున్నం చెరువులో నిర్మించిన కొన్ని షెడ్లు, హోటళ్లు వాణిజ్యపరంగా వినియోగిస్తుండటంతో కూల్చివేశామని తెలిపారు.మల్లంపేట చెరువు, దుండిల్‌లో కూల్చిన 7 విల్లాలు ఇప్పటికీ నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనాలను ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మిస్తున్నారని తెలిపారు.ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న సున్నం చెరువులో కొందరు నిర్మాణాలు చేసి అద్దెకు ఇస్తున్నారని, అలాంటివారిపై కేసులు పెడుతున్నామన్నారు. నిర్మాణాలు పూర్తై ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇళ్లను కూల్చివేయడం లేదని చెప్పారు. సామాన్య ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చెరువులు, కుంటలు, నాళాలు అక్రమించి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన ఇల్లు, ఫ్లాట్, భూమిని కొనుగోలు చేయవద్దని ప్రజలను కోరుతున్నామని రంగనాథ్ తెలిపారు. ఎఫ్‌టిఎఫ్,బఫర్ జోన్ పరిధిలో ఆస్తులు కొనే విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే హెచ్ఎండిఎ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. మరిన్ని సందేహాలు ఉంటే తమను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణంలో ఉన్న కట్టడాలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 09-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా.9.53,
విశాఖ సా.6.03
వర్జ్యం రా.10.23-12.07
దు.మ.12.38-1.27, (2) మ.3.06-3.55
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.4.00-5.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**వృషభం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. భూ వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలు.

**కర్కాటకం :** అనుకోని అతిథుల ద్వారా ముఖ్య విషయాలు తెలుసుకుంటారు. వస్తు సేకరణ.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కన్య :** ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు.

**తుల :** సంతానంనకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. సోదరుల కలయిక.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. ప్రముఖులనుండి ఆహ్వానాలు అందుతాయి.

**ధనుస్సు:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకోర్చి పనులు పూర్తిచేస్తారు.

**మకరం:** కుటుంబ సభ్యులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. నూతన వస్తుకొనుగోలు.

**కుంభం:** చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. శ్రమపడ్డా ఫలితం కనిపించదు.

**మీనం :** మిత్రులతో అకారణంగా విరోధాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీదపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లెక్కలకందని వరద నష్టం

>> భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి రాగంపేట,రేపెల్లె,పెద్దకుర్మపల్లి, దేశాయిపేట గ్రామాల ప్రజలు బయటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. చొప్పదండి,రామడుగు మండలాల్లోని పది గ్రామాల వరద పందివాగులోకి చేరుతోంది. వరద ఉధృతికి లోతట్టు ప్రాంత ప్రజలు బికు బిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. ఎప్పుడు వర్షాలు వచ్చినా ఇదే పరిస్థితిని హైలెవల్ వంతెన నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. భారీ వర్షానికి సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు చెరువులు,కుంటలు అలుగులు పారాయి. రోడ్లన్నీ జలమయమయ్యాయి.ఆండర్ డ్రైనేజీ సమస్య ఉండటం తో పలు చోట్ల ప్రధాన రహదారుల్లో నీరు నిలిచి ఇబ్బందికరంగా మారాయి. అంతర్గత రోడ్లలో నీరు నిలిచి ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. మెదక్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వారం రోజులుగా జల దిగ్బంధంలోనే ఉంది సింగూర్ నుంచి నీటిని విడుదల చేయడంతో ఆలయ సమీపంలో నుంచి వరద పొంగి పొర్లుతోంది. కాగా, ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 3వ తేదీల మధ్య కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల 29 జిల్లాలను వరద బాధిత జిల్లాలుగా ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ మల్కాజ్‌గిరి,సిరిసిల్ల జిల్లాల మినహా అన్ని జిల్లాలను వర్ష ప్రభావిత జిల్లాలుగా ప్రకటించినట్లు వివరించారు. ఇప్పటికే నాలుగు జిల్లాలను వరద ప్రభావిత జిల్లాలుగా ప్రకటించి వెంటనే తగు సహాయ పునరావాస చర్యలు చేపట్టేందుకు నిధులను కూడా విడుదల చేసింది. మిగిలిన 25 జిల్లాలకు మూడు కోట్ల రూపాయల చొప్పున సంబంధిత జిల్లా కలెక్టర్లకు నిధులను విడుదల చేయనుంది. భారీ వర్షాలు,వరదల వల్ల సంభవించిన నష్టాలపై సవివర నివేదికను సోమవారం మధ్యాహ్నంలోగా సమర్పించాలని కోరుతూ శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 29 మంది మరణించారని వీరి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించేందుకు వివరాలు పంపాలని తెలిపారు. జిల్లాలవారీగా జరిగిన పంట నష్టం,పాడి పశువుల మరణాలు,ఇతర వ్యవసాయ సంబంధిత నష్టాల వివరాలతో పాటు దెబ్బతిన్న రాష్ట్ర,జిల్లా పంచాయతీ రహదారుల వివరాలు,దెబ్బతిన్న కల్వర్టులు,బ్రిడ్జిలు,పాఠశాల భవనాలు,తాగునీటి సరఫరా పైప్‌లైన్‌ల వివరాలతో కూడిన నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ నియమ నిబంధనలను అనుసరించి ఈ నిధులను వ్యయం చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాలు,వరదల వల్ల ఏర్పడ్డ నష్టాలపై చేపట్టాల్సిన పునరావాస కార్యక్రమాలు,అందించాల్సిన సహాయ కార్యక్రమాలపై సిఎం అధ్యక్షతన సోమవారం ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ నియమ నిబంధనలను అనుసరించి ఈ నిధులను వ్యయం చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వరదలు,వర్షాల వల్ల జరిగిన నష్టాల వివరాలను నిర్ణీత నమూనాలో సమర్పించేందుకుగాను జిల్లాల వారీగా సీనియర్ అధికారుల నేతృత్వంలో బృందాలు క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తున్నాయి.

# బాధితులకు పూర్తిసాయం

>> అందించేందుకు సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తుఫాన్ భీభత్సం వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి పూర్తి స్థాయి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని ఆయన సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విపత్కర నిధులను కేంద్రానికి పంపడంతో వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు.ఖమ్మం పట్టణంతో పాటు పాలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలు, జిల్లాలోని వివిధ ప్రాంతాలు వరద తాకిడికి తీవ్రంగా దెబ్బతిన్నాయని బాధితుల గోడ వింటూంటే బాదాకరంగా ఉందన్నారు. వరద ఉధృతిని గూర్చి పబ్లిక్‌ను అడిగి తెలుసుకున్నారు. బాధితులు మున్నేరు పరివాహ ప్రాంతంలో వరద ఉధృతిని నిలువుదల చేసేందుకు వాల్ నిర్మించాలని మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి స్పందించి రిటర్నింగ్ వాల్ నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కందగట్ల ఫంక్షన్‌హాల్‌లో బిజేపి పార్టీ ఆధ్వర్యంలో వరద బాధతుల సహాయార్థం 8వందల మందికి బియ్యంతో పాటు బ్లాంకెట్, నిత్యవసర సరుకులను కిషన్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌తో కలిసి అందజేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ విపత్తుకు ఖర్చు చేసిన తర్వాత అవసరమని అనుకుంటే మరికొంత సహాయం చేసేందుకు కేంద్రం సంసిద్ధంగా ఉందన్నారు. త్వరలోనే తుఫాన్ పీడిత ప్రాంతాల్లో కేంద్ర అధికార బృందం పర్యటించి నష్టంపై త్వరలోనే అంచనాలను కేంద్రానికి తెలియజేస్తోందన్నారు. ఇప్పుడు రాజకీయాలు చేసే సమయం కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వరద బాధితుల కోసం పనిచేస్తాయని స్పష్టం చేశారు. తర్వాత రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ, సీఎం రేవంత్‌రెడ్డి తుఫాను బాధితులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు జిల్లాలో పర్యటించి బాధితులను ఆదుకోవడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోతల రుణమాఫీతో కుటుంబాల్లో చిచ్చు: హరీష్

>> ప్రభుత్వ హత్య అని మండిపడ్డారు. రుణమాఫీ కాలేదని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, 9 నెలల కాంగ్రెస్ పాలన రైతుల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రుణమాఫీకి రేషన్‌కార్డు లింకు లేదని అసెంబ్లీ సాక్షిగా రేవంత్‌రెడ్డి చెప్పారని, రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా అమలు చేస్తామని చెప్పారని పేర్కొన్నారు. కానీ సురేందర్‌రెడ్డి ఆత్మహత్యతో రుణమాఫీకి రేషన్‌కార్డు లింక్ ఉందని నిరూపితం అయ్యిందని, రేవంత్ పాలనకు సురేందర్‌రెడ్డి లేఖ ఓ పంచానామా లాంటిదన్నారు.రైతు రుణమాఫీ ఆంక్షలతో రేవంత్ కుటుంబ బంధాల్లో చిచ్చు పెట్టారని, మేము లిస్ట్ ఇచ్చినా ఒక్క రైతు కూడా ఆదుకోలేదన్నారు. రుణమాఫీ చేసింది రూ.15వేల కోట్లేనని తెలిపారు. గిరిజనేతర రైతులకు కూడా రుణమాఫీ కాలేదని, ఇప్పటికైనా అన్నదాతలకు క్షమాపణ చెప్పి రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడ్చల్‌లో వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు లేఖ రాసి మరీ సురేందర్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని, సురేందర్‌రెడ్డికి ఏపీజీవీబీలో అప్పు ఉందని, సురేందర్‌రెడ్డి తల్లికి రూ.లక్షా 15వేలు,సురందేర్‌రెడ్డికి రూ.లక్షా 92వేలు అప్పు ఉందని, బ్యాంక్ మేనేజర్‌ను అడిగితే కుటుంబ సభ్యుల్లో ఒక్కరికే రుణమాఫీ అవుతుందని చెప్పడంతో సురేందర్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారన్నారు.

## సిటీ కొత్వాల్‌గా సివి ఆనంద్

>> నాడు బాధ్యతలు చేబట్టారు. బిఆర్‌కె భవన్‌లోని విజి లెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రధాన కార్యాలయంలో ఆయన పదవీ చేబట్టారు. ఈ సందర్భంగా ఆ విభాగం అధికారులు శ్రీనివాస్ రెడ్డికి శుభా కాంక్షలు తెలిపారు. కాగా ఎ సిబి డిజిగా నియమితులైన విజయ్ కుమార్ కూడా ఆదివారం నాడు బాధ్యతలు చేబట్టారు. బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయంలో సి.వి ఆనంద్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు సిటీ పోలీసు కమిషనర్‌గా నియమితులైన సి.వి ఆనంద్ సోమవారం బాధ్యతలు చేబట్టనున్నారు.

## మరో 3 రోజులు అతి భారీ వర్షాలు

>> సూచించారు. మరోవైపు సోమవారం కుమురంభీం ఆసిఫాబాద్,మంచిర్యాల,జయశంకర్ భూపాలపల్లి,ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. ఆదిలాబాద్,కరీంనగర్,పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం, వరంగల్,హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరన శాఖ ఆ జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. లోతట్టు ప్రాంతాల్లో ఇప్పటికే అధికారులు పరిస్థితుల ఆధారంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అల్పపీడనం వాయువ్య పరిసర మధ్య బంగాళాఖాతంలో ప్రస్పుటమైన అల్పపీడన ప్రాంతంగా ఏర్పడినట్లు ఐఎండీ డైరెక్టర్ తెలిపారు. ఇది ఉత్తర దిశగా కదులుతూ బలపడి ఉత్తర ఒడిశా,పశ్చిమ బెంగాల్ తీరంలోని వాయువ్య బంగాళాఖాతం వద్ద ఆదివారం వాయుగుండంగా మారింది. తర్వాత ఇది పశ్చిమ,వాయువ్య దిశగా కదులుతూ వచ్చే 3 రోజుల్లో గంటేటిక్ పశ్చిమ బెంగాల్,ఉత్తర ఒడిశా,జార్కండ్,ఉత్తర చత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 07/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 777263
2nd Prize Rs.7000/- 36410
3rd Prize Rs.3500/-
07100 14652 17243 21093 22789
28491 29922 33202 86062 89329
4th Prize Rs.200/-
0402 1408 3003 3088 5879
6715 6737 7625 8012 9306
5th Prize Rs.100/-
0309 0960 1439 3158 4810
5830 6011 8028 8943 9940
6th Prize Rs.50/-
0050 2568 4458 5540 7160 8628
0170 2666 4517 5680 7176 8642
0277 2682 4583 5781 7268 8666
0300 2765 4761 5903 7351 8681
0352 3032 4771 6166 7730 8868
1022 3241 4782 6185 7845 8908
1207 3314 4844 6248 7858 9063
1417 3415 4987 6293 7965 9082
1464 3587 5080 6399 7984 9152
1476 3719 5158 6475 8091 9384
1482 3732 5219 6536 8176 9427
1499 3754 5247 6594 8196 9496
1567 3937 5263 6671 8287 9525
1739 4019 5290 6714 8417 9709
1984 4015 5312 6733 8428 9711
2027 4044 5355 6914 8494
2192 4075 5422 6978 8558

**SINGAM SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 910094
2nd Prize Rs.7000/- 03142
3rd Prize Rs.3500/-
02793 10489 33834 48698 53311
80042 82415 88040 89605 91565
4th Prize Rs.200/-
1549 1697 1940 3165 5299
5618 6468 7409 8606 9734
5th Prize Rs.100/-
1396 2060 2168 2500 3116
4801 5400 6718 8627 8752
6th Prize Rs.50/-
0197 2110 3146 5002 7002 8378
0297 2200 3164 5066 7049 8457
0339 2207 3443 5160 7064 8557
0481 2389 3449 5243 7094 8764
0709 2474 3552 5327 7219 8886
0737 2625 3605 5526 7300 9071
0771 2674 3915 5564 7586 9118
0856 2689 3984 5659 7648 9638
1203 2770 4059 5709 7776 9676
1236 2778 4146 5934 7816 9678
1237 2853 4266 6049 7850 9686
1634 2893 4425 6199 7959 9855
1648 2909 4530 6273 7961 9903
1673 2915 4565 6600 8008 9905
1776 3051 4610 6638 8035 9909
1870 3065 4633 6743 8192
2109 3132 4980 6781 8370

**KUIL SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 601683
2nd Prize Rs.7000/- 07230
3rd Prize Rs.3500/-
04452 07003 09410 21444 34404
44540 72287 84942 88028 88932
4th Prize Rs.200/-
1054 1178 1494 3692 4783
5779 6081 8262 8292 9364
5th Prize Rs.100/-
1102 1210 3047 3745 4420
7612 8528 8949 9865 9967
6th Prize Rs.50/-
0159 1824 3399 5257 7390 8606
0202 1825 3416 5263 7409 8724
0291 1911 3429 5551 7430 8791
0322 1914 3638 5660 7436 8867
0449 1923 3753 5677 7465 9041
0481 1971 3883 5727 7535 9058
0606 1974 4158 5778 7589 9379
0648 2035 4292 5829 7699 9418
0823 2172 4440 5859 7702 9470
0928 2207 4474 6079 7848 9570
1043 2242 4512 6149 8119 9636
1078 2298 4563 6423 8261 9823
1467 2455 4573 6429 8312 9845
1603 2524 4704 6667 8440 9852
1715 3017 5095 7146 8522
1764 3389 5137 7185 8533

**ROSA SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 446988
2nd Prize Rs.7000/- 64265
3rd Prize Rs.3500/-
09798 11080 35879 36268 70468
72509 77424 78014 87658 91423
4th Prize Rs.200/-
0904 2359 3013 3202 3964
4185 7200 7826 8503 8734
5th Prize Rs.100/-
0396 3936 4465 5720 5981
7145 8274 9550 9636 9868
6th Prize Rs.50/-
0032 1987 3428 4891 6372 8346
0095 1997 3568 5011 6443 8419
0183 2019 3760 5060 6468 8441
0209 2149 3794 5184 6487 8700
0246 2153 3935 5230 6507 8891
0307 2270 4066 5334 6618 8942
0395 2320 4075 5814 6806 9112
0633 2332 4079 5835 6846 9145
0743 2862 4115 5924 7001 9311
0763 2863 4197 6034 7067 9465
0772 2893 4234 6050 7154 9598
1053 3001 4240 6128 7374 9715
1057 3040 4452 6212 7453 9785
1144 3068 4573 6221 7501 9896
1361 3207 4688 6305 7535 9982
1405 3281 4868 6352 8066
1535 3376 4888 6364 8138

**DEAR SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 442674
2nd Prize Rs.7000/- 78542
3rd Prize Rs.3500/-
19453 21710 30985 40721 42463
47935 58901 79818 82397 93237
4th Prize Rs.200/-
0267 0831 1165 1751 2611
4763 4862 4883 5521 9945
5th Prize Rs.100/-
1359 2064 2301 2763 4741
4884 6697 7702 9163 9478
6th Prize Rs.50/-
0077 2467 3789 5593 7729 8616
0082 2514 4018 5642 7757 8650
0174 2517 4228 5685 7786 8734
0576 2519 4236 5774 7837 9074
0748 2553 4393 5930 7863 9138
0795 2567 4486 5933 7994 9144
0906 2615 4592 6226 8009 9157
0988 2662 4608 6270 8040 9307
1286 2770 4649 6344 8076 9342
1561 2812 4761 6442 8162 9414
1834 2834 4808 6552 8210 9554
1989 2905 4921 6804 8340 9593
2135 2954 5098 7051 8344 9634
2368 2976 5321 7055 8507 9840
2416 3436 5360 7339 8431 9980
2436 3486 5463 7533 8470
2455 3612 5484 7573 8532

**THANGAM SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 872516
2nd Prize Rs.7000/- 04429
3rd Prize Rs.3500/-
04761 18037 26499 31659 33770
62758 69776 74233 74327 85598
4th Prize Rs.200/-
0203 1878 1886 2662 4366
6020 6316 7512 8465 9944
5th Prize Rs.100/-
0551 1130 1571 1848 4013
5224 6185 6310 7532 9135
6th Prize Rs.50/-
0029 1942 3547 5157 6071 8441
0165 2190 3581 5217 6179 8517
0215 2246 3666 5275 6201 8555
0424 2321 3962 5300 6382 8653
0459 2361 3966 5405 6436 8965
0516 2514 4010 5455 6767 9041
0602 2551 4187 5474 6864 9088
0622 2553 4191 5491 6927 9290
0652 2650 4412 5625 6969 9292
0789 2741 4524 5742 7114 9574
0831 2793 4569 5750 7229 9642
0979 2840 4570 5767 7451 9788
1007 2849 4689 5772 7647 9830
1047 2860 4728 5854 7907 9872
1476 3233 4730 6012 7946 9975
1866 3267 4747 6024 8186
1889 3394 5006 6060 8355

## THE GOVERNMENT OF BODOLAND
Results of 07/09/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 792134
2nd Prize Rs.7000/- 51603
3rd Prize Rs.3500/-
07179 08158 09124 25288 37905
39012 42197 42767 75487 99223
4th Prize Rs.200/-
1035 1317 2136 2934 3098
4415 5116 5222 8349 9171
5th Prize Rs.100/-
0048 0122 1170 2467 3145
3159 4640 5191 6110 7604
6th Prize Rs.50/-
0026 1150 2471 4404 6044 7464
0233 1227 2530 4426 6120 7525
0344 1398 2548 4615 6173 7556
0511 1536 2584 4651 6240 7668
0512 1669 2654 4657 6319 8021
0530 1736 2707 4729 6335 8632
0542 1742 2728 4791 6424 8645
0627 1774 2765 5051 6604 8844
0669 1935 2844 5168 6770 8846
0709 1970 3057 5223 6794 9287
0763 2009 3222 5260 6828 9429
0800 2025 3299 5430 6892 9606
0881 2070 3352 5591 7041 9627
0988 2186 3739 5600 7187 9697
1013 2206 3927 5679 7262 9804
1057 2221 4105 5859 7263
1131 2358 4178 5958 7268

**NALLANERAM SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 954420
2nd Prize Rs.7000/- 46323
3rd Prize Rs.3500/-
18336 32788 36176 40636 50888
72258 81413 82706 86231 97535
4th Prize Rs.200/-
1666 2682 3747 4462 4537
4972 6908 9077 9486 9610
5th Prize Rs.100/-
0062 0264 0530 1830 3480
4205 5534 6109 7946 9993
6th Prize Rs.50/-
0074 1976 3675 4855 6846 8598
0295 2284 3740 5022 6905 8603
0520 2405 3874 5323 6941 8724
0613 2487 3926 5372 7096 8964
0678 2505 3934 5565 7167 9018
0739 2570 4017 5625 7197 9057
0805 2632 4061 5755 7255 9278
0814 2723 4267 5776 7441 9312
0917 3009 4352 5898 7868 9315
0918 3203 4443 5921 8086 9411
1169 3271 4509 5959 8146 9544
1230 3358 4532 6034 8287 9688
1231 3505 4547 6313 8364 9743
1300 3523 4572 6504 8377 9813
1345 3548 4587 6568 8438 9898
1504 3595 4588 6639 8527
1597 3655 4653 6765 8576

**KUMARAN SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 838369
2nd Prize Rs.7000/- 93549
3rd Prize Rs.3500/-
01177 02322 07724 11312 16371
22360 35025 60777 63333 86980
4th Prize Rs.200/-
0298 0671 1838 2232 3673
3782 4147 4958 5112 5317
5th Prize Rs.100/-
0143 2209 3201 4777 5405
5769 6181 6755 7413 9094
6th Prize Rs.50/-
0116 1883 3761 5208 6995 8756
0205 2275 3796 5435 7035 8979
0228 2369 3888 5445 7124 9032
0296 2692 3943 5526 7154 9081
0496 2754 4123 5615 7204 9096
0758 2883 4131 5756 7352 9207
0955 2979 4159 5839 7481 9265
1014 2980 4373 6046 7581 9463
1020 3010 4386 6053 7681 9649
1093 3056 4642 6174 7717 9673
1238 3151 4649 6695 7718 9690
1447 3210 4704 6703 7723 9723
1493 3463 4789 6711 7983 9790
1545 3464 4834 6775 8248 9956
1561 3565 4854 6791 8373 9967
1628 3592 4955 6840 8613
1882 3698 5011 6950 8682

**VISHNU SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 463661
2nd Prize Rs.7000/- 86756
3rd Prize Rs.3500/-
04529 16379 28913 30012 34986
37512 48961 56681 88698 99825
4th Prize Rs.200/-
0310 0712 1462 1933 2679
5122 6037 6214 9286 9520
5th Prize Rs.100/-
0796 0870 3428 4198 4894
7049 7158 7451 9252 9404
6th Prize Rs.50/-
0067 2371 3417 5747 7604 8850
0118 2431 3564 5829 7625 9044
0325 2494 3579 5880 7692 9133
0957 2518 3600 5995 7741 9234
1059 2542 4041 6424 7743 9329
1193 2662 4158 6526 7956 9401
1213 2795 4167 6622 8009 9533
1294 2845 4221 6689 8022 9605
1373 2938 4315 6754 8026 9622
1646 2959 4452 6860 8070 9784
1669 3005 4845 6901 8167 9786
1878 3153 4856 7181 8210 9813
1997 3201 4983 7251 8289 9927
2057 3301 5014 7413 8412 9940
2132 3308 5134 7458 8550 9979
2258 3344 5593 7565 8630
2277 3346 5621 7582 8761

**SWARNALAXMI SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 546849
2nd Prize Rs.7000/- 92278
3rd Prize Rs.3500/-
13234 13643 24359 35876 46266
57451 57952 68808 79519 81590
4th Prize Rs.200/-
0219 0333 3004 3247 4166
6341 6372 7372 8017 9050
5th Prize Rs.100/-
0279 2199 3860 5184 6130
6367 8137 9024 9235 9839
6th Prize Rs.50/-
0028 2203 3900 5436 7123 8385
0127 2253 4005 5543 7142 8418
0145 2536 4064 5634 7284 8548
0360 2645 4102 5668 7350 8569
0665 2654 4143 5698 7369 8591
1312 2764 4155 5776 7601 8724
1343 2963 4181 5777 7622 8876
1384 2966 4230 5802 7737 9018
1483 3080 4276 5852 7776 9155
1565 3090 4392 6008 7832 9222
1700 3104 4533 6101 7857 9313
1749 3235 4589 6192 7940 9603
1795 3268 4678 6199 8051 9609
1959 3489 5006 6572 8074 9650
2035 3516 5035 6738 8211 9692
2070 3736 5211 6822 8315
2167 3795 5343 7072 8328

**LION SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 434114
2nd Prize Rs.7000/- 67120
3rd Prize Rs.3500/-
12562 23912 34457 45332 45864
67560 78313 89570 91284 91760
4th Prize Rs.200/-
0118 0138 0315 1882 1964
3789 5218 6007 6725 8899
5th Prize Rs.100/-
0878 3273 3503 3851 4152
5687 6427 7261 7732 8555
6th Prize Rs.50/-
0000 1057 2915 4835 6635 8416
0092 1104 2942 4942 6662 8554
0137 1146 3154 4978 6844 8762
0312 1189 3170 5014 7105 8799
0374 1204 3190 5031 7187 8983
0467 1288 3251 5070 7193 9008
0485 1329 3274 5815 7215 9059
0534 1352 3409 5915 7400 9187
0603 1421 3565 5955 7414 9212
0605 1590 3580 6015 7424 9286
0674 1625 3867 6032 7574 9439
0730 1668 4047 6071 7850 9587
0732 1856 4191 6073 8022 9686
0840 2018 4475 6133 8050 9766
0897 2134 4479 6359 8053 9840
0935 2538 4667 6481 8076
1039 2805 4672 6559 8173

## THE GOVERNMENT OF BODOLAND
Results of 08/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 699418
2nd Prize Rs.7000/- 96870
3rd Prize Rs.3500/-
05496 23777 34806 51962 53552
56033 77479 81782 85576 99827
4th Prize Rs.200/-
0964 1121 1329 1967 2837
3281 3424 6697 6996 8944
5th Prize Rs.100/-
0223 0779 2104 2857 3589
3893 6291 6453 7567 7958
6th Prize Rs.50/-
0000 1614 3373 4451 6670 8340
0019 1623 3463 4571 6838 8367
0129 1919 3466 4582 7043 8455
0235 2066 3551 4855 7092 8744
0261 2132 3695 4916 7231 8831
0350 2149 3729 5433 7404 8849
0551 2242 3771 5435 7585 8939
0601 2668 3778 5469 7642 8977
0721 2714 4021 5553 7744 9071
0784 2834 4034 5665 7776 9161
0807 2898 4156 5764 7855 9169
1015 2981 4176 5842 7880 9170
1044 3017 4213 5909 7980 9368
1054 3082 4255 6202 8077 9657
1267 3099 4374 6284 8203 9817
1275 3155 4392 6476 8296
1465 3277 4394 6580 8303

**SINGAM SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 286356
2nd Prize Rs.7000/- 55043
3rd Prize Rs.3500/-
02117 05268 28779 31246 34028
35550 53711 56013 72054 80810
4th Prize Rs.200/-
2313 3070 3076 3166 3320
4405 4905 9411 9813 9818
5th Prize Rs.100/-
1142 3204 3358 4061 4150
5094 5511 7173 9010 9267
6th Prize Rs.50/-
0154 1067 3159 5421 7199 9153
0160 1102 3435 5675 7213 9169
0306 1146 3532 5681 7280 9259
0391 1161 3534 5714 7382 9292
0583 1314 3678 5800 7685 9331
0586 1443 3761 5803 8027 9425
0618 1781 3775 5901 8029 9549
0704 1823 3943 6053 8117 9582
0760 2131 4035 6079 8185 9659
0772 2162 4450 6140 8296 9678
0789 2239 4549 6166 8302 9742
0815 2405 4646 6410 8362 9851
0835 2612 4849 6483 8433 9882
0880 2620 4983 6683 8463 9949
0994 2795 5025 6792 8539 9953
1025 2839 5226 6943 8669
1053 2942 5279 7030 9001

**KUIL SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 947131
2nd Prize Rs.7000/- 17518
3rd Prize Rs.3500/-
04295 05589 06687 19866 30794
33509 44018 49402 62358 98742
4th Prize Rs.200/-
0667 2107 2170 2529 3978
6162 6580 8481 8573 9080
5th Prize Rs.100/-
1061 1553 1838 3877 3927
4741 5163 5170 7654 8906
6th Prize Rs.50/-
0047 1388 3098 4778 6719 8465
0170 1442 3481 4821 6816 8513
0258 1497 3625 4888 6976 8586
0283 1582 3683 5067 7167 8594
0421 1624 3749 5090 7198 8868
0480 1819 3818 5132 7328 8914
0497 2066 3964 5564 7427 8915
0583 2123 4091 5597 7591 8917
0630 2191 4096 5702 7667 8954
0664 2355 4333 5895 7813 9343
0700 2356 4627 5909 8030 9643
0803 2394 4631 6189 8060 9690
0976 2403 4645 6218 8121 9785
1078 2493 4716 6392 8123 9864
1081 2531 4753 6431 8156 9957
1087 2636 4770 6509 8163
1203 2957 4774 6664 8368

**ROSA SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 431300
2nd Prize Rs.7000/- 66692
3rd Prize Rs.3500/-
04826 05916 18476 30727 50554
50973 68795 77042 89171 95296
4th Prize Rs.200/-
0312 2534 2789 2854 3089
5577 7461 8440 8730 9893
5th Prize Rs.100/-
0962 1716 1850 2650 3015
3629 5962 7606 9055 9922
6th Prize Rs.50/-
0165 1629 3375 4421 6541 8216
0193 1863 3432 4532 6688 8235
0291 1894 3556 4644 6813 8280
0345 1989 3626 4808 7003 8524
0458 2014 3702 5104 7044 8545
0560 2029 3755 5216 7173 8620
0772 2081 3835 5278 7217 8667
0812 2365 3894 5286 7253 8800
0902 2419 3954 5599 7256 9024
0951 2488 3982 5630 7274 9453
0958 2737 4016 5685 7352 9511
0997 2791 4131 5886 7522 9619
1003 2833 4154 6018 7879 9652
1102 2932 4224 6177 7925 9981
1189 2984 4275 6213 8025 9989
1558 3084 4297 6291 8053
1566 3210 4333 6366 8155

**DEAR SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 519617
2nd Prize Rs.7000/- 37786
3rd Prize Rs.3500/-
02243 36466 58410 72753 73887
74616 74828 76944 82905 90700
4th Prize Rs.200/-
0270 0650 1159 1354 3115
4635 4851 5426 6770 8537
5th Prize Rs.100/-
1501 3569 5300 5457 5746
6845 7874 8782 8827 9054
6th Prize Rs.50/-
0010 1075 3091 4502 7387 8925
0020 1324 3113 4590 7412 9045
0078 1598 3133 4750 7535 9069
0144 1651 3347 4980 7539 9089
0356 1829 3411 5019 7606 9203
0411 2006 3536 5151 7631 9252
0412 2055 3538 5170 7931 9325
0433 2247 3665 5203 7939 9345
0493 2337 3763 5640 8029 9347
0529 2408 3811 6009 8202 9432
0589 2525 3972 6189 8255 9581
0613 2663 4025 6284 8295 9592
0716 2711 4100 6389 8347 9594
0730 2724 4121 6504 8566 9804
0768 2852 4182 7117 8639 9992
0973 2858 4280 7221 8655
1027 3071 4286 7285 8833

**THANGAM SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 786172
2nd Prize Rs.7000/- 59842
3rd Prize Rs.3500/-
00499 04592 13576 34132 41745
60754 69811 70378 92620 97888
4th Prize Rs.200/-
0807 1647 2145 3706 4645
4812 5452 5807 8343 8868
5th Prize Rs.100/-
1736 2811 3144 3875 5639
6239 7546 8281 8482 9819
6th Prize Rs.50/-
0014 1259 3113 4905 7241 8407
0047 1261 3158 4985 7301 8652
0070 1283 3278 5259 7303 8730
0107 1609 3293 5312 7331 9003
0315 1716 3337 5335 7386 9131
0375 1781 3350 5382 7420 9342
0474 1833 3601 5435 7425 9455
0507 1963 3625 5471 7576 9477
0538 2056 3626 5488 7597 9493
0616 2146 3679 5635 7636 9521
0636 2148 3771 5696 7694 9659
0668 2260 4024 5833 7701 9843
0758 2323 4122 5920 7746 9848
0894 2341 4321 6476 7939 9981
0900 2594 4342 6681 7946 9987
1079 2821 4463 6816 7976
1199 3086 4655 7213 8201

## THE GOVERNMENT OF BODOLAND
Results of 08/09/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 649805
2nd Prize Rs.7000/- 45009
3rd Prize Rs.3500/-
00541 05588 17070 25161 44643
55232 66166 66242 68935 81798
4th Prize Rs.200/-
2585 3254 3480 3482 4924
6329 7948 8404 9245 9789
5th Prize Rs.100/-
1778 3210 3890 4830 5409
6897 6920 7196 8906 9371
6th Prize Rs.50/-
0066 1622 3049 5037 6256 8437
0199 1672 3091 5168 6360 8557
0527 1756 3188 5195 6413 8763
0567 1860 3252 5212 6641 8793
0598 1919 3308 5218 6818 8876
0699 1961 3514 5376 6842 8885
0716 1974 3638 5455 6933 9030
0837 2193 3740 5576 7400 9099
0869 2198 4006 5625 7503 9160
0900 2283 4141 5626 7534 9413
0931 2402 4167 5666 7690 9645
1106 2425 4348 5739 8040 9647
1272 2452 4582 5772 8112 9661
1346 2463 4691 5881 8120 9720
1425 2536 4762 5951 8229 9760
1556 2574 4791 6055 8310
1564 2786 4800 6177 8428

**NALLANERAM SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 546526
2nd Prize Rs.7000/- 66484
3rd Prize Rs.3500/-
06026 18003 41854 49494 63512
66989 75900 84220 84512 89826
4th Prize Rs.200/-
0412 2057 4274 4668 4911
5112 6738 6997 7583 9555
5th Prize Rs.100/-
0512 0858 1850 2212 2262
4846 6110 6455 8765 8941
6th Prize Rs.50/-
0003 1599 3412 4858 6295 8339
0026 1682 3429 4927 6341 8447
0107 1947 3483 4952 6575 8515
0253 2114 3502 4998 6868 8752
0350 2142 3541 5057 6925 8903
0358 2241 3741 5106 7050 9147
0520 2435 3775 5258 7390 9429
0560 2709 3802 5432 7478 9458
0587 2804 4232 5534 7538 9573
0708 2846 4238 5580 7593 9654
0847 2954 4241 5635 7608 9683
0952 3053 4286 5777 7612 9696
1024 3254 4287 5839 7940 9770
1158 3267 4419 5866 8141 9776
1280 3309 4511 6010 8208 9937
1455 3371 4583 6101 8304
1494 3383 4637 6237 8305

**KUMARAN SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 263597
2nd Prize Rs.7000/- 42534
3rd Prize Rs.3500/-
02034 04249 11218 16543 29067
29726 32213 50005 69047 98066
4th Prize Rs.200/-
1827 2207 4319 5759 5851
5957 9404 9733 9845 9892
5th Prize Rs.100/-
0475 0906 1238 2007 2996
4299 4347 5882 6087 8684
6th Prize Rs.50/-
0316 1900 3549 4726 7099 8522
0552 2184 3557 4838 7121 8537
0603 2192 3783 4938 7129 9028
0617 2244 3853 4962 7506 9090
0708 2337 3888 5186 7583 9335
0861 2359 4088 5197 7767 9391
0898 2368 4146 5245 7782 9458
0907 2404 4190 5276 7803 9498
1028 2618 4222 5351 7966 9510
1176 2855 4242 5651 7996 9592
1243 2861 4253 5697 8032 9596
1334 2863 4273 5762 8079 9640
1364 3035 4306 5813 8108 9834
1583 3096 4346 5918 8148 9978
1615 3200 4372 5931 8178 9983
1853 3376 4602 6315 8197
1865 3417 4671 6948 8252

**VISHNU SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 752839
2nd Prize Rs.7000/- 40533
3rd Prize Rs.3500/-
06773 13768 14325 25263 27673
34481 54549 58416 66967 95194
4th Prize Rs.200/-
2366 4800 4818 5447 5898
7654 7763 8034 8349 9339
5th Prize Rs.100/-
0308 1017 2025 2360 3493
5543 5980 8511 8930 9272
6th Prize Rs.50/-
0117 1582 3028 4507 6904 8443
0143 1592 3034 4803 6952 8462
0259 1674 3057 4845 7016 8469
0322 1727 3134 4865 7133 8547
0450 1750 3137 5056 7235 8692
0496 1827 3216 5077 7292 8766
0502 1845 3666 5130 7363 8778
0509 1937 3701 5250 7570 8786
0637 2235 3731 5302 7981 8794
0739 2528 3844 5722 7988 8939
1051 2586 3995 6018 8010 8944
1082 2600 4094 6029 8173 8989
1230 2604 4145 6179 8207 9384
1260 2654 4153 6661 8220 9758
1363 2745 4219 6688 8305 9868
1368 2764 4491 6802 8419
1411 2923 4499 6902 8440

**SWARNALAXMI SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 514629
2nd Prize Rs.7000/- 14885
3rd Prize Rs.3500/-
25170 25873 36365 47203 58160
69538 71340 71932 82941 93418
4th Prize Rs.200/-
0155 0377 3921 4141 4164
5434 5954 7524 8648 8923
5th Prize Rs.100/-
2604 2985 3401 3730 5557
6300 8351 8536 8762 9619
6th Prize Rs.50/-
0046 1978 3639 4891 7102 8435
0232 2097 3695 5102 7177 8455
0239 2186 3973 5126 7234 8854
0399 2214 4195 5140 7268 8977
0412 2228 4284 5360 7279 8996
0625 2293 4305 5404 7333 9057
0659 2629 4310 5515 7423 9137
0676 2632 4370 5598 7436 9370
0766 2688 4452 5654 7555 9432
0778 2753 4500 5937 7671 9496
0821 2759 4587 6077 7778 9681
0893 2881 4591 6094 7944 9804
1014 3000 4776 6288 8007 9807
1200 3078 4779 6322 8082 9828
1205 3154 4825 6367 8099 9948
1480 3514 4848 6543 8169
1674 3519 4870 7072 8303

**LION SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 357432
2nd Prize Rs.7000/- 68832
3rd Prize Rs.3500/-
13966 24657 35304 35951 57948
68361 79497 81745 92285 92867
4th Prize Rs.200/-
0183 0593 0613 3775 4063
4144 4176 5933 8922 9349
5th Prize Rs.100/-
0664 1219 2333 3551 3925
4083 4621 7397 7428 8221
6th Prize Rs.50/-
0166 1479 3049 5048 7425 8630
0321 1574 3216 5276 7463 8638
0352 1577 3481 5321 7556 8824
0418 1592 3490 5420 7600 8968
0420 1864 3522 5928 7639 9250
0442 2036 3549 5945 7701 9271
0488 2049 3679 6153 7779 9308
0651 2100 3995 6160 7845 9317
0670 2184 4052 6305 7858 9447
0726 2300 4098 6307 7979 9471
0755 2414 4148 6591 8194 9608
0768 2415 4178 6685 8260 9657
0860 2550 4193 6737 8326 9740
1133 2560 4360 7003 8357 9809
1212 2641 4655 7016 8405 9840
1243 2896 4899 7365 8478
1306 3005 4929 7390 8508

# సమాజానికి చికిత్సచేసే డాక్టర్లు జర్నలిస్టులే

## ఫ్యూచర్‌సిటీ నిర్మాణంలో వారూ భాగస్వాములవ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

## పేట్‌బషీరాబాద్‌లో 38 ఎకరాల స్థలం కేటాయింపు

## పత్రాలు జర్నలిస్టు యూనియన్‌కు అందజేత

## నిజమైన జర్నలిస్టులకే ఇక అక్రెడిటేషన్ కార్డులన్న సిఎం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** వృత్తిపరంగా ఎన్నో ఒత్తి డులు, ఒడిదుడుకులు, వివిధరకాల సమస్యలను ఎదుర్కొంటున్నా నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతలు, అనుభవిస్తున్న సమస్యలకు చికిత్సచేసే డాక్టర్లు తెలంగాణ సమాజ ప్రతినిధులైన జర్నలిస్టులేనన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వీరు అనారోగ్యానికి, నిర్లక్ష్యానికి గురైతే అది యావత్ సమాజానికే నష్టమన్న ఆలోచనతో జర్నలిస్టు మిత్రులందరి సంక్షేమానికి ఇంటి స్థలాలు కేటాయించాలని నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం, నేటి ప్రజాప్రభుత్వం దాన్ని కొనసాగిస్తుందని చెప్పారు. అందులో భాగంగా మొదటి విడతగా నేడు 38 ఎకరాల స్థలాన్ని 1105మంది జర్నలిస్టుల కోసం కేటాయించి సంబంధిత పత్రాలను జవహర్‌లాల్‌నెహ్రూ జర్నలిస్టు సొసైటీకి అందజేశారు. అయితే వీరేకాక ఇప్పటికే 3వేలకు పైబడ్డ సీనియర్ జర్నలిస్టులు ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్న తన దృష్టికి వచ్చిందని, నిజమైన జర్నలిస్టులందరికీ తప్పకుండా ఇళ్లస్థలాల కేటాయింపుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తమకు రాలేదు, రాదేమోనన్న బాధ, ఆందోళన చెందవద్దని, అర్హులైన వారందరికీ తమ ప్రభుత్వ రాబోయే ఫోర్త్ ఫ్యూచర్‌సిటీలో భాగస్వాములను చేసే బాధ్యతనాదని ముఖ్యమంత్రి రేవంతిరెడ్డి హామీనిచ్చారు. ఈ విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి శశబిషలు లేవని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అన్ని సమస్యలకు మా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తుంద న్నారు. ఏవృత్తికి సంబంధించినా వృతిపరమైన గౌరవాన్ని ఎవరూ పెంచరని, అది ఎవరకువారే పెంచుకోవాలన్నారు. వ్యవస్థలపై నమ్మకం పెంచాలన్నదే మా ప్రభుత్వ విధానమని, జర్నలిజం కూడా వ్యవస్థల్లో ఒక భాగమేనని చెప్పారు. ఆనాటి రాజకీయ పార్టీలు తమ పార్టీ సిద్ధాంత భావజాల వ్యాప్తి, ప్రజలకు వివరించడం, ఆకర్షితులను చేయడం తద్వారా సమాజానికి మేలుజరగడానికి పత్రికలు ఏర్పాటు చేసుకునేవని, తీవ్రమైన ఆరోపణలు, అభ్యంతరాలు వ్యక్తమయ్యేవికావని స్పష్టం చేశారు. కానీ ఈరోజుల్లో ఉన్మాద ధోరణితో వ్యవహరించే దుస్థితులు దాపురించాయని, ప్రభుత్వం చేసే అన్నిపనులకూ అడ్డంకి అవుతందని, తద్వారా జర్నలిస్టులకు చెడ్డపేరు వస్తోందని అన్నారు. ఆ ట్యూబులు, ఈ ట్యూబులంటూ ముందుకొస్తున్న కొంతమంది జర్నలిస్టుపదం అర్థాన్నే మార్చేస్తున్నారని, అసలుకంటే కొసరోల్లదే ఎక్కువైపోయిందని, అలాంటి వారిని నియంత్రించే బాధ్యత అసలైన జర్నలిస్టులపైనే ఉందని చెప్పారు. నిజమైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్, ఆరోద్యభద్రత కార్డులు, ఇంటిస్థలాల విషయాల్లో ఎలాంటి నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని భరోసానిచ్చారు. జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం భారత ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా మీడిమా అకాడమీ కొత్త విధివిధానాలు తయారుచేయాలని ఆదేశిస్తూ వాటికి కేబినెట్ ఆమోదం చట్టబద్ధత కల్పించే బాధ్యత నేను తీసుకుంటానన్నారు. సిద్ధాంతాలు వ్రాయాల్సిన పత్రికలు నేడు ఇష్టారాజ్యంగా వాడేభాష, పదప్రయోగం విషయంలో కొన్నిపత్రికలు గీతదాటుతున్నాయని, గౌరవప్రదమైన ముఖ్యమంత్రి హోదాను అవమానపరిచేలా వ్యవహరిస్తున్నాయని, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత ఆయా పత్రికలు, వాటి యాజమాన్య ముసుగులోనున్న రాజకీయ పార్టీలపై ఉందన్నారు. బాధ్యతను మరిచి అసభ్యంగా వ్యవహరించి, అసందర్భ అంశాలను ప్రస్తావిస్తే వారిపై చర్యలు తప్పవని, నిజమైన జర్నలిస్టులు తమపై ఆపాదించుకోవద్దని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విధినిర్వహణలో, వివిధ కారణాలవల్ల మరణించిన 44మంది జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి ఒకలక్ష రూపాయల ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన మీడియా అకాడమీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, ఐఅండ్‌పిఆర్ కమిసనర్ హనుమంతరావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపిలు చామల కిరణ్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగా రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీని వాస్‌రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జిహెచ్‌ఎంసి మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభనా రెడ్డి, ఐ అండ్ పిఆర్ కమిషనర్ హను మంతరావు, జర్నలిస్టు సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు సొసైటీకి స్థలపత్రాన్ని అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు పొంగులేటి, పొన్నం, ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి తదితరులు

## వరద బాధితులకు

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల 2 నెలల జీతం విరాళం ప్రకటన

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** వరద బాధితులకు తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రెండు నెలల జీతం విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు పలు జిల్లాల్లో పెద్ద ఎత్తున నష్ఠం సంభవించింది. కూడు,గూడు, లేకుండా కట్టుబట్టులతో అనేక మంది నిరాశ్రయులుగా మారిపోయారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముందుకు వచ్చారు. రెండు నెలల జీతం విరాళంగా ఇస్తున్నట్లు టిసిఎల్‌పి ప్రకటించింది. వీరితోపాటు పార్టీ ఎంపిలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు, ప్రభుత్వ సలహాదారులు సైతం తమ రెండు,నెలల జీతాలను వరద బాధితులకు సహాయం ఇస్తున్నట్లు గాంధీభవన్ నుంచి కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. దీనిపై పిసిసి చీఫ్ అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంటుంది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారవు ముఖ్యమంత్రి నిధికి ఒక నెల వేతనంతోపాటు ఆయనకు వచ్చే ఇతర అలెవెన్సులు కలిపి రూ.2,75,000 సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఇస్తున్నాని ప్రకటించారు. తెలంగాణ ఎమ్మెల్యేకు ప్రస్తుతం మూల వేతనం 20వేలు మాత్రమే, వారికి ఇతర అలెవెన్సులు 2.30 లక్షల రూపాయలు ఉంటుంది. ఎమ్మెల్యే క్వాటర్‌లో నివాసం ఉండకుంటే రూ.25వేలు కరెంటు వాటర్ చార్జీలు ఇస్తారు. అసెంబ్లీకి హాజరైతే 50కి.మి మించి దూరం నుంచి వస్తే రోజుకు వెయ్యి రూపాయలు ఇస్తారు.

# రోడ్డుపక్క చెత్తకుప్పల్లో రక్తపు మరకలతో పసిగుడ్డు

## కర్కశంగా వదిలేసిన కసాయి తల్లి



చెత్తకుప్పల్లో లభించిన పసిగుడ్డు

**దుబ్బాక, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** నవమాసాలు మోసి, పురిటి నొప్పులు భరించి నవజాత మగ శిశువుకు జన్మనిచ్చి బొడ్డు కూడా ఊడని శిశువును ఆప్యా యంగా ముద్దాడాల్సిన కన్నతల్లి కనికరం లేకుండా మానవత్వం మంటగలుపుతూ, కర్కషంగా పసి గుడ్డుని చెత్త కుప్పల్లో పడేసి పోయిన హృదయ విధారక ఘటన దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం వినాయక చవితిరోజు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మాపూర్ గ్రామ ప్రధాన రహదారి పక్కనే నివాసం ఉండే బుడగ జంగాల కాలనిలో శనివారం ఉదయం 11 గంటల నుండి గుక్కపెట్టి ఏడుస్తున్న శిశువు ఆర్థనాదాలు వినిపించడంతో కొంత మంది స్థానికులు గమనించి చుట్టుపక్కల వెతకగా కట్టెల నడుమ చెత్తలో చిన్నపాటి వస్త్రంలో రక్తం మరకలతో ఉన్న శిశువును ఉంచి, శిశువుపై రంధ్రాలతో కూడిన ప్లాస్టిక్ టబ్ బోర్లా వేసి ఉండడాన్ని గుర్తించారు. వెంటనే శిశువుని దగ్గరలో ఉన్న ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ దగ్గరకు తీసుకు పోగా బొడ్డు పేగును కోయించగా రక్త స్రావం కావడంతో ఇదే గ్రామంలో ఉన్న పిఎచ్‌సికి తరలించారు. వైద్య సిబ్బందిబొడ్డు నుండి వస్తున్న రక్త స్రావం కాకుండా క్లాంపు వేశారు. అనంతరం మేరుగైన వైద్యం కోసం సిద్దిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రి అయిన శిశు సంరక్షణ ఆసుపత్రికి తరలించారు. వెంటనే తిమ్మాపూర్ పిహెచ్‌సి ద్వారా సమాచారం అందుకున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు, దుబ్బాక ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లయ్య ప్రైవేట్ ఆసుపత్రికి చేరుకుని శిశువుని ఆసుపత్రికి తీసుకు వచ్చిన స్థానికులతో మాట్లాడి నవజాత మగ శిశువుని స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం జిల్లా ఏరి యా ఆసుపత్రిలోని పీడాయాట్రిక్ కేంద్రానికి శిశువుని తరలించారు. ప్రస్తుతం శిశువు ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్యం నిలకడగా ఉందని, 2.2 కీలోలు ఉన్నాడని జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైన తల్లులు శిశువులను కని, పెంచే స్తోమత లేకపోతే చెత్త కుప్పల్లో, బహిరంగ ప్రదేశాల్లోపడేయ కుండా,శిశు సంరక్షణ విభాగం అధికారులకు అప్పగించాలని కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 1098 టోల్ ఫ్రీ కి ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. శిశువు తల్లిని గుర్తించే పనిలో ఉన్నట్లు దుబ్బాక సిఐ శ్రీనివాస్ తెలిపారు.

# రైతులు సంతోషంతో ఉన్నారని హరీశ్‌రావుకు బాధ!

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రైతులు సంతోషంగా ఉన్నారని హరీశ్‌రావు బాధపడుతున్నారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ విమర్శిం చారు. ఆదివారం శ్రీనివాస్ విలేఖరులతో మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి మాట నిలుపుకున్నారని తెలిపారు. హరీష్‌రావు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రుణమాఫీ విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను మా ప్రభుత్వం అనుసరిస్తున్నదని కొత్తగా ఎలాంటి నిబంధనలు పెట్టలేదని ఆయన వివరించారు. రైతులు ఎవరికైనా లబ్ది జరగకపోతే గత ప్రభుత్వం విధానాల కారణంగా లబ్దిపొంద డానికి అవాంతరం ఏర్పడుతుందని అయితే వారికి కూడా దరఖాస్తు చేసుకోవడానికి మా ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆయన గుర్తుచేశారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల అనేక సంక్షేమపథకాలు అందుబాటులోకి రాకుండా చేశారని ఆయన అన్నారు., పదేళ్లు ఎందుకు రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రశ్నించారు. మొత్తం 31 వేల కోట్లు రుణమాఫీ చేసి తీరుతామని రైతులనురెచ్చగొట్టే ప్రయత్నాలు ఫలించవని శ్రీనివాస్ అన్నారు.



# అథ్లెట్ దీప్తి జీవాంజికి రూ.కోటి నగదు

## గ్రూప్ 2 ఉద్యోగం, 500 గజాల స్థలం

### ఆమెను అభినందించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్ దీప్తి జీవాంజిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. దీప్తికి గ్రూప్2 ఉద్యోగం, రూ. కోటి నగదు బహుమతి, వరంగల్‌లో 500 గజాల స్థలం, కోచ్‌కు రూ. 10 లక్షలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. పారాలింపిక్స్‌లో పార్టీసిపెంట్స్‌కు కోచింగ్, ఇతర ప్రోత్సా హకం అందించే ఏర్పాట్లు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో రవాణా శాఖలో పదోన్నతులు

## రోడ్డు భద్రత నిబంధనలపై కఠినంగా వ్యవహరిస్తాం

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ సాంకేతిక అధికారుల సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రవాణా శాఖలో దీర్ఘకాలికంగా పెండిం గ్‌లో ఉన్న ప్రమోషన్లు, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రవాణా శాఖ సిబ్బంది ఎలాంటి వేధింపులు లేకుండా ఇతరత్రా కార్యక్రమాలు జరుగకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ రాష్ట్ర ఆదాయాన్ని పెంపొందించుకునేలా చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రవాణా శాఖ సాంకేతిక అధికారుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రమాదాల నివారణకు కేంద్ర రవాణా చట్టం 1988కి అనుగుణంగా సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు నిబంధనలను కఠినతరం చేస్తూ చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఇదేవిధంగా రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31 వరకు నిబంధనలు పాటించని 6936 మంది డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయబడినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో దీనిని మరింత కఠినతరం చేస్తామనీ, డ్రంకెన్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాలు, సిగ్నల్ జంపింగ్ వంటి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దవుతుందనే భయం పౌరుల్లో రావడానికి రోడ్ సెఫ్టీ, యునిసెఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పక్షాన విద్యా శాఖ నుంచి పాఠశాలల్లో కూడా అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తు న్నారనీ, ప్రజల ప్రాణాలను రక్షించడానికి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని పేర్కొ న్నారు. కేంద్రంలో వాహన చట్టం కింద 28 రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయనీ, వాటిని ఇక్కడ కూడా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

పొల్యూషన్ విషయంలో వాహన దారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంటామనీ, దీనికి సంబంధించిన విధి విధానాలను కూడా త్వరలో రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో తెలం గాణ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, అధ్యక్షుడు రవీంద్ర కుమార్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్, ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత జిల్లాల్లో వైద్యసేవలకు

# ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలి

### కలెక్టర్లు, డిఎంహెచ్‌ఒలతో టెలికాన్ఫరెన్స్‌లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వరద ప్రభావిత జిల్లాలలో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు. సూర్యాపేట జిల్లాలలో ప్రభుత్వ ఆసుపత్రులు, వాటి స్థితిగతులు ఇతర వైద్య సదుపాయాల కల్పనపై వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డా.క్రిస్టినా, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, డీపీహెచ్ డా.రవీందర్ కుమార్, టీవీవీపీ కమిషనర్ డా.అజయ్ కుమాంతో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లు, డీఎంహెచ్‌వోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర 15 రోజుల లోపు ప్రసవం ఉన్న గర్భిణుల సంక్షేమానికి తీసుకున్న ముందస్తు చర్యలపై చర్చించారు. ఆసుపత్రులకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనీ, అత్యవసర వాహనాలుఅం దుబాటులో ఉంచుకోవాలనీ, టీకాలు, పారిశుధ్యం విషయంలో ముఖ్యంగా హైరిస్కు గుర్తించిన ప్రాంతాల్లో పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజలకు అందించాల్సిన వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయానికి చోటు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఫాగింగ్, దోమల నివారణ చర్యల కోసం చర్యలు చేపట్టాలనీ, వీటికి సంబంధించిన నివేదికను ఆయా శాఖల ద్వారా ఉన్నతాధికారులకు నివేదించాలనీ ఈ సందర్భంగా మంత్రి దామోదర ఆదేశించారు.

# మత్తు వదిలిస్తున్న ఎక్సైజ్, టిజిన్యాబ్ జాయింట్ ఆపరేషన్లు

## ఇంటెలిజెన్స్ బేస్డ్ ఆపరేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్రం నుంచి ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నుంచి డ్రగ్స్‌ను సమూలంగా తరిమేయాలన్న దృఢమైన లక్ష్యంతో, ఎక్సైజ్, టీజీ న్యాబ్ జాయింట్ ఆపరేషన్స్ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి నేతృత్వంలో వరుస దాడులు నిర్వహిస్తూ డ్రగ్స్ వినియోగదారుల్లో గుబులు రేకెత్తి స్తున్నారు. టీజీన్యాబ్ డ్రగ్స్ నిర్మూలనకు అవలంబిస్తున్న పంథాను వారు ఉపయో గిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్సైజ్ శాఖకు కూడా అందించడంతో పటిష్టమైన ప్రాణాళికను రూపొందించి స్పష్టమైన పంథాలో డ్రగ్స్ నిర్మూలనకు దూకుడు పెంచుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్, బంజారా హిల్స్‌తోపాటు రంగారెడ్డి జిల్లాలోని ప్రధాన పబ్బులపై ప్రత్యేక బృందా లతో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ దాడులలో 33 మంది అనుమా నితు లపై డ్రగ్స్ డిటెక్షన్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించగా, నలుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ జరిగింది. దీంతో టీజీ న్యాబ్ సహకారంతో ఎక్సైజ్ శాఖ డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడానికి తెలంగాణను డ్రగ్స్ నిర్మూలన దిశగా నడిపిం చడంలో వేగంగా అడుగులు వేస్తున్నది.

# ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి పోటెత్తిన భక్తులు

## భారీగా భక్తుల సందడి.. మొదటిరోజు తొలిపూజ చేసిన సిఎం రేవంత్‌రెడ్డి

## గవర్నర్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికిన పూజారులు, నిర్వాహకులు

## రెండోరోజు 25 వేల లడ్డూల పంపిణీ

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రులంటే దక్షిణ భారతదేశంలో ముంబయితో సమానంగా అందరికీ గుర్తుకు వచ్చే ఖైరతాబాద్ గణనాథుడు ఈసారి శ్రీసప్తముఖ మహాశక్తి గణపతిగా భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఖైరతాబాద్‌లోని అత్యంత అట్టహాసంగా, భారీ హంగులతో కొలువైన సప్తముఖ మహాశక్తి గణపతిని దర్శించుకునేందుకు నగర వ్యాప్తంగా కాకుండా తెలుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. ఇక్కడ గణేష్ వేడుకలను ప్రారంభించి 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 70 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన గణనాధుని విగ్రహం చూప రులను విశేషంగా ఆకర్షిస్తూ భక్తులను పరవశింప చేస్తున్నది. మొదటిరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినాయకుడిని ద ర్శించుకుని తొలి పూజలు నిర్వ హించారు. గణేశ ఉత్సవ సమితి నిర్వాహకులు ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 70 యేళ్లుగా భక్తి శ్రద్ధలతో ఖైర తాబాద్ గణేష్ నవరాత్రి వేడు కలను ఉత్సవ కమిటీ ని ర్వహించడం అభినందనీ యమ న్నారు. దేవుని ఆశీసులతో వం దత నుంచి ప్రజలంతా సురక్షితంగా బయటపడ్డారని ఆయన వ్యాఖ్యానించారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ గణేశుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వా హకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. పలువురు రాష్ట్ర ప్రముఖులు, జాతీయ నేతలు సైతం వినాయకుడిని సందర్శించుకుని గణనాధుడికి భక్తి పారవశ్యంతో మొక్కులను తీర్చుకున్నారు.

రెండోరోజు దర్శనానికి వచ్చిన భక్తులకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వాహకులు 25 వేల లడ్డూలను పంచిపెట్టారు. పటిష్టమైన క్యూలైన్‌లను ఏర్పాటుచేసిన నిర్వాహకులు, ప్రభుత్వం భక్తులకు దర్శనం విషయంలో ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఆర్యవైశ్య సంఘం వారు ప్రతి యేటా మొదటిరోజు నైవేద్యం ప్రత్యేకంగా పెడతారు. ఈరోజు ప్రత్యేకమైన స్వీటును భక్తులకు విత రణ చేశారు.

మొదటిరోజు అటహాసంగా ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు రెండోరోజు అంతే ఘనంగా ప్రారంభ మయ్యాయి. నాలుగు క్యూలైన్‌లలో భక్తులు బారులుతీరారు. గంట గంటకూ రద్దీ పెరగడంతో అధికారులు అప్రమత్తమై అందుకు అనుగుణంగా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. శనివారం దాదాపుగా రెండు లక్షల మంది దర్శనం చేసుకుని ఉంటారని, ఆదివారం కూడా సెలవుదినం కావడంతో అంతకంటే ఎక్కువమందే వచ్చి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.





ఖైరతాబాద్ మహాగణేశుడికి హారతి ఇస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, శనివారం తొలిపూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు

### భారీ బందోబస్తు..

భారీ గణపతి వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుండడంతో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రోజు రోజుకు భక్తులు పెరిగే అవకాశం ఉండడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ ఉన్నతాధికారులు ట్రాఫిక్ ఆంక్షలు పెడుతూ అవసరమైన చోట్ల సడలింపులు ఇస్తూ భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తు న్నారు. ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలలో మూడు షిఫ్ట్ లలో 24 గంటలు పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. 3 డిఎస్పీలు,13 మంది ఇన్‌స్పెక్టర్‌లు, 33మంది ఎస్సైల ఆధ్వర్యంలో బందో బస్తు ఏర్పాటు చేశారు.


आईआरईएल (इंडिया) लिमिटेड
IREL (ఇండియా) లిమిటెడ్
(పూర్వపు ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్)
రేర్ ఎర్త్స్ డివిజన్, కోచి, కేరళ, ఇ-మెయిల్: purchase-red@irel.co.in
CIN: U15100MH1950GOI008187
An ISO 9001:2015, ISO 14001:2015 & ISO 45001:2018 Company

టెండర్ ప్రకటన
IREL (ఇండియా) లిమిటెడ్, రేర్ ఎర్త్స్ డివిజన్ ఈ దిగువ ఐటమ్/పనుల వివరణకు టెండర్ కోరుతోంది:

| ఐటమ్/పని వివరణ | GEM పోర్టల్‌లో టెండర్ యొక్క లభ్యత |
| --- | --- |
| అక్జాలిక్ యాసిడ్ క్రిస్టల్ యొక్క సేకరణ | 09.09.2024 14.00 గం.లు |

వివరాలకు ఈ క్రింది వెబ్‌సైట్లు దర్శించండి:
gem.gov.in, www.irel.co.in/tender-information
https://eprocure.gov.in/cppp
పై టెండర్‌లకు ఏ సవరణ / పొడిగింపు ఏదైనా పై వెబ్‌సైట్స్‌లో మాత్రమే ఉంచబడును.
తేది: 09.09.2024
CBC 48145/12/0003/2425 సం/- CGM & Head, RED

వార్త

మనిషి జ్ఞానం కోసం అన్వేషించాలి తప్ప జ్ఞానం అతని కోసం అన్వేషించదు.

-జేన్ పోర్టర్

# యుద్ధ విరమణకు మధ్యవర్తిత్వం..

రెండున్నరేళ్లుగాకొనసాగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కొలిక్కి వచ్చే సూచనలు కని పిస్తున్నాయి. ప్రపంచదేశాలతోపాటు అటు రష్యా ఇటు ఉక్రెయిన్ రెండూ కూడా భారత్ జోక్యం చేసుకోవాలని శాంతిచర్చలకు తాము సిద్ధమేనని ప్రక టించిన నేపథ్యంలో ఈ వారంలో మోడీ నిర్వహించిన ఉక్రెయిన్‌పర్యటన, అంతకుముందు రష్యా పర్యటనలు ఇపుడు శాంతిచర్చలకు తొలిదశ సంప్రదింపులుగా నిలి చాయనే చెప్పాలి. భారత్ జోక్యంచేసుకుంటేనే మంచిదన్న భావన ఈరెండు దేశాలతోపాటు ప్రపంచదేశాల్లో కూడా వ్యక్తం అవుతోంది. అమెరికా సైతం భారత ప్రధాని మోడీ ఉక్రెయిన్, రష్యాల పర్యటనతోపాటు పోలెండ్ పర్యటనసపై సంతృప్తి వ్యక్తంచేయడంతోపాటు భారత్ మధ్యవర్తిగా రంగప్రవేశంచేయాలనే కోరుకుంటున్నది. రెండున్నరేళ్లుగా చిన్నదేశం స్మశానంలా మారిపోయింది. కుప్పలు కుప్పలుగా శిథిలాలు, వాటికిందమృతదేహాలు లెక్కకుమించి నిత్యం కనిపిస్తున్నాయి.వీటికితోడు పొరుగు ననే ఉన్న పోలండ్, బెలారస్, స్లోవేకియా, హంగరీ దేశా లకు వలసలు పోతున్నారు. యుద్ధనేరాల కింద ఒపక్క అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు వారంట్ జారీచేయడం వంటి అంశాలు ఇపుడు చర్చల్లోప్రధానంగా ప్రస్తావనకు రానున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా అటు రష్యావైపు నుంచి కొంతభాగం ఆక్రమిస్తే ఇటు ఉక్రెయిన్‌సైతం అంతకు తక్కువేమీ కాదన్నట్లుగా రష్యాభూభాగంలోకి చొచ్చుకునిపోవడం వంటివి కొంత కలవరం కలిగించే అంశాలే. యుద్ధం కొనసాగుతుందని, తమ సైనిక చర్య ఆగదని చెపుతున్న పుతిన్ అటు చైనా,భారత్,జర్మనీ ఈ మూడుదేశాలకు మధ్యవర్తిత్వంచేస్తే సామర్థ్యంఉందని చెపు తూ శాంతి చర్చలకు సంకేతాలిచ్చారు. ఇపుడు వేదిక ఎక్కడ అనేది నిర్ధారణ కావాలి. అలాగే శాంతి చర్చల్లో ఇరువైపుల నుంచి వస్తున్న ప్రతిపాదనలు డిమాండ్లను ముందు అధ్యయనంచేయాల్సి న బాధ్యత భారత్‌దే. మొదటినుంచి తాము శాంతినెలకొనాలని వాదిస్తున్నామని చెపుతూ వచ్చిన భారత్ ఈ వారంలో హటాత్తుగా జాతీయభద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌ను రష్యాకు పంపించడం వెనుక శాంతి చర్చల మంత్రాం గమేనని చెప్పకతప్పదు. ఉక్రెయిన్‌లో పర్యటన తర్వాత వెంటనే రష్యా అధ్యక్షు డితో ఫోన్‌లో మాట్లాడిన భారత్ ఇప్పటికీ ఎప్పటికీ చర్చలు, సంప్రదింపుల ద్వారానే సమస్యకు పరిష్కారం అని చెపుతూ వచ్చింది. ప్రధాని మోడీ సైతం అదే ఉద్ఘాటించారు. అంతర్జాతీయ న్యాయసూత్రాలకు లోబడి శాంతిప్రతిపాదనలు తెస్తామని కూడా స్పష్టంచేసారు. ఇరుదేశాల అధినేతలతో సంప్రదింపులు జరిగిన తర్వాతనే శాంతిచర్చలకు శ్రీకారం జరుగు తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మన భద్రతా సలహా దారు అజిత్‌దోవల్ పర్యటన ఇపుడు అత్యంత ప్రాధా న్యతను సంతరించు కుంది. యుద్ధవిరమణకు దోవల్ తనతోపాటు ప్రధాని మోడీ శాంతి ప్రణాళికను తీసుకెళ్లారన్నది సమాచారం. చొరబాట్లు, మిలిటెన్సీలపై అపార అనుభవం ఉన్న జాతీయభద్రతా సలహాదారు అంతర్జ తీయ రక్షణరంగ వ్యవహారాల్లో మంచి పట్టున్న సమర్థ డైన ప్రముఖుడు. ఇరువైపులా వచ్చిన శాంతిప్రతిపాద నలను మళ్లీ భారత్‌కు తెచ్చి వాటిపై అధ్యయనం తర్వాతనే శిఖరాగ్ర సదస్సు జరుగుతుంది. అయితే శాంతిచర్చలకు సిద్ధమేనని చెపు తూనే రష్యా మెలిక పెడుతున్నది. తాము అంగీకరించిన పత్రాలకులోబడి మాత్రమే శాంతిచర్చలను కోరుతున్నా మని, ఉక్రెయిన్ డిమాండ్లను ఏకపక్షంగా అంగీకరించ లేమని తన మనసు లోమాట బయటపెట్టింది. ఇదిలా ఉంటే ప్రపంచంలో ఉక్రెయిన్, రష్యా యుద్ధాలను విరమింప చేసేందుకు కొన్నిదేశాలు ముందుకువచ్చినా రష్యాకు మాత్రం అయితే భారత్ లేదంటే చైనాలు ముందుకువస్తే పరిశీలన చేస్తా మన్న సంకేతాలు వది లింది. ఒపక్క యుద్ధం జరుగు తున్న తరుణంలో శాంతి ప్రస్తావనను చైనా మాత్రం ఇప్పటివరకూ తీసుకురాలేదు. యూరోప్ దేశాలపరంగా చూస్తే జర్మనీ ముందునుంచి కూడా సన్నద్ధంగానే ఉంది. అయితే నాటోనుంచి అందుతున్న సహకారాన్ని ముందు నిలిపివేయాలం టున్నరష్యా డిమాండ్‌పై అటు యూరోపియన్ ఇటు ఆసియా దేశాలు సమ్మతించడంలేదు. ఇప్పటికే చిన్నదేశంపై కొనసాగుతున్న దండయాత్ర ఇక శాంతి చర్చలతోనైనా ముగించాలని ప్రపంచశాంతికి సైతం ముప్పువాటిల్లచేసే ఈ ధోరణులు ఎంతమాత్రం తగదని ఐక్యరాజ్యసమితిలాంటి అంతర్జాతీయ వేదికలు తెగేసి చెప్పాయి. రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న యుద్ధ విధ్వంసకాండ ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. శాంతిచర్చ లపై ఇప్పటివరకూ పెదవి విప్పని పుతిన్ హటాత్తుగా సంప్రదింపులు చర్చలకు మొగ్గుచూపారంటే కొనసాగు తున్న విధ్వంసంపై ప్రపంచదేశాలు కన్నెర్ర చేయడమే. ప్రపంచంలో ఒక్క భారత్ మాత్రమే అటు చైనా, ఇటు రష్యాలతో ద్వైపాక్షిక బంధం స్నేహబంధం సమన్వ యంతో కొనసాగిస్తూ వస్తోంది. దీనికితోడు బ్రిక్స్ దేశాల పరంగా అటుచైనా, ఇటు రష్యాకూడా భాగస్వామ్య దేశాలే. ఈ ఐదుదేశాల కూటమిలో జర్మనీ లేకపోయినా యూరోపియన్ దేశాల్లో అత్యంతప్రభావంఉన్న దేశం. యూరోపియన్ దేశాలనుంచి వస్తున్న ఆంక్షలు, మరోపక్క అమెరికా ఆంక్షలు, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలనుంచి కూడా ఎదురవుతున్న పరిమితులు, కట్టడి వంటి వాటితో రష్యా ఇపుడు కొంత మెత్తబడిందనే చెప్పాలి. సుదీర్ఘ దం డయాత్ర కొనసాగుతున్న తరుణంలో ఇప్పటికైనా రష్యా శాంతిచర్చలకు ముందుకురావడం వెనుక భారత్ కీలక కృషి ఒక్కటే ఉంది. అందువల్లనే ఇపుడు యుద్ధమో దుతున్న ప్రాంతంలో శాంతిప్రస్తావన కీలకంగా వినిపి స్తోంది. వేదికను ఖరారుచేసి ప్రాథమిక స్థాయి చర్చలను ముందుప్రారంభిస్తే సుదీర్ఘ యుద్ధంతో కకావికలమైన ఉక్రెయిన్, ఆందోళన పడుతున్న రష్యాపౌరులకు భారత్ ఊరటనిచ్చినట్లవుతుంది. ఆదిశగానే భారత్ ముందుకు అడుగులు వేయాలని ఆశిద్దాం.

లక్ష్యం ఎంత ఉన్నతంగా ఉంటుందో దాన్ని సాధించడానికి ఎంచుకునే మార్గం కూడా అంతే సమున్నతంగా ఉండాలి.



రామకృష్ణ పరమహంస

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### రాయల్టీ రాష్ట్రాల హక్కు

మైనింగ్,ఖనిజ కార్యకలాపాలపై రాయల్టీ విధించే హక్కు రాష్ట్రాలకున్నదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తీర్పుతో పదమూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ అతి పురాతనమైన కేసు పరిష్కృతం కావడం మరో రికార్డు. రాయల్టీ అనేది పన్నువంటిది కాదని,రాయల్టీని విధించే అధికారం రాష్ట్రా లకు ఉన్నదని ధర్మాసనం స్పష్టం చేయడం ఫెడరలిజాని కి బలంచేకూర్చే అంశం.ఖనిజాలను కలిగిఉన్న భూమిపై రాయల్టీని వసూలు చేసే రాష్ట్ర ప్రభుత్వ హక్కును ఈ తీర్పులోభాగంగా సుప్రీంకోర్టుసమర్థించింది. అక్కడి ప్రభు త్వాలు ఇప్పుడు తమ భూభాగాల్లో కార్యకలాపాలు నిర్వ హిస్తున్న మైనింగ్ కంపెనీలపై అదనపు సుంకాలు వసూ లు చేసేందుకు దీని ద్వారా అవకాశం ఏర్పడుతుంది.

- పి. నారాయణ, భూపాలపల్లి జిల్లా

### కఠిన చర్యలు తీసుకోవాలి

**పొగాకును** సమాజం నుంచి దూరం చేయగలిగితే 40 శాతం క్యాన్సర్ కేసులను నివారించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. కాబట్టి రైతులు పొగాకు సాగు మానుకొని, ఆహార ఉత్పత్తులవైపు దృష్టి మళ్లించాలి. పాలకులు కూడా పొగాకుని సమాజం నుంచి దూరం చేయడానికి కఠిన చర్య లు తీసుకోవాలి. పొగాకును నిషేధించే చర్యలు చేపట్టాలి. పొగాకు నిషేధ చట్టాలను కేవలం కాగాతాలకే పరిమితం చేయకుండా అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలి.

-బి. రాజేశ్వర్, శ్రీకాకుళంజిల్లా

### అవినీతిని అంతమొందించలేమా?

**రాష్ట్రంలో** అనేకసంఘటనల్లో అత్యున్నత అధికార స్థాయిలో ఉన్నవారు అవినీతి అభియోగాలపై సిబిఐకి చిక్కారు. వారికి దొరక్కుండా ఇంత కన్నా అవినీతిపరులు ఉన్నారు. దీనికి మూల కారణం విపరీతమైన వస్తువులు, ఆస్తి,హోదా. తోటి స్వార్థపరులతో పోలిక చేసుకోవడం, పరిపాలనలో అన్నిస్థాయిలలో పారదర్శకత లోపించడం, రుజువైన వాటికి శిక్ష పడిన, ధనం వెచ్చించి వాటి నుండి తప్పుకునే అతితెలివి. జీవితంలో మనంఏమి చేస్తే సమా జానికి కొంతైనా మేలుకలుగుతుందో అది కొరవడి దానికి భిన్నంగా ధనార్జనే ఆశయంగా ప్రతి పని విజ్ఞత కోల్పో యి వ్యవహరించడమే ఇందుకు కారణం. ప్రతి వ్యక్తి ఆత్మపరిశీలన చేసుకోవాలి. అవినీతిని అరికట్టాలి.

-జి. అశోక్, ఏలూరు

### పనులు వేగవంతం కావాలి!

**అమరావతి** రాజధాని రైలు మార్గానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం, ఆపై సంబంధిత డిపిఆర్ సిద్ధంగా ఉందని రైల్వే అధికారులు ప్రకటించడం రాష్ట్ర రాజధాని నిర్మాణానికి మరో అడుగుపడినట్లే. అయితే పనులు వేగవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు రైల్వేశాఖతో పూర్తి సమన్వ యంతో పని చేయాలి.ఎక్కడా ఎటువంటి అవాంతరాలు రా కుండా అందరి సమిష్టి కృషితోనే అభివృద్ధి ప్రాజెక్టులు సాకారం అవుతాయి.ఇదే సందర్భంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజధానికి కొత్త రైలు మార్గంతో అన్ని వైపుల నుంచి ఇప్పటికే ఉన్న రైలు మార్గాలకు అనుసంధానం చేయాలి. ఈ దిశగా వెంటనే సమగ్ర సర్వే చేపట్టాలి.

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### జలచరాలకు ముప్పు

**సముద్రవ్యర్థాలు** మత్స్యరాశులకు ముప్పుగా పరిణమిస్తున్నా యి. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు, బోటు ఆపరేటర్లు తమ వెంట తీసుకెళ్లే ప్లాస్టిక్ వ్యర్థాలు, తెగిన వల లను సముద్రజలాల్లోనే పడేస్తున్నారు. నీటిపై తేలియాడే పాలి థిన్ సంచులు,ప్లాస్టిక్ సీసాలు, వలలు ముక్కలు సముద్ర జీవు లకు శాపంగా మారుతున్నాయి.తెగిన వలలో చిక్కుకొని తా బేళ్లు,పీతలు, చేపలు వంటి జీవరాశులు మృత్యువాతపడుతు న్నాయి. సముద్ర వ్యర్థాల కారణంగా మత్స్య సంపద ఐదు శాతం మేర తగ్గే అవకాశం ఉంది. సముద్ర తీర ప్రాంతానికి కొట్టుకు వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలతో అపరిశుభ్రంగా కనిపిస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాల్లో పడేయకుండా మత్స్యకా రులకు అవగాహన కల్పించాలి. పర్యాటకులు సముద్ర కాలుష్య నివారణకు బాధ్యతగా వ్యవహరించాలి.

-ఎన్. కనకయ్య, హైదరాబాద్

### టీచర్లను ఆరోగ్య పథకంలో చేర్చాలి

ఎపి మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్లను ఎన్టీఆర్ ఉద్యోగి ఆరోగ్య పథకం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకంలో చేర్చా లి. హెల్త్‌కార్డులు అందించడం ద్వారా అవసరమైన వైద్యసేవ లు పొందేందుకు ప్రభుత్వం ఇచ్చిన 010 పద్దు ప్రక్రియను పూర్తి చేసి అమలు చేయాలి. ఎపిజిఎల్ఐ గ్రూపు ఇన్సూరెన్స్ ను ప్రభుత్వం వర్తింపచేసే చర్యలు పూర్తిచేయాలి. అన్ని వర్గాల వారికి వర్తించే అన్నిరకాల పథకాలను టీచర్లకు కూడా వర్తిం చేలా చర్యలు చేపట్టి అమలయ్యేలా చూడాలి.

-ఎన్. నరేష్, విజయవాడ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రభుత్వానికి పెన్షన్ భారమా! బాధ్యతా?

*భారతదేశంలో బిలియనర్ల సంఖ్య 2020లో 102నుండి తాజాగా విడుదల చేస్తున్న హురూన్ నివేదిక ప్రకారం 300 చేరింది. సంపద కొద్ది మంది దగ్గర కేంద్రీకృతం అవుతుంది. సంపద సృష్టించే వారు వృద్ధాప్యంలో కనీస పెన్షన్ కూడా నోచుకోలేకపోతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణలో కూడా 99,77,165 మంది ఉద్యోగుల నుండి వసూలు చేసిన 10,53,850 కోట్ల రూపాయల పెన్షన్ నిధులను కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయి. ఈ పాలకుల కార్పొరేట్ అనుకూల వైఖరికి వ్యతిరేకంగా వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవనం కొరకు సంఘటిత రంగంలో పనిచేసే ఉద్యోగులతోపాటు అసంఘటిత రంగంలో ఉన్న శ్రామికులందరికీ కాంట్రిబ్యూషన్ లేని పెన్షన్ ఒక హక్కుగా అందించాలని దేశంలోని కోటాను కోట్ల ప్రజలు పోరాడుతున్నారు.*

**జి. వెంకటేశ్వరరావు**

డిఎస్ నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 1983లో సుప్రీంకోర్టు పెన్షన్ ఉద్యోగి ప్రాథ మిక హక్కు, జీతంలో ఒక భాగం అని తీర్పునిచ్చింది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 51 పౌరులకు పెన్షన్ అం దించాలని సూచిస్తుంది. ఆగస్టు 24న కేంద్ర మంత్రివర్గం రెండు దశాబ్దాల జాతీయ పెన్షన్ పథకాన్ని సవరణ చేస్తూ యూనిఫైడ్ పెన్షన్ పథకాన్ని ఆమోదించింది. సుమారు 23 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల ను కూడా కలుపుకుంటే సుమారు 90 లక్షల మంది ఈ పథకం పరిధిలోకి వస్తారు. ఇప్పటివరకు ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు కూడా యుపిఎస్‌లోకి మారే అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యూపిఎస్‌ను అమలు చేసేందుకు అనుమతినిచ్చింది. యుపిఎస్ కొరకు ఉద్యోగి తన మూలవేతనం, కరవు భత్యం మొత్తం నుండి 10 శాతం, ప్రభుత్వం 18.5 శాతం సొమ్మును పెన్షన్ ఫండ్‌కు జమ చేయాల్సి ఉంది. కనీసం 25 సంవత్సరాల సర్వీస్ కలిగిన ఉద్యోగి పదవీ విరమణ ముందు 12 నెలల సరాసరి వేతనంతో 50శాతాన్ని గ్యారెంటీ పెన్షన్‌గా ప్రక టించారు. 10సంవత్సరాల నుండి 25 సంవత్సరాలలోపు సర్వీసు వారికి దామాషా పద్ధతిలో పెన్షన్ గ్యారెంటీ చేయ బడింది. కనీసం 10 సంవత్సరాలు సర్వీస్ గలవారికి పది వేల రూపాయల కనీస పెన్షన్ నిర్ణయించారు.ఉద్యోగి పెన్షన్ లో 60 శాతం కుటుంబ పెన్షన్‌గా ఇవ్వనున్నారు. పెరుగు తున్న ధరలకు అనుగుణంగా సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులకు మాదిరిగానే కరవు భత్యం, అదే విధంగా రిటైర్ అయిన ఉద్యోగికి గ్రాట్యుటీతోపాటు మూలవేతనం కరవు భత్యంలో పదోవంతు మొత్తాన్ని పూర్తి చేసిన సర్వీసులో ప్రతి ఆరు నెలల కాలానికి చెల్లిస్తారు. ఈ పథకం ఏప్రిల్ 1, 2025 నుండి అమలులోకి వస్తుంది. ప్రస్తుతం జాతీయ పెన్షన్ పథకం కింద పదవి విరమణ పొందిన ఉద్యోగులకు కూడా యుపిఎస్ అమలవుతుంది. ఈ కాలానికి సంబంధించిన అరియర్స్‌ను ఈపిఎఫ్ వడ్డీ రేటుతో వడ్డీని కలిపి చెల్లించ డం జరుగుతుంది. కేంద్రప్రభుత్వం పెన్షన్ ఫండ్‌కు అదనం గా 7050 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయవలసి వస్తుంది. పాత పెన్షన్ స్కీంలో ఉద్యోగి ఎటువంటి వాటా చెల్లించకుండానే చివరి నెల మూలవేతనంలో 50 శాతం పెన్షన్‌గా చెల్లిస్తారు. గ్రాట్యుటీ, 40శాతం పెన్షన్‌ని ముందు గానే అమ్ముకునే అవకాశం ఉంటుంది. ఉద్యోగి మరణం తర్వాత అర్హత గల కుటుంబ సభ్యులకు ఏడు సంవత్స రాలు లేదా 67 సంవత్సరాలు వచ్చేవరకు 50 శాతం ఫ్యామిలీ పెన్షన్ల తదనంతరం 30శాతం ఫ్యామిలీ పెన్షన్‌గా చెల్లిస్తారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కరవు భత్యం, వేతన సవరణ, నిర్ణీత వయసు దాటిన తర్వాత అదనపు పెన్షన్, ఆరోగ్య బీమావంటి సదుపాయాలున్నాయి. కానీ 2003 ఎన్డీయే ప్రభుత్వకాలంలో పెన్షన్ ప్రభుత్వ ఖజానాకు భారంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు సం స్కరణల్లో భాగంగా ఎన్పిఎస్‌ను అమలు చేశారు. దీనిలో ఉద్యోగి మూలవేతనం కరవు భత్యముల మొత్తం నుండి





10శాతం,అంతే మొత్తం ప్రభుత్వం పెన్షన్ ఫండ్‌కు చెల్లించి దానిని మార్కెట్ ఆధారిత షేర్లలో పెట్టుబడిగా పెట్టడం జరుగుతుంది. అనంతరం ఉద్యోగి పదవీ విరమణ అనం తరం మార్కెట్లో వచ్చే లాభనష్టాలు ఆధారంగా పెన్షన్ చెల్లించడం జరుగుతుంది. ఈపోగు చేయబడిన పెన్షన్ నిధి నుండి 60శాతం సొమ్మును ఉద్యోగికి ఏక మొత్తంగా చెల్లిం చి మిగిలిన 40శాతంతో పెన్షన్ ప్రొవైడర్ నుంచి యాన్యు టీ ప్లాన్లు కొనుగోలు చేయవలసి ఉంది.దీనిలో కనీస పెన్షన్ కు గ్యారెంటీ లేదు. మార్కెట్ లాభనష్టాలకు లోబడి పెన్షన్ చెల్లిస్తారు. దీనిలో ఉద్యోగి పెన్షన్‌కు కనీస భద్రత హామీ లేకపోవడంతో ఉద్యోగులు చేసిన ఆందోళనతో 2019లో ప్రభుత్వ వాటాను 10శాతం నుండి 14శాతం పెంచడంతో పాటు కుటుంబ పెన్షన్‌కూడా ఆమోదించడం జరిగింది. ప్రపంచ బ్యాంకు షరతులకు అనుగుణంగా నూతన ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిన తర్వాత ప్రభుత్వరంగంలో రెగ్యులర్ ఉద్యోగాల కల్పన తగ్గిపోయి ఉద్యోగ నియామకా లలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాలు చోటు చేసుకున్నా యి. 30సంవత్సరాలు గడిచేటప్పటికీ ప్రభుత్వ ఉద్యోగుల్లో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులసంఖ్య 50శాతంచేరింది. వీరికి ఎటువంటి పెన్షన్ సదుపాయంలేదు. మొత్తం పని చేసే సమూహంలో అధికశాతం మంది అసంఘటిత రం గంలోనే ఉన్నారు. వారికి వృద్ధాప్యంలో ఎటువంటి జీవన భద్రత, పెన్షన్స్ సౌకర్యాలు 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పాలకులు కల్పించలేదు. 2018-19 గణాంకాల ప్రకారం దేశంలో సుమారు 60 సంవత్సరాలు పైబడిన వారు 13 కోట్ల మంది ఉన్నారు. వారికి కనీసం మూడువేల పెన్షన్ ఇవ్వడానికి అవసరమైన 39వేల కోట్ల నిధులను మొదటి ఒక శాతం మందిపై ఒక శాతం సంపద పన్ను ద్వారా సమకూర్చవచ్చు. కానీ దీనికి భిన్నంగా జీవి తమంతా ప్రభుత్వ పథకాలను, పరిపాలనను బాధ్యతగా నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చేపెన్షన్, తమ చెమట చుక్కలతో సంపదను సృష్టించే శ్రామికులకు, సామాన్య ప్రజలకు ఇచ్చే రాయితీల వలెనే దేశం దివాలా తీస్తుందని కార్పొరేట్ వాదనలను అమలు చేయబూనుకోవడం ప్రభుత్వ వర్గ దృక్పథాన్ని తెలియచేస్తుంది. నూతన ఆర్థిక సంస్కర ణల అమలులోభాగంగా ప్రజాసంక్షేమం చూడాల్సినబాధ్యత నుండి వైదొలిగి ప్రతి సేవను మార్కెట్‌శక్తులకు వదిలేయ డమే విధానంగా మారిపోయింది. కొనుగోలు చేయగలిగిన శక్తి ఉన్నవారు మాత్రమే సమాజంలో బతకాలి అనే పరిస్థి తిని సృష్టించారు.అందులో భాగంగానే విద్యావైద్యం,పెన్షన్లు శ్రమజీవుల శ్రమతో అభివృద్ధి చేసిన అనేక ప్రభుత్వరంగ సంస్థలను అన్నింటిని కార్పొరేట్ల పనులకు 30 శాతం 22 శాతానికి తగ్గించారు. కార్పొరేట్ల లక్షల కోట్ల బకాయిలను అప్పనంగా రద్దు చేశారు. భారతదేశంలో బిలియనర్ల సంఖ్య 2020లో 102నుండి తాజాగా విడుదల చేస్తున్న హురూన్ నివేదిక ప్రకారం 300 చేరింది. సంపద కొద్ది మంది దగ్గర కేంద్రీకృతం అవుతుంది. సంపద సృష్టించే వారు వృద్ధా ప్యంలో కనీస పెన్షన్ కూడా నోచుకోలేకపోతున్నారు. ఇప్పు డు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణలో కూడా 99,77,165 మంది ఉద్యోగుల నుండి వసూలు చేసిన 10,53,850 కోట్ల రూపాయల పెన్షన్ నిధులను కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయి. ఈ పాలకుల కార్పొరేట్ అనుకూల వైఖరికి వ్యతిరేకంగా వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవనం కొరకు సంఘటిత రంగంలో పనిచేసే ఉద్యోగులతోపాటు అసంఘటిత రంగంలో ఉన్న శ్రామికులందరికీ కాంట్రిబ్యూ షన్ లేని పెన్షన్ ఒక హక్కుగా అందించాలని దేశంలోని కోటాను కోట్ల ప్రజలు పోరాడుతున్నారు. •

# పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కరవు

**డి.జె.మోహన రావు**

ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా అచ్యుతా పురం సెజ్లో ఎసెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి విధుల్లో ఉన్న పధ్నాలుగు మంది చనిపోయారు. అనేకమంది గాయపడ్డారు. ఇవి తక్షణ ప్రభావాలుమాత్రమే. భవిష్యత్తులో ఈ పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర కార్మికుల మీద దీని ప్రభావాలు కనిపించొచ్చు. ప్రమాదాలు జరిగిన వారం పదిరోజులు ప్రజలలో మీడియాలో హంగామా ఉం టుంది. తరువాత షరామామూలే.అలాకాకుండా ప్రమాదాలు ఎదుర్కోడానికి పటిష్టమైన చర్యలు పరిశ్రమ యాజమాన్యం తీసుకోవాలి. సంబంధిత ప్రభుత్వ అధికారులు ఎప్పటిక ప్పుడు తనిఖీలు చేయాలి. మమ అన్న రీతిలో తనిఖీలు చేస్తే ఇటువంటి ప్రమాదాలే సంభవిస్తాయి. ఇదేమి దేశంలో మొదటి ప్రమాదంకాదు. ఇంతకుముందు ఎన్నో జరిగాయి. భోపాల్ గ్యాస్ ఉదంతం జరిగి చాలా రోజులైనా కూడా ఇప్పటికీ అప్పటి కార్మికుల మీద ఆ వాయు ప్రభావం చూపుతుంది. ఇక్కడ కేవలం ప్రభుత్వాలను తప్పు పట్టలేం. ఎందుకంటే ప్రభుత్వాలకు అనేక బాధ్యతలు ఉంటాయి. సంబంధిత అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలదే తప్పు. ప్రమాదాల నుంచి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. ప్రమాదాలు కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపిఉత్పత్తిలో తగ్గుదల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థలపై వినాశకరమైన ప్రభావాలను కలిగి స్తాయి.అధికశబ్దం, వైబ్రేషన్లు, రేడియేషన్లు, విద్యుత్ పరిక రాలు, బాయిలర్ల వద్ద ప్రమాదాలు జరగడానికి అవకాశా లెక్కువ. అధిక శబ్దం కార్మికుల వినికిడిని దెబ్బతీస్తుంది. పనిచేసేవారి కమ్యూనికేషన్‌కు ఆటంకం కలిగించడంతోపాటు హెచ్చరికలను వినడం కష్టతరం చేస్తాయి.చేసే పనిపై ఏకా గ్రతను భంగం కలిగిస్తాయి. కార్మికుల అలసటను పెంచుతా యి. ఒత్తిడి, చిరాకు, నిద్ర రుగ్మతలకు కారణమవుతాయి. పనితీరును తగ్గిస్తాయి. వైబ్రేటింగ్ ఉన్న ఉపరితలంపై పని చేసేటప్పుడు ఈకంపనాలు చేతుల ద్వారా శరీరంలోకి ప్రవే శిస్తుంది. దీర్ఘకాలం గురైతే చేతులకు సంబంధించిన వ్యాధు లు వస్తాయి. శక్తి ఉత్పత్తి, ఔషధాల తయారీ, పరిశోధన వంటి పరిశ్రమలలో అయోనైజింగ్ రేడియేషన్ శరీర కణం లోని డిఎన్ఎలో రసాయన మార్పులను ఉత్పత్తి చేయడం ద్వారా శారీరకణాలపై దాడిచేసి కేన్సర్ రావొచ్చు. అంతర్జా తీయ కార్మిక సంస్థ తాజా అంచనాల ప్రకారం వాతావరణ మార్పు ప్రపంచంలోని అన్నిప్రాంతాల్లోని కార్మికుల భద్రత, ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని తెలిపింది. మొత్తం 340 కోట్ల ప్రపంచ శ్రామిక శక్తిలో 241కోట్ల కార్మి కులు అధిక వేడికి గురవుతున్నారు. 18,970 పని సంబం ధిత మరణాలకు, 20.9 లక్షల మంది ఆయుర్దాయం తగ్గ డానికి 2.62 కోట్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిబారిన పడడానికి అధిక వేడి కారణం. 160 కోట్ల కార్మికులు అతి నీలలోహిత కిరణాల రేడియేషన్‌కు గురై చర్మ కేన్సర్‌తో యేటా 18,960 కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. వాయు కాలుష్యానికి గురవుతున్న కార్మికులలో యేటా 8.60లక్షల మంది చనిపోతున్నారు. పెస్టిసైడ్స్ పరిశ్రమ లలో పనిచేస్తున్న కార్మికులలో యేటా మూడు లక్షల కంటే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. మానసిక ఆరోగ్యం దెబ్బతిని నిరాశ ఆందోళన కారణంగా ప్రతి సంవత్సరం పన్నెండు వందల కోట్ల పనిదినాలు వృధా అవుతున్నాయని తెలిపింది. పరిశ్రమలలో కొన్ని జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉంటాయి. పనిచేసే వారి ఆరోగ్యానికి భద్రతకు, ప్రమాదాలు జరగకుండా నిర్దిష్ట నివారణ చర్యలు తీసుకొనే బాధ్యత వందశాతం యాజమా న్యాలదే. పరిశ్రమలు కేంద్ర, రాష్ట్ర చట్టాలకు ప్రమాణాలకు అనుగుణంగా కార్మికులను, ప్రజలను పర్యావరణాన్ని రక్షిం చడానికి అవసరమైన భద్రతాచర్యలు తీసుకోవాలి.రసాయన ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించడానికి యాజ మాన్యం తగుజాగ్రత్తలు తీసుకోవాలి.ఉత్పాదకప్రక్రియ వ్యర్థా లను శుద్ధిచేసి హానిలేని కారకాలుగా మార్చడం, పారవేయ డం లాంటి సమర్థవంతమైన ఏర్పాట్లుచేయడం ప్రతీపరిశ్రమ విధి.గాలి,వెలుతురు ధారాళంగా వచ్చేటట్లు దుమ్ము, పొగ, బయటకు పోయేటట్లు,గాలిలో అనుకూలమైన తేమ ఉండేట ట్లు చూడాలి. ప్రమాదకరమైన పొగలు, వాయువులు లీకైతే ప్రమాదం జరగకుండా రక్షణవ్యవస్థఉండాలి.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు పనిచేసేవారు సురక్షితంగా తప్పించుకునే మార్గాలను, మంటలను ఆర్పడానికి అవసరమైన పరికరాలు ఉండాలి. అధికఉష్ణోగ్రత తట్టుకునే వస్త్రాలను, కళ్లకు రక్షణ కలిగించేపరికరాలను కార్మికులకు అందించాలి.ప్రతీ పరిశ్రమ వైద్యున్ని నియమించుకోవాలి.కార్మికులకు తగు శిక్షణివ్వాలి. నైపుణ్యంలేని వారిని,పిల్లలను పనిలో పెట్టుకోకూడదు. •

# వరద ముంపులో చిక్కిన జనావాసాలు

**సుంకవల్లి సత్తిరాజు**

కేరళలోని వాయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విల యతాండవానికి సంబంధించిన దృశ్యాలు మన కళ్ల ముందు ఇంకా కదలాడుతూనే ఉన్నాయి. అక్కడ జరిగిన విధ్వంసానికి సంబంధించిన చేదు జ్ఞాపకాలు హృదయాన్ని కదిలిస్తూనే ఉన్నాయి. హృదయ విదారకమైన నాటి విల యానికి సంబంధించిన ఆర్ద్రత అలాగే ఉంది. ఈ లోగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సంభవించిన వరద బీభ త్సం జనహృదయాలను కలచివేస్తున్నది. గత కొద్ది రోజు లుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమైపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసు కున్న వరద పరిస్థితులు అత్యంత భయానకంగా ఉన్నాయి. ఆర్థికంగా చిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయేప్రభుత్వం గత రెండు నెలలుగా తీవ్రంగా కృషిచేస్తున్న సమయంలో ఇలాంటి ప్రకృతి విపత్తు సంభవించడం అత్యంత బాధాకరం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎలాంటి చర్యలు తీసు కోవాలో, సాధారణ పరిస్థితులను తీసుకురావడానికి అధికార యంత్రాంగాన్ని ఎలా పరుగులు పెట్టించాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియని విషయం కాదు. బుడమేరు కట్టలు తెంచుకుని ప్రవ హించడంతో విజయవాడ నగరం అల్లకల్లో లమైపోయింది. దాదాపు మూడు లక్షల మందికిపైగా ప్రజల వరద ముంపులో చిక్కుకుపోయారు.ఆహారం లేక, ఆశ్రయం లేక అలమటిస్తున్నవారు కొందరైతే కనీసం తాగునీరు కూడా లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వరద నీటిలో బిక్కు బిక్కుమని విలపిస్తున్నవారు కొందరు. కేంద్రం కూడా సకా లంలో స్పందించి, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపించింది. ఎవరు ఎంతగా ప్రయత్నించినా ఇంతటి ప్రకృతి బీభత్సం నుండి లక్షలాది మంది ప్రజలను కాపాడడం, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించడం ఒక్కరోజులో సాధ్యమయ్యే పనికాదు. ప్రభుత్వ, ప్రతిపక్షాల పరస్పర రాజకీయ విమర్శ లతో విపత్తుల వలన సంభవించిన నష్టాన్ని పూడ్చలేం. అపత్సమయంలో రాజకీయాలను పక్కన పెట్టి మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ప్రజలు పడుతున్న ఇబ్బందుల ను తొలగించడానికి ప్రయత్నించాలి. పలుప్రాంతాల ప్రజలు మానవత్వంతో స్పందించి, ఆహారాన్ని పంపించడం, సినిమా నటులు, ఇతర రంగాలకు చెందిన ప్రము ఖులు భారీగా విరాళాలను అందించడం, సామాన్య ప్రజలు కూడా తమకు తోచిన విధంగా వరద ముంపు బాధితులకు కష్టకా లంలో అండగా నిలవడం మానవత్వం ఇంకా మిగిలే ఉంద నడానికి సజీవ సాక్ష్యంగా పేర్కొనవచ్చు. చిన్న చినుకులకే చిగురుటాకుల్లా వణికిపోతున్న భారతీయ నగరాలను చూస్తు న్నాం.జనసాంద్రత పెరగడం,నగరీకరణతో కాంక్రీటు కట్టడా లు ఇబ్బడి ముబ్బడిగా నిర్మించడంవలన కొద్దిపాటి వర్షానికే హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై, విశాఖపట్నం



వంటినగరాలు మునిగిపోతున్న సంఘటనలు మనం చూస్తు న్నాం.విజయవాడ నగరం అందుకు మినహాయిపేమీ కాదు. ఈ విషయంలో పరస్పర ఆరోపణలను కట్టిపెట్టి, నగరాల ముంపుకు గురికావడానికి గలకారణాలను విశ్లేషించిపకడ్బందీ చర్యలను చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణలో మాదిరిగా హైడ్రా వంటి యంత్రాంగాన్ని నెలకొల్పి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలి. కబ్జాదారుల ఆగడాలను నిలువరించాలి. చెరువులను ఆక్రమించడం, చెరువుల వద్ద నిర్మాణాలను చేపట్టడం,ఇరుకైన రోడ్లమధ్య భారీ కట్టడాలను నిర్మించి నీటిప్రవాహాల సహజగతిని మార్చడంవలన నగరా లు, పల్లెలు అనే తేడాలేకుండా జనావాసాలు చిన్న వర్షానికే మునిగిపోతున్నాయి. ఇక భారీవర్షాలొస్తే ఆపడం ఎవరితరం కాదన్న విషయం గమనించాలి. ఆంధ్ర, తెలంగాణ ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్య తీవ్రతను గుర్తించి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితు లకు తావులేకుండా పటిష్ట మైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. భారీ వర్షాల వలన ఆంధ్రప్రదేశ్‌లో సుమారు నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇంతకుముందు కురిసిన వర్షాల వలన వరిపొలాలన్నీ నీటమునిగిపోవడంతో రైతులు ఇప్పటికేతీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే రెండుసార్లు వరి నాట్లు వేసి నష్టపోయిన రైతాంగం మూడోసారి ప్రయత్నించి మళ్లీ భారీవర్షాలవలన పంటలన్నీ మునిగిపోయి దిక్కుతోచని స్థితిలోఉన్నారు. కొన్నిమెరక ప్రాంతాల్లో పైర్లుపైకి పచ్చగా ఏపుగా కనిపిస్తున్నా, రోజుల తరబడి వర్షాలు కురవడం, ఎండలు లేకపోవడంతో చీడపీడలు సోకి పంటలు దెబ్బతినే అవకాశం పుష్కలంగా ఉంది. ఈసంవత్సరం కురిసిన భారీ వర్షాల వలన తెలుగురాష్ట్రాల్లో ఆహారదిగుబడులు గణనీ యంగా తగ్గిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రప్రభు త్వం స్పందించి తెలుగురాష్ట్రాల్లో సంభవించిన వరద బీభ త్సాన్ని జాతీయ విపత్తుగా పరిగణించి, ఆర్థికసహాయం అం దించాలి. గతతరాల దార్శనికతలను మూఢత్వంగా భావించి హేళనచేసి, ఆధుని కత్వంపేరుతో ప్రకృతిని పరిహసించిన ఫలితాన్ని నేడుమనం అనుభవిస్తున్నాం. ప్రకృతి సిద్ధమైన జీవనవిధానాన్ని విస్మరించి, కాంక్రీటు కట్టడాల మధ్య మన జీవితాలను మనమే సమాధి చేసు కుంటున్నాం. అడవులు విధ్వంసమైపోతున్నాయి. పంటపొలాలు వివిధరకాల నిర్మా ణాల కారణంగా, వ్యాపార కారణంగా తరిగిపోతున్నాయి. తాగునీటికి,సాగునీటికి ప్రాంతాల మధ్యవిభేధాలు తలెత్తుతు న్నాయి. చినుకుపడితే జనారణ్యాలన్నీ సంద్రంలామారిపోతు న్నాయి.ఇటీవల కురిసిన వర్షాలవలన జరిగిన నష్టంవరదల వలన ప్రజలు పడుతున్న అగచాట్లు కేవలం ప్రకృతిప్రకోపం వలన సంభవించినవిగా మాత్రమే చెప్పడం సత్యదూరం. మానవ వైఫల్యాలే ఈ ఉత్పాతాలకు కారణంగా భావించవ చ్చు. ఇప్పటికే ప్రకృతి విపత్తులకు గల కారణాలపై పలు కమిటీలు సిఫార్సులు చేసాయి. ఇది ఈనాటి సమస్యకాదు. ఎప్పటినుంచో ఇలాంటి సంఘటనల్లో పలువురు మృత్యు వాత పడుతున్న ఉదంతాలను మరువలేం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. పొంగిపొర్లు తున్న వాగులు ఊళ్లకుఊళ్లను కబళిస్తున్నాయి. అధిక వర్షా లకు పొంగిపొర్లుతున్న బుడమేరు వంటి వాగుల విషయం లో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవ త్సరం వీటిపై సమీక్షజరపాలి. నీటి ప్రవాహ ఉధృతి వలన జనావాసాలు ముంపునకు గురికాకుండా చూడాలి. •

# కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న అంతర్గత పోరు

## సీఎం కుర్చీకోసం రేసులోకి పలువురు



**బెంగళూరు, సెప్టెంబరు 8:** స్థలం కేటాయింపు కేసులో గవర్నర్ అనుమతిని సవాల్‌చేస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. కాగా ఇదే అదునుగా భావించి కొందరు కాంగ్రెస్ నేతలు సీఎం కుర్చీపై ఆశపడుతున్నారు. సిద్దరామయ్య తర్వాత సీఎం అయ్యే సీనియారిటీ అవకాశంఎ వరికి ఎక్కువగా ఉందనే విషయంలో ఇద్దరు సీనియర్ మంత్రులు ఎంబి పాటిల్, శివానంద్‌పాటిల్‌మధ్య మాటల యుద్ధం జరిగినట్లుగా సమాచారం. ఇటీవలే మీడియాతో మాట్లాడుతూ ఎంబిపాటిల్ ముఖ్యమంత్రి కావడంలో సీనియారిటీ ప్రధానం కాదు. పార్టీలో నాకంటే సీనియర్లు ఉన్నారు. అయినా ఇపుడు ముఖ్యమంత్రిని మార్చే ప్రశ్నేలేదు. సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారు. ఇపుడు ఆవిషయాల గురించి మాట్లాడటం అప్రస్తుతం. తనకు సీఎం కావాలనే కోరికలేదని శివానంద్‌పాటిల్ గతంలో అన్నారు. సీఎం అభ్యర్థిగా ఎంబి పాటిల్ ఉంటే మద్దతు ఇస్తారా అని మీడియా శివానంద్‌ను ప్రశ్నించడంతో పార్టీలో ఆయనకంటే సీనియర్లు చాలామంది ఉన్నారని, ఎంబి మరికొంతకాలం వేచి ఉండాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే పరిపాలనా సంస్కరణల కమిషన్ ఛైర్‌ఫర్సన్ ఆరవిదేశ్‌పాండే సీఎం కావాలనే తన కోరికను ఇటీవలే ప్రకటించారు. ఆయన వ్యాఖ్యలపై సీఎం స్పందిస్తూ ఎవరు సీఎం అవుతారో ఎమ్మెల్యేలు, హైకమాండ్ నిర్ణయిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత కలహాలను బిజెపి ఎత్తిచూపుతోంది. సీఎం స్థానం దక్కించుకోవడానికి కాంగ్రెస్‌లో అంతర్గతపోరు మొదలైందని, రాబోయే రోజుల్లో అది మరింత ముదురుతుందని వెల్లడించింది. కానీ పైకి మాత్రం సిద్ధరామయ్య వెంటే తాము ఉన్నామంటూ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని బిజెపి ఎంపి జగదీశ్‌శెట్టర్‌మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ కూడా సీఎం పదవికోసం అంతర్గత ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మైసూరు నగరాభివృద్ధి సంస్థ ముడా స్థలాలపంపిణీలో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణకు హాజరుకావాలంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ తాఖీదులు జారీచేసిన సంగతి తెలిసిందే. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వ తమ్మకు వారసత్వంగా వచ్చిన భూములను ముడా స్వాధీనం చేసుకుని మరొకచోట స్థలాలు మంజూరు చేసింది. స్వాధీనం చేసుకున్న భూములకంటే మంజూరు చేసిన స్థలాల విలువ ఎక్కువగా ఉందనేది విమర్శలు. ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ఒక ఆర్టీఐ కార్యకర్త జూన్ 26న గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్‌కు ఫిర్యాదుచేసారు. ఆ తర్వాత ఆరాష్ట్ర సీఎంస్ ఈఫిర్యాదుకు వివరణ ఇస్తూ గవర్నర్‌కు నివేదికిచ్చారు. వాటి ఆధారంగా ఆయన సీఎంకు తాఖీదులు ఇచ్చారు. వీటిని సవాల్ చేస్తూ సిద్ధరామ్య హైకోర్టును ఆశ్రయించారు.

# బ్రిక్స్ సదస్సు కోసం రష్యాకు అజిత్ దోవల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే ప్రయత్నాల్లో భారత్ ఓ అడుగు ముందుకువేసింది. ఇందులోభాగంగానే మనర జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యాకు వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ పర్యటనలో ఆయన బ్రిక్స్ జాతీయభద్రతా దారుల సదస్సులో పాల్గొంటారు. అదే సమయంలో రష్యా చైనా కీలక అధికారులతో ఆయన భేటీ అవుతారు. గతనెల రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోప్రధానిమోడీ టెలిఫోన్ సంభాషణ సమయంలో డోవల్ పర్యటన అంశం ప్రస్తావనకు వచ్చింది. బ్రిక్స్ ఎన్ఎస్ఎల సదస్సు సమయంలో ఉక్రెయిన్ శాంతికోసం ఆలోచనలను ఆయన పంచుకుంటారని వెల్లడించినట్లు సమాచారం. ఈ ఏడాది ఆగస్టులో మోడీ ఉక్రెయిన్‌ను సందర్శించారు. ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చల్లో మాట్లాడుతూ చర్చలు, దౌత్యమే యుద్ధానికి పరిష్కార మార్గాలని సూచించారు. తన వ్యక్తిగత హోదాలో ఒక మిత్రుడిలా ఉక్రెయిన్ శాంతికోసం రష్యాతో మధ్యవర్తిత్వం చేస్తానని ఆఫర్ ఇచ్చారు. ఈ యుద్ధంలో భారత్ ఎంతమాత్రం తటస్థంగా లేదని, కేవలం శాంతిపక్షమే వహిస్తుందని అన్నారు. మరోవైపు ఈ యుద్ధం లోచైనా భారత్ బ్రెజిల్ మాత్రమే శాంతిచర్చలకు సాయం చేయగలవని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించిన మాట ఈ సందర్భంగా గమనార్హం. తాజాగా ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. అనంతరం మాట్లాడుతూ శాంతిలో చైనా భారత్ కీలకపాత్ర పోషించగలవని అన్నారు.

# టిఎంసిలో అవినీతి, అస్మదీయులకు అడ్డూ అదుపూ లేదు

## ఎంపి పదవికి రాజీనామా చేసిన జవహర్ సిర్కార్




**కోల్‌కత్తా, సెప్టెంబరు 8:** కోల్‌కత్తాలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో రెసిడెంట్ డాక్టర్‌పై హత్యాచారం ఘటనతో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న తృణ మూల్‌కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపి జవహర్ సిర్కార్ పదవికి రాజీనామా చేసారు. ఈ సందర్భంగా రాసి న లేఖలో అధినేత్రి మమతా బెనర్జీ తీరును తీవ్రంగా విమర్శించారు. ఆర్జీకర్ ఘటనకు నిరసనగా తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మమతాకు రాసిన లేఖలో పార్టీలో అస్మదీయులు, అవినీతిపరులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అవినీతిపై ప్రభుత్వానికి ఆందోళన లేకపోవడం ఒక వర్గం నాయకులు మిగిలినవారిని అణగదొక్కడం వంటి చర్యలతో నాకున్న భ్రమలు తొలగిపోయాయి. అవినీతి అధికారులు అందలం ఎక్కడం వంటి విషయాలను నేను ఎంతమాత్రం అంగీకరించలేనని అన్నారు. నేను పార్టీలో ఉన్న ఇన్నేళ్లలో ఈ స్థాయి లో ఆందోళన, ప్రభుత్వ విశ్వాసరాహిత్యాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ఆర్జీకర్ ఆసుపత్రిలోని భయకంర ఘటన తర్వాత ఓపిగ్గా నెలరోజులపాటు ఎదురు చూసానని, మీరు పాతశైలిలో నేరుగా రంగంలోకి దిగి జూనియర్ డాక్టర్ల సమస్యపై స్పందిస్తారని ఆశించానన్నారు. కానీ అది జరగలేదు. ప్రభుత్వం ఇపుడు చాలా ఆలశ్యంగా అరకొర చర్యలు తీసుకుంది. పార్లమెంట్‌లో బెంగాల్ సమస్యలు ప్రస్తావించేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇక ఎంపికగా కొనసాగలేనని అవినీతి, మతతత్వం, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల్లో నియంతృత్వంపై పోరాడటంలో ఏమాత్రం రాజీలేదని అన్నారు. ఆర్జీకర్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్ అవినీతి విషయంలో ప్రభుత్వంపై విపరీతమైన విమర్శలు వచ్చాయని, ఇప్పటికే ఆతడిని ఈడీ, సిబిఐ విచారిస్తున్నాయని, ఆతడి ఆస్తులపై దాడులునిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఆతడికి సుప్రీంకోర్టులోకూడా ఊరట లభించలేదని, రెసిడెంట్ డాక్టర్ హత్యా చారం ఘటన జరిగినప్రదేశంలో మరమ్మతులకు ఆదేశాలు జారీచేసింది కూడా ఆతడేనని తేలింది. ఆతడికి మరో కళాశాలలో పోస్టింగ్ ఇవ్వడంతో మమత సర్కారుపై తీవ్ర విమర్శలు వచ్చాయి.



# దళపతి విజయ్‌పార్టీకి ఇసి గుర్తింపు

**చెన్నై, సెప్టెంబరు 8:** ప్రముఖ తమిళ చలనచిత్ర కథానాయకుడు దళపతి విజయ్ స్థాపించిన పార్టీ తమిళగ వెంట్రి కళగంకు ఎన్నికల కమిషన్‌నుంచి అధికారిక గుర్తింపు లభించింది. పోల్ ప్యానెల్‌కు చేసిన అభ్యర్థనకు ఏడునెలల తర్వాత ఆమోదం లభించింది. గతనెల చెన్నైశివారు పనైయూర్‌లోని ఆపార్టీప్రధాన కార్యాలయంలో విజయ్ జెండాను ఆవిష్కరించారు. జెండాలో పైన, కిందభాగంలో ఎరుపు, మధ్యలో పసుపురంగులున్నాయి. మధ్యలో ఎరుపు రంగు వృత్తాకారం లోపల శిరీష పుష్పం, చుట్టూ 28 నక్షత్రాలు ఉన్నాయి. వాటిలో ఐదు నీలం, మిగిలినవి పచ్చరంగులో ఉన్నాయి. శిరీష పుష్పానికి రెండువైపులా ఘీంకరించే ఏనుగు రూపాలున్నాయి. విజయ్ మాట్లాడుతూ ఇప్పటివకూ మనకోసం మనం శ్రమించాం. ఇకపై తమిళనాడు, తమిళుల ఉన్నతికోసం సమిష్టిగా కృషిచేద్దాంఅని అన్నారు. 2026లో జరిగే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని విజయ్ వెల్లడించారు.


# భారత్ అమెరికా సంబంధాల బలోపేతానికి కృషిచేస్తా

## డల్లాస్‌లో రాహుల్‌కు సాదర స్వాగతం



**న్యూయార్క్, సెప్టెంబరు 8:** భారత్‌అమెరికా సంబంధాలు మరింత బలపడేందుకు కృషిచేస్తానని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అమెరికా పర్యటన ఆదివారంఉంచి ప్రారంబించారు. తన సామాజిక వెబ్‌సైట్ ఎక్స్‌లో స్పందిస్తూ ప్రవాస భారతీయులు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులనుంచి డల్లాస్‌లో లభించిన ఆత్మీయ స్వాగతానికి సంతోషిస్తున్నాను. అర్థవంతమైన చర్చల్లో పాల్గొనడానికి ఎంతో ఆతృతగా ఉన్నానని ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేసేందుకు ఈపర్యటనలో కృషిచేస్తానని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన అమెరికా పర్యటన చేయడం ఇదే తొలిసారి. సెప్టెంబరు 8న డల్లాస్‌లోను, 9-10 తేదీల్లో వాషింగ్టన్ డీసిలోను ఈ పర్యటన ఉంది. ఈ సారి పర్యటనలో విద్యావేత్తలు, జర్నలిస్టులు, థింక్‌ట్యాంక్ ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు వ్యాపారవేత్తలతో భేటీ కానున్నారు. ఇక యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఆయన విద్యార్థులు, విద్యావేత్తలనుద్దేశించి ప్రసంగించే అవకాశం ఉంది. ఈ పర్యటనపై గతంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నేత శ్యామ్‌పిట్రోడా మాట్లాడుతూ రాహుల్ పర్యటన అధికారికంగా కాదని, వ్యక్తిగత హోదాలో చేపట్టిందన్నారు. ఆయన క్యాపిటల్ హిల్స్‌లో పలువురు వ్యక్తులను కలుసుకునే అవకాశం ఉందన్నారు. రాహుల్ ప్రతిపక్ష నేతగా ఎన్నికైన నాటినుంచి ఆయన్ను ఆహ్వానిస్తూ పలు దేశాల దౌత్యవేత్తలు ప్రవాస భారతీయుల నుంచి విజ్ఞప్తులు వెల్లువెత్తా యని పెట్రోడా అన్నారు. తాజా పర్యటనలో రాహుల్‌గాంధీ నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే విలేకరుల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

# భారత్‌లో బయటపడిన మంకీపాక్స్ తొలికేసు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ప్రాణాంతక మంకీ పాక్స్ వ్యాప్తి పలుదేశాలను కలవరపెడుతున్నవేళ భారత్‌లోనూ ఈకేసు నమోదయింది. వ్యాధి తీవ్ర అధికంగా ఉన్న దేశంనుంచి వచ్చిన ఓ యువకుడిలో ఎంపాక్స్ లక్షణాలు గుర్తించినట్లుకేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. వెంటనే ఆతడిని ఐసొలేషన్‌లో ఉంచామని ప్రస్తుతం ఆతడి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిపింది. రోగినుంచి నమూనా సేకరించి ఎంపాక్స్ నిర్ధారణకోసం పంపించామని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని అదేసమయంలో వ్యాధి సంక్రమణ మూలాలను గుర్తించేందుకు కాంటాక్ట్‌ట్రేసింగ్ కొనసాగు తున్నదని ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, ఇటువంటికేసులు వెలుగు చూసిన సందర్భంలో వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు తెలిపింది. మరో ప్రాణాంతక కెంపాక్స్ వ్యాప్తి ఆఫ్రికాదేశాల్లో ఆందోళన కరరీతిలో ఉన్నట్లు నివేదికలు చెపుతున్నాయి. ఇప్పటికే 18 వేల అనుమానిత కేసులు 926 మరణాలు సంభవించాయి. కొత్తరకం కేసులు ఇప్పటివరకూ 258 నమోద య్యాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించింది. ఆఫ్రికాలోని బురుండి, రువాండా, కెన్యా, ఉగాండాతోపాటు స్వీడన్ థాయిలాండ్ దేశాల్లోను ఈకేసులు వెలుగు చూసాయి. భారత్‌లోనూ ఈ ఏడాది మార్చి తర్వాత ఈకేసులు నమోదు కాలేదు.

# ఓ ఆర్మీ జనరల్ చేసిన ‘టీ’ తప్పునకు దేశమంతా మూల్యం

## పాక్ విదేశాంగ మంత్రి ఇసాక్ దార్ వెల్లడి



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 8:** అఫ్గానిస్థాన్‌లో తాలిబన్ల రాజ్యం ఏర్పడగానే అక్కడికి వెళ్లి టీ తాగిన పాక్ ఆర్మీకి చెందిన ఓ జనరల్ చేసిన తప్పునకు ఇప్పుడు దేశం మొత్తం మూల్యం చెల్లింస్తోందట. ఈ విషయాన్ని పాకిస్థాన్ విదేశాంగమంత్రి ఇసాక్ దార్ శనివారం లండన్ హైకమిషన్ కార్యాలయంలో వెల్లడించారు. అమెరికా మద్దతుతో ఉన్న ఘని ప్రభుత్వాన్ని కూల్చేందుకు తాలిబన్లకు మద్దతుగా కొందరు మిలిటెంట్లను విడుదల చేశారన్నారు. వారే ఇప్పుడు బలోచిస్థాన్‌లో ఉగ్రవాదానికి మాస్టర్ మైండ్లుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. ‘ఆ కప్పు టీకి దేశం మొత్తం మూల్యం చెల్లిస్తోంది’ అని డాన్ పత్రిక రాసిన వ్యాసాన్ని ఉటంకించారు. గత కొన్ని రోజుల్లో జరిగిన దాడుల్లో పాక్‌లోని వివిధ ప్రావిన్స్‌ల్లో మొత్తం 14 మంది సైనికులు సహా 50 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో దార్ ఈ వ్యాఖ్యలు చేశారు. హమీద్ కాబూల్ పర్యటనకు నాటి ప్రధాని అనుమతి ఇచ్చారా అన్న ప్రశ్నపై స్పందిస్తూ ‘ఇమ్రాన్ ఖాన్ అనుమతి లేకుండా ఆయన అక్కడకు వెళ్లారని నమ్మడం చాలా కష్టం. ప్రధాని అనుమతి లేకుండా ఇలాంటివి జరగవు. సెక్యూరిటీ విభాగాలతో కలిసి మే ఈ అంశంపై పనిచేయాలి’ అని పేర్కొన్నారు.

2021లో పాక్ ఐఎస్ఐ చీఫ్ ఫయాజ్ హమీద్ కాబూల్ సందర్శించారు. ఆ సందర్భంగా తాలిబన్ల ఆతిథ్యం స్వీకరిస్తూ ఓ టీ కప్పుతో దిగిన ఫొటో సంచలనంగా మారింది. తాజాగా అతడిని విమర్శిస్తూ దార్ వ్యాఖ్యలు చేశారు. ఓ కేసులో ఇటీవలే పాక్ సైన్యం ఫయాజ్ హమీద్‌ను అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయనపై కోర్టు మార్షల్ జరుగుతోంది. బలోచిస్థాన్ వేర్పాటువాదం పాకిస్థాన్‌లో తారస్థాయికి చేరింది. గత మూడేళ్లలో తెహ్రీక్ ఈ తాలిబన్, బలోచ్ మిలిటెంట్ సంస్థలు తీవ్రస్థాయిలో దాడులు నిర్వహిస్తున్నాయి. వీటి దెబ్బకు దాదాపు 60 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన చైనా-పాక్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్టు భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడింది.

# భారత్‌లో చేరేందుకు ముందడుగేయాలి

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ వాసులకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపు



**శ్రీనగర్, సెప్టెంబరు 8:** జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రామ్‌బన్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన బిజెపి ప్రచారంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె) విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పిఒకె వాసులు భారత్‌లో కలిసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ మాదిరి తాము వారికి విదేశీయుల్లా కాకుండా సొంతమనుషుల్లా పరిగణిస్తున్నామని తెలిపారు. ‘జమ్మూకాశ్మీర్‌లో బిజెపికి మద్దతు ఇస్తే.. స్థానికంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం. మాకు పాకిస్థాన్‌తో కలిసి ఉండటం ఇష్టం లేదు. భారత్‌కు వెళ్తామని పిఒకెలోని ప్రజలు చెప్పేంత అభివృద్ధి చేస్తాం. పిఒకెను పాక్ ఓ విదేశీ భూభాగంగా పరిగణిస్తోంది. దాయాది దేశంలోని అదనపు సొలిసిటర్ జనరల్ కూడా ఇదే విషయాన్ని ఇటీవల ఓ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అక్కడి ప్రజలను పాకిస్థాన్ విదే శీయులుగా చూస్తోంది. కానీ, భారత్ అలా కాదు. సొంత మనుషుల్లా భావిస్తోంది. మాతో వచ్చి చేరండి’ అని రాజ్‌నాథ్‌సింగ్ ప్రసంగించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్- నేషనల్ కాన్ఫ రెన్స్ పొత్తుపై కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. బిజెపి ఉన్నంత జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ అసాధ్యమని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో భద్రత పరిస్థితిలో మంచి మార్పు వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా.. జమ్మూ కాశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) పోలింగ్ నిర్వహించనున్నారు. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.



# హుడా కుటుంబాన్ని ఎప్పటికీ ప్రజలు క్షమించరు

## హర్యానా ప్రచారంలో బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ ధ్వజం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** బిజెపి నాయకుడు, మాజీ ఎంపి బ్రిజ్‌భూషణ్ హరియాణా మాజీ సీఎంపై విమర్శలతో ధ్వజమెత్తారు. మాజీ సీఎం భూపీందర్‌సింగ్ హుడా, ఆయన కుటుంబసభ్యులను పాండవులతో పోల్చారు. మహాభారత సమయంలో ద్రౌపదిని పెట్టిన జూదమాడి పాండవులు ఓడిపోయారు. దానివల్ల ఆమె పరాభవం పొందింది. అందుకు పాండవులను దేశం ఇప్పటికీ క్షమించలేదు. అలాగే మన అక్కచెల్లెళ్ల ఆడపడుచుల పరువుకు భంగం కలిగించిన హుడా కుటుంబాన్ని కూడా ప్రజలు క్షమించరు. ఈ విషయంలో వారిని ఎప్పుడూ దోషులుగానే చూస్తారని అన్నారు. రెజ్లర్లు వినేశ్‌ఫొగట్, భజరంగ్ పూనియా కాంగ్రెస్‌లో చేరిన విష యంపై ఆయన మాట్లాడుతూ రెజ్లర్లు తనపై చేసిన ఆరోపణలు, నిరసనలు అన్నీ కాంగ్రెస్ కుట్రలో భాగమేనని ఇపుడు రుజువవుతోందని అన్నారు. ఈ విషయంలో భూపీందర్‌సింగ్ కూడా కీలకపాత్ర పోషించారని విమర్శించారు. బ్రిజ్ భూషణ్‌పై రెజ్లర్లు ఆరోపణ చేయడం ఫలితంగా ఆయనపై కేసులు నమోదుకావడం, కోర్టులో కూడా బ్రిజ్ భూషణ్‌కు చుక్కెదురు కావడం వంటివి జరిగాయి. ఇదిలా ఉంటే ఆదివారంనుంచి కాంగ్రెస్ తరపున వినేశ్ ఎన్నికల్లో ప్రచారం ప్రారంభించారు. జులానా స్థానం నుంచి ఆమె పోటీలో ఉన్నారు. తాను రెజ్లింగ్‌లో ఏది గెలిచినా అది ప్రజల వల్లనేనని అలాగే ఎన్నికల్లోనూ విజయం సాధిస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మమ్మల్ని అక్కడ కూర్చునేలా బిజెపిచేసింది. నా ప్రతి అడుగులో నా సొంతప్రజలే నాతో ఉన్నారని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నానని, ఇకపై నేను చేసే ప్రతియుద్ధంలో విజయం సాధిస్తానని వినేశ్ వెల్లడించింది.

# నేను అధికారంలోకి వస్తే..వారంతా జైలుకే

## అమెరికా మాజీ ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ఎన్నికల సమయంలో అవినీతికి పాల్పడే వారిని ఉద్దేశిస్తూ ఈ పోస్టు చేశారు. తాను అధికార పీఠమెక్కాక అవినీతిపరులందరిని జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. తమ ప్రభుత్వం వారికి కఠిన శిక్ష అమలు చేస్తుందని పేర్కొన్నారు. ‘దయచేసి జాగ్రత్త వహించండి. అధ్యక్ష ఎన్నికల్లో నేను గెలిస్తే.. చట్ట వ్యతిరేక కార్యకాలాపాలు, ఓటింగ్‌లో అనైతిక చర్యలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు. న్యాయవాదులు, రాజకీయ నా యకులు, దాతలు, అక్రమ ఓటర్లు, అధికారులు అందరికీ అదే వర్తిస్తుంది. పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుంది. ఓటింగ్‌లో అవినీతికి పాల్పడినట్లు తేలితే.. మునుపెన్నడూ చూడని విధంగా చర్యలు ఉంటాయి. దీర్ఘకాల జైలు శిక్షలు ఉంటాయి. తద్వారా న్యాయ దుర్వినియోగం మళ్లీ జరగదు’ అని ట్రంప్ హెచ్చరించారు. గత అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమిని చవి చూశారు. నాడు ఎన్నికల వేళ అవినీతి జరిగిందంటూ ఆయన ఆరోపించారు. కానీ, దాన్ని రుజువు చేసేందుకు సరైన ఆధారాలు లేకపోవడంతో అవి ఆరోపణలుగా మిగిలిపోయాయి. దీంతో ఓటింగ్ వేళ మరో సారి అవినీతి జరగకుండా ఉండాలనే ఆయన ఈ పోస్టు పెట్టినట్లు తెలుస్తోంది. అవినీతి జరిగితే అధికారం చేపట్టగానే వారిపై చర్యలు తీసుకుంటానని పరోక్షంగా హెచ్చరిస్తున్నారు. కాగా త్వరలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రేసు నుంచి అధ్యక్షుడు జో బైడెన్ తప్పుకోగా ఉపా ధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారంలో దూసు కెళుతున్నారు. మరోవైపు ట్రంప్ అధికారం చేజిక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అధ్యక్ష అభ్యర్థులుగా ఖరారైన వీరిద్దరూ తొలి డిబేట్‌లో పాల్గొననున్నారు. ఈ డిబేట్‌పై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# రైలు కప్లింగ్ బ్రేక్‌తో రెండుగా విడిపోయిన మగధ్ ఎక్స్‌ప్రెస్

**పాట్నా, సెప్టెంబరు 8:** రైలు బోగీల మధ్య ఉంటే కప్లింగ్ బ్రేక్ అయ్యింది. దీంతో ఆ రైలు రెండుగా విడిపోయింది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు భయాందోళన చెందారు. బీహార్‌లోని బక్సర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. న్యూఢిల్లీ నుంచి ఇస్లాంపూర్‌కు వెళుతున్న మగద్ ఎక్స్‌ప్రెస్ కప్లింగ్ తెగిపోయింది. దీంతో ట్వినిగంజ్, రఘునాథ్‌పూర్ రైల్వే స్టేషన్ల మధ్య ఆ రైలు రెండుగా విడిపోయింది. ఆదివారం ఉదయం 11.08 గంటల సమయంలో ఈ సంఘటన జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు. ‘రైలు ట్వినిగంజ్ స్టేషన్ దాటినప్పుడు ఈ సంఘటన జరిగింది. రైలు ఇంజన్ నుంచి 13, 14వ కంపార్ట్‌మెంట్లు అయిన ఎస్-7, ఎస్-6 కోచ్‌ల మధ్య కప్లింగ్ బ్రేక్ అయింది. ఆ రైలు రెండుగా విడిపోయింది’ అని ఈస్ట్ సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సిపిఆర్ఒ) సరస్వతి చంద్ర వెల్లడించారు. కాగా, రెస్క్యూ టీమ్, సాంకేతిక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయని రైల్వే అధికారులు తెలిపారు. సమస్యను సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. రైలు కప్లింగ్ బ్రేక్‌పై దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఈ సంఘటన వల్ల డౌన్‌లైన్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు వివరించారు.

# హసీనాను రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం

## బంగ్లాదేశ్ చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం



**ఢాకా, సెప్టెంబరు 8:** బంగ్లాదేశ్‌లో ఇటీవల రిజర్వేషన్ల వ్యతిరేక నిరసనల్లో పెద్ద ఎత్తున హింస చెలరేగిన విషయం తెలిసిందే. వందలమంది మృతిచెందారు. ఈ క్రమంలోనే మాజీ ప్రధాని షేక్ హసీనా తదితరులపై హత్యకేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. సామూహిక హత్యల ఆరోపణలపై విచారించేందుకుగాను ఆమెను స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ కొత్త చీఫ్‌ప్రాసిక్యూటర్ ఎండి తాజుల్ ఇస్లాం తెలిపారు. సామూహిక హత్యలు ఇతర నేరాలకు సంబంధించి షేక్ హసీనా సహా పరారీలో ఉన్న నిందితులందరిపైనా అరెస్టు వారంట్లు జారీచేసేందుకు ఐసిటికి దరఖాస్తుచేస్తామని ఢాకాలో తాజుల్ ఇస్లాం తెలిపారు. నిందితుల అప్పగింత ఒప్పందం కింద హసీనాను భారత్‌నుంచి బంగ్లాదేశ్‌కు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులకువ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆధారాలు సేకరించాల్సి ఉందని ఇది సవాలుతో కూడుకున్న పని అని చెప్పారు. తాత్కాలిక ప్రభుత్వ ఆరోగ్యసలహాదారు నూర్జహాన్ బేగం తెలిపిన వివరాలప్రకారం హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్‌ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో వెయ్యిమందికి పైగా మరణించారని అన్నారు. జులై 15 నుంచి ఆగస్టు ఐదువరకూ జరిగిన మారణ హోమం ఇతరనేరాల ఆరోపణలపై హసీనా మరో తొమ్మిది మందిపైఐసిటి గతనెలలో దర్యాప్తు ప్రారంభించింది. ఐసిటిని పునర్ వ్యవస్థీకరిస్తున్నారు.

# 17లోగా గల్ఫ్ సంక్షేమ బోర్డు

## సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన గల్ఫ్ కార్మిక ప్రాంత ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** గల్ఫ్ వలసకార్మికుల సంక్షేమం కోసం సెప్టెంబర్ 17లోగా ప్రభుత్వం ఒక విధానం ప్రకటిస్తుందని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం గల్ఫ్ ప్రాంత ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి సలహాదారుని కలిశారు. గల్ఫ్‌కార్మికుల సంక్షేమం కోసం బోర్డును ఎన్నారై పాలసిని ప్రకటించాలని కోరారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేచుపల్లి భూపతిరెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జీ వినయ్‌కుమార్‌రెడ్డి, టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడార్ బిఎం వినోద్ కుమార్ మంద భీంరెడ్డి చెన్నమనేని శ్రీనివాసరావులతో వేం నరేందర్‌రెడ్డి సమావేశమైనారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ ప్రాంతం లోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# ఒవైసికి భయపడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పాతనగరంలోని



చెరువులో అక్రమ కట్టడాలను నిర్మించి కళాశాలను నిర్వహిస్తున్న ఒవైసి బ్రదర్స్ భవనాలను ఎప్పుడు కూల్చివేస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యుడు టి.రాజాసింగ్ ప్రశ్నించారు. కూల్చివేస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హీరో అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. చెరువులు, కుంటలు, నాలాలల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలను కూల్చివేస్తున్న నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హైడ్రా కూల్చివేతలను నిలిపివేసింది. వానలు తగ్గుముఖం పడటంతో ఆదివారం మరోసారి హైడ్రా 30 టీమ్‌లతో ఐదుచోట్ల కూల్చివేతలు చేపట్టింది. ఈ నేపథ్యంలో గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యుడు టి.రాజాసింగ్ స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఒవైసి బ్రదర్స్ నిర్మించిన ఫాతిమా కళాశాల భవనాన్ని ఎప్పుడు కూలుస్తారో చెప్పా లంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఆదేశాలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. లేదా ఊరుకుంటారా అని అన్నారు. కూల్చివేస్తే హైడ్రా హీరో అవుతారు. లేదా వాటిని వదిలేస్తే మాత్రం హైడ్రా మిషన్ విఫలం చెందినట్లేనని రాజాసింగ్ అన్నారు.

# బాలికపై పలుమార్లు ముగ్గురు యువకుల అత్యాచారం

## నిందితులపై పోక్సో కేసు నమోదు, రిమాండ్‌కి తరలించిన పోలీసులు

**దుబ్బాక, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దుబ్బాక మండలంలోని ఒక గ్రామానికి చెందిన 9వ తరగతి చదివే మైనర్ బాలికపై ముగ్గురు యువకులు మాయ మాటలు చెప్పి, వేరు వేరు సమయాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడగా, మైనర్ బాలిక గర్భం దాల్చడంతో ముగ్గిరి యువకులపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించిన సంఘటన దుబ్బాక మండల పరిధిలో చోటుచేసుకుంది. ఆదివారం సిద్దిపేట ఏసిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఏసిపి జి.మధు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 9వ తరగతి చదివే మైనర్ బాలిక ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో తల్లి బాలికను సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లింది. వైద్యపరీక్షలు చేయగా బాలిక గర్భం దాల్చిందని వైద్యులు తెలిపారు. వెంటనే వైద్యులు సిద్దిపేట భరోసా కేంద్రానికి సమాచారం అందించగా భరోసా కేంద్రానికి చెందిన అధికారులు గర్భవతి అయిన బాలికను విచారించగా బాలిక తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలానికి చెందిన ఒక యువకుడు, అక్బర్‌పేట భూంపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువకులు గత మార్చి, ఏప్రిల్ నెల నుండి బాలిక తల్లి లేని సమయంలో వివిధ సమయాల్లో ఇంటికి వచ్చి బాలికకు మాయ మాటలు చెప్పి లోబర్చుకొని పలు మార్లు అత్యాచారం చేయడంతోనే బాలిక గర్భం దాల్చిందని తెలిపారు. దీంతో బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు యువకులనపై ఫోక్సో కేసు నమోదు చేసి నింధితులను రిమాండ్‌కి తరలించడం జరిగిందని తెలిపారు. ఎవరైన బాలికలపై, మహిళపై అఘాయిత్యాలకు, ఆకృత్యాలకు, వేధింపులకు పాల్పడితే చట్టపరమై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో దుబ్బాక సిఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోనే బిసిలకు గుర్తింపు

## మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీలకి కాంగ్రెస్ పార్టీ అధ్వ ర్యంలోనే తగిన గుర్తింపు ఉంటుందని మాజీ పీఆర్‌టీయూ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వి మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం వెనుకబడిన తరగతులకి లభించిన గౌరవం అని భట్టాపురం మోహన్ రెడ్డి అన్నారు. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ నియామకం జరిగిన తరువాత ఆయనను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ టీఎస్ మాజీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డితో కలిసి సన్మానించారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకునిగా ప్రస్థానం ప్రారంభించి నేడు టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలను సమన్వయం చేస్తూ పెండింగ్‌లో ఉన్న డీఏలతోపాటు వేతన సవరణ త్వరితగతిన జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన సహకారం అందిస్తూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పటికప్పుడు సహకరించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను మాజీ ఎమ్మెల్సీ బి మోహన్ రెడ్డి కోరారు.

# బిసిల రిజర్వేషన్‌లను 20 శాతం నుంచి 24కు పెంచాలి

## రాహుల్‌గాంధీకి లేఖ రాసిన ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని 20 నుంచి 42కు పెంచాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అధిష్టాన వర్గాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఆయన లేఖ రాయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాహుల్‌గాంధీ బిసిల గురించి అనుకూలంగా మాట్లాడుతున్నారని, కాని ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల రిజర్వేషన్‌ల గురించి మాట్లాడటం లేదని, రాహుల్ గాంధీ వాగ్ధానాలను అమలు చేయడం లేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతం సిలీంగ్ అని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలు లేదని హెచ్చరించారు. అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్‌లు కల్పించి, 50 శాతం సిలీంగ్‌పై పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేసిందని, కాని 50 శాతం జనాభా ఉన్న బిసిలకు రాజ్యాంగ సవరణ చేయరా, దేశంలో ఇదేమి న్యాయమని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని 20 శాతం నుంచి 42 శాతంకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్‌లను బిసిలు ముట్టడించాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోలీసు పహారాలో గణేశ నవరాత్రుల వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గణేశ ఉత్సవాలు శనివారం ఘనంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా మండపాల వద్ద భారీ పోలీసు పహారా కొనసాగుతోంది. జంటనగరాలు, శివార్లలోనే మండ పాలు ఎక్కువగా ఉండడంతో బందోబస్తు ఈ ప్రాం తంలోనే అధికంగా ఉండడం గమనార్హం. మరోవైపు వినా యకచవితి ఉత్సవాలు మొదలై సోమవారానికి నాటికి మూడు రోజులు కానుండడంతో నిమజ్జనానికి ట్యాంక్ బండ్‌లోని నెక్లెస్‌రోడ్ సహా రాష్ట్రంలోని చెరువులు, కుంటల వద్ద పోలీసు, పౌర అధికారులు ఏర్పాట్లు చేయసాగారు.

తెలంగాణలో బోనాలు, బతుకమ్మ వేడుకల తరువాత ముఖ్యమైన పండగల్లో ఒకటిగా పేరొందిన వినాయక చవితి వేడుకలు ఈసారి మరింత శోభాయమానంగా సాగుతోంది. 11 రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పోలీసు యంతాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఉగ్రవాదులతో పాటు సంఘ విద్రోహకుల నుంచి ముప్పు వుందని నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు అన్ని మండపాల వద్ద పోలీసు పహారా ఏర్పాటు చే శారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేలకుపైగా విగ్రహాలు ప్రతిష్టించినట్లు పోలీసులకు సమాచారం అందింది. అన్ని మండపాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం తో పాటు వీటిని సమీపంలోని పోలీసు స్టేషన్లకు, కమాండ్ కంట్రోల్ కేంద్రాలకు అనుసంధానం అయ్యేలా చూశారు. ప్రతీ మండపం వద్ద పోలీసులతో పాటు నిర్వాహ కుల తరపున కొందరు వాలింటర్లు 24 గంటల పాటు పహారా వుండేలా చూడసాగారు. దేశంలోని ముఖ్యమైన గణపతి మండపాల్లో ఒకటైన ఖైరతాబాద్ వినాయకుడి వద్ద ధూంధాంగా పూజలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాడు ఖైరతాబాద్ గణేషుడికి సిఎం రేవంత్ రెడ్డి మొదటి పూజలు చేయగా ఆయనతో పాటు పలువురు ప్ర ముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ

## నేటి నుంచి నిమజ్జనం మొదలు

బందోబస్తు ఏర్పాటు చేశారు. గణేశ వేడుకలను పురస్కరించుకుని చేబట్టిన భద్రతను ఉన్నతాధికారులు నిరంతరం స మీక్షిస్తున్నారు. జంట నగరాలలోని అన్ని ప్రాంతాలలో పోలీసు పహారా ఏర్పాటు చేశారు. సున్నిత, అతి సున్నిత ప్రాంతాలున్న పాతబస్తీలో మరింత మంది పోలీసు లను మొహరించారు. పాతబస్తీపై పోలీసులు నిరంతరం నిఘా వుంచారు. జంట నగరాలలోని అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వీటిని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనసంధానించారు. ఇక్కడి నుంచి అధికారులు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. కాగా గణేష్ విగ్రహాల నిమజ్జనం మూడో రోజు అంటే సోమవారం నుంచి మొదలవుతుం డడంతో ఇందుకు అనుగుణంగా ట్యాంక్‌బండ్‌తో పాటు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో చెరువులు కుంటల ఏర్పాట్లు చేశారు. ఇక్కడ క్రేన్లతోపాటు నిరంతరం విద్యుత్ లైట్లు వుండేలా చర్యలు తీసుకున్నారు. నెక్లెస్ రోడ్ మార్గంలో నిమజ్జనం ఏర్పాట్లను ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించారు. గణేష్ విగ్రహాల నిమజ్జంనం ఐదవ, ఏడవ, తొమ్మిదవ రోజున ఎక్కువగా జరగడం ఆన వాయితి. చివరగా 11వ రోజున అంటే ఈ నెల 17వ తేదీన భారీ వి గ్రహాల నిమజ్జనం ఎక్కువగా వుంటాయి. ఖైరతాబాద్ వినాయక విగ్రహం సహా నగరంలోని పెద్ద విగ్రహాలన్నీ అదే రోజున నిమజ్జనం అవుతాయి. కాగా నిమజ్జనం కో సం ట్యాంక్‌బండ్‌తో పాటు అన్ని చెరువులు, కుంటల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. 11 రోజుల పాటు సాగే ఈ వేడుకలకు ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేశారు.

# నేడు 16వ ఫైనాన్స్ కమిషన్ మీటింగ్

## 15వ కమిషన్ నిధులు రానట్లే!

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలకు, మున్సిపాలిటీలకు నిధుల కేటాయింపు విషయంపై 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశం సోమవారం జరగనుంది. గ్రామాలకు, మున్సిపాలిటీలకు కేంద్ర నిధుల నుంచి కేటాయింపులు కోరుతూ కేంద్ర బృందానికి రాష్ట్ర అధికారులు ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. నిధులు ఏవిధంగా కేటాయింపులు, ఎంత మేరకు కేటాయింపులు అన్న అంశాలపై అధికారులకు చర్చించనున్నారు. గతంలో పోలిస్తే భిన్నంగా ఈ సారి నిధులు కేటాయింపు జరిగే అవకాశాల ఉన్నాయని అధికారులు అంటున్నారు. మరోవైపు 15వ కమిషన్ కాలం ముగిసింది. అయితే రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇక రానట్లేనని తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు పూర్తిచేసి ముఖ్యమంత్రి జోక్యం, కేంద్ర బృందంతో మాట్లాడితే తప్ప నిధులు విడుదల అయ్యే అవకాశాలు కొంత మేర ఉన్నాయని ఓ అధికారి పేర్కొంటున్నారు.

# నేడు సిఎంతో ఐఐహెచ్‌టి ప్రారంభోత్సవం

## లలితా కళాతోరణంలో ప్రారంబించనున్న సిఎం

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టి)ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నాంపల్లిలోని లలితా కళాతోరణంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. చేనేత రంగంలోని కొత్త పద్దతలలో శిక్షణ ఇచ్చేందుకు ఐఐహెచ్‌టిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు దేశంలో ఆరు ప్రదేశాలలో మాత్రమే ఈ సంస్థలు ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన తరువాత, ఈ ప్రాంతానికి సేవలు అందిస్తున్న ఐఐహెచ్‌టి నెల్లూరు జిల్లా వెంకటగిరి మారిందన్నారు. తెలంగాణలో అందుబాటులో లేకపోవడంతో మన ప్రాంత విద్యార్థులు ఏపికి, ఒడిశాకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ సంస్థ ప్రతి సంవత్సరం 60 మంది విద్యార్థులకు చేనేత, టెక్స్‌టైల్ సాంకేతితో మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులను అందిస్తుందన్నారు. ఈ డిప్లొమా ప్రభుత్వ టెక్స్‌టైల్ ఇనిస్టిట్యూట్‌తో పాటు ప్రైవేటు టెక్స్‌టైల్‌లో డిప్లొమాలు అందిస్తాయన్నారు.

ఈ డిప్లొమా ప్రభుత్వ టెక్స్‌టైల్ ఇనిస్టిట్యూట్‌లతో పాటు ప్రైవేటు టెక్స్‌టైల్, అపెరల్ ఇండస్ట్రీస్, ఫ్యాషన్ సెక్టార్‌లలో ఉత్పత్తి, క్వాలిటీ కంట్రోల్, మార్కెటింగ్ విభాగాలలో లాభదాయకమైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు.

తెలంగాణలో ఐఐహెచ్‌టి ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ యువత ప్రధానంగా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వారు తమ సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవడంతో పాటు ఇతర సామాజిక వర్గానికి చెందిన వారికి కూడా చేనేత రంగంవైపు ఆకర్షణ కలుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

అదేవిధంగా ఈకార్యక్రమంలో నేతన్నలకు చేయూత పథకం కింద 36,133 మంది లబ్దిదారులకు రూ.290కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# నేడు పిజిఇసెట్ సీట్ల కేటాయింపు

## రేపటి నుంచి 13 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఈసెట్-2024కి సంబంధించి నేడు సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. పీజీఈసెట్-2024 కి సంబంధించి ఈ నెల 4, 5 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి వకాశం కల్పించగా... వారికి ఈ నెల 6న ఎడిట్ ఆప్షనకి అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి నేడు(సెప్టెంబర్ 9) సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్తులు ఈ నెల 10 నుంచి 13 వరకు ఆయా ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జులై 20న జారీ చేయగా.. జులై 30 నుంచి ఆగస్టు 24 వరకు వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశమిచ్చారు. ఆగస్టు 25న కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి పేర్లను ప్రకటించారు. వారికి ఈ నెల 4, 5 వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. నేడు సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు.

# రేపటి నుంచి సెట్ పరీక్షలు

## 12 వరకు కొనసాగింపు

## ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు

## టిజిసెట్ మెంబర్ సెక్రటరీ నరేష్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల అర్హత కోసం నిర్వహించే స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)-2024 పరీక్షలు రేపటి(మంగళవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. టీజీ సెట్-2024 పరీక్షలను ఈ నెల 10 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్టు సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. అభ్యర్థులు 15 నిమిషాల ముందుగానే పరీక్షాల కేంద్రాలకి చేరుకోవల్సి ఉంటుందని సభ్య కార్యదర్శి స్పష్టం చేశారు. మంగళవారం(సెప్టెంబర్ 10) ఉదయం సెషన్‌లో 23 కేంద్రాల్లో 5975 మందికి.. మధ్యాహ్నం సెషన్‌లో 23 కేంద్రాల్లో 5775 మందికి పరీక్షను నిర్వహించనున్నారు. బుధవారం(సెప్టెంబర్ 11) ఉదయం సెషన్‌లో 24 సెంటర్లలో 5964 మందికి.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెషన్‌లో 20 కేంద్రాల్లో 4515 మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. ఇక ఈ నెల 12న నిర్వహించే పరీక్షల్లో ఉదయం సెషన్‌లో 22 కేంద్రాల్లో 5834 మందికి.. మధ్యాహ్నం సెషన్‌లో 23 కేంద్రాల్లో 5431 మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నెల 10న 11,750 మంది.. 11న 10,479 మంది, 12న 11,265 మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. మొత్తంగా మూడు రోజులపాటు టీజీ సెట్-2024కి 33,764 మంది పరీక్షలకి హాజరు కానున్నారు.

# సిపిజిఇటి-2024లో 21,505 మందికి సీట్ల కేటాయింపు.. 13 వరకు కాలేజీల్లో చేరాలి


**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పీజీ కాలేల్లో పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2024లో మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో 21,505 మందికి సీట్లను కేటాయించినట్టు సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ యూనివర్సిటీలతోపాటు తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలో పీజీతో పాటు డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంఎల్ఐఎస్సీ, పీజీ డిప్లమా, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్‌లో సీట్లను భర్తీ చేయనున్నారు. మొత్తం 28,323 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. వారిలో 21,505 మందికి సీట్లను కేటాయించినట్టు కన్వీనర్ తెలిపారు. వారిలో 5811 మంది పురుషులు ఉండగా.. 15,694 మంది మహిళలున్నారు. సీట్లు పొందిన వారు ఈ నెల 13 వరకు టీసీతో కాలేజీల్లో చేరాలని కన్వీనర్ స్పష్టం చేశారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కావాలా? ఉగ్రవాద పునరుద్ధరణా?

## 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** గణేశన నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్‌లోని టవర్ సర్కిల్ వద్ద గణేశ్ మండపాన్ని దర్శించుకున్న బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. హిందూ బంధువులందరికీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలు ముగిసే వరకు దీక్ష తీసుకుని భక్తి యుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించు కోవాలని కోరారు.



మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర హోదాను ఇవ్వాలని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం భావిస్తోందని, ఉగ్రవాదులతో లింకులున్న పార్టీలతో జత కట్టి మళ్లీ 370 ఆర్టికల్‌ను తీసు కొచ్చి ఉగ్రవాద హోదాను పునరుద్ధరించాలని కాంగ్రెస్ కూటమి భావిస్తోందని అన్నారు. దేశ ప్రజలారా.. ఆలోచించడని, జమ్మూకాశ్మీర్ ప్రజ లకు మీరంతా అప్పీల్ చేయండని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని, మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముందని, వాతావరణ శాఖ తెలిపిందని, ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వర్షాలు కురవాలని వానదేవుడిని కోరుకుంటున్నామని అన్నారు. రాజకీయ విమర్శలను పక్కనపెట్టిట అందరూ కలిసికట్టుగా ఉంటూ బాధితులను ఆదుకోవాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రజలంతా తన వంతుగా బాధితులకు సాయం అందించాలని కోరారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌తో కోదండరెడ్డి, పుంజాల అలేఖ్య భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని అగ్రికల్చర్ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్తమ్ ఇంటికి వెళ్లిన కోదండరెడ్డిని శాలువాతో సత్కరించారు. రాష్ట్ర నాటక అకాడమి చైర్‌పర్సన్ పుంజాల అలేఖ్యను కూడా ఆయన సత్కరించారు. ప్రభుత్వ విధానాలు ప్రజల వద్దకు తీసుకెళ్ళడానికి నాటక అకాడమి చైర్మన్‌గా కృషిచేయాలని కోరారు. అదేవిధంగా వ్యవసాయ కమిషన్ చైర్మన్‌గా కోదండరెడ్డి తన అనుభవాన్ని రైతు శ్రేయస్సుకు ఉపయోగపడే విధాన రూపకల్పన కోసం కృషిచేస్తారని ఆశాభావం ఉత్తమ్ వ్యక్తం చేశారు.

# నూతన టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ప్రజాప్రతినిధుల అభినందనలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇటీవలే నియామకమైన బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు శాలువాలు పూల బోకెలు అందించి ఆయనను అభినందించారు. అభినందించిన వారిలో నాగరాజు, దానం నాగేందర్, మల్‌రెడ్డిరంగారెడ్డి, కవ్వంపల్లె సత్యనారాయణ, రేచుపల్లి భూపతి రెడ్డి అనేకమంది ఎమ్మెల్సీలు, ఎంపిలు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శాలువతో సన్మానించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు కలిశారు.

# నేటితో ముగియనున్న దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ దరఖాస్తు గడువు

## 11న సీట్ల కేటాయింపు.. 13లోపు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ(దోస్త్)-2024లో భాగంగా ఇప్పటికే మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేసి స్పెషల్ ఫేజ్ కూడా అవకాశం కల్పించారు. ఇంకా కొందరు డిగ్రీలో చేరే అవకాశం ఉండటంతో స్పెషల్ డ్రైవ్‌కి అవకాశం కల్పించారు. ఈ నెల 4 నుంచి స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించగా.. నేట (సెప్టెంబర్ 9)తో గడువు ముగియనుంది. ఇంజినీరింగ్‌కి సంబంధించిన ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ ముగిసిన నేపథ్యంలో ఈ నెల 4 నుంచి దోస్త్‌లో స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను నిర్వహించనున్నారు. దరఖాస్తు సమయంలోనే వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. ఈ నెల 9న స్పెషల్ కేస్ (పీహెచ్‌సీ, ఎన్‌సీసీ, తదితర)వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నెల 11న సీట్లను కేటాయింపు చేస్తారు. సీటు పొంది విద్యార్థులు ఈ నెల 13 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని.. 14లోపుగా ఆయా కాలేజీల్లో ఒరిజినల్ సర్టిపికెట్లతో చేరాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే దోస్త్‌లో దరఖాస్తు చేసుకొని సీటు రాని విద్యార్థులందరూ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# హైదరాబాద్ నగరంలో దారుణం

## 20 రోజులుగా హోటల్ గదిలోనే బందీగా బాలిక

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** నగరంలో దారుణం వెలుగు చూసింది. నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన బాలికను హైదరాబాద్‌లోని ఓ హోటల్ గదిలో 20 రోజులుగా బంధించారు. సమాచారం తెలుసుకున్న షీ టీమ్ సిబ్బంది ఆదివారం సాయంత్రం బాలికను రక్షించారు. పోలీసుల కథనం ప్రకారం..భైంసాకి చెందిన బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతని ట్రాప్‌లో చిక్కుకున్న బాలికకు మాయామాటలు చెప్పి హైదరాబాద్‌కు రప్పించాడు. అనంతరం నారాయణగూడలోని ఓ హోటల్ గదిలో 20 రోజులుగా బంధించాడు. ఎట్టకేలకు బాలిక..ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించి వాట్సాప్‌లో లోకేషన్ షేర్ చేసింది. దీంతో బాలిక తల్లిదండ్రులు హుటాహుటిన హైదరాబాద్ చేరుకుని షీ టీమ్స్‌ని ఆశ్రయించారు. నారాయణగూడలోని హోటల్‌లో బాధితురాలి లోకేషన్ గుర్తించిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని బాలికను రక్షించారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా రాజన్న ఆలయ అభివృద్ధి

## శృంగేరి పీఠాధిపతి సూచనలు, సలహాల మేరకు ముందుకు వెళ్తాం

## ఆలయ పరిసరాల్లో నిర్మాణాలపై గతంలో ఇచ్చిన జీవో 149 రద్దుపై చర్చ

## సమీక్షాసమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నమూనాలను పరిశీలించి, ఆలయ అభివృద్ధి పనులపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ అధికారులతో కలిసి శనివారం ఆలయ ఈఓ గెస్ట్ హౌస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ ఆలయం దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామి వారి దర్శనం వేగంగా కల్పించేందుకు, మెరుగైన వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గతంలో శృంగేరి పీఠాన్ని సందర్శించినప్పుడు ఆలయ విస్తరణ నమూనాలతో రావాలని వారు తెలిపారని విప్ గుర్తు చేశారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.50కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ క్రమంలో త్వరలో శృంగేరి పీఠాన్ని సందర్శించి ఆలయ విస్తరణపై నమూనాలను శృంగేరి పీఠాధిపతి ఉత్తరాధి విధుశేఖర భారతి స్వామి వారిని కలిసి వారి సూచనలు, సలహాల ప్రకారం



ఆగ్రహ శాస్త్రాన్ని అనుసరించి విస్తరణ చేపడుతామని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 149 రద్దుపై చర్చ... గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో నూతనంగా 1000 మీటర్ల పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలపై ఇచ్చి జీవో 149 రద్దుపై చర్చించారు. ఈ జీవో వలన పట్టణంలో ఆలయ పరిసరాల్లో అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 149 రద్దుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. వేములవాడ పట్టణంతో పాటు ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. వారి వెంట డిఈ రఘునందన్, ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి.రమేష్ బాబు, ఇన్‌ఛార్జి స్థానాచార్య ఎన్.ఉమేష్, ప్రధాన అర్చకులు సురేష్, ఉప ప్రధానార్చకులు సిహెచ్.శరత్, ఏఈ రామ్ కిషన్ రావు, ఎడ్ల శివ సాయి తదితరులున్నారు.

# రైలు కిందపడి కానిస్టేబుల్ ఆత్మహత్య

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఆర్థిక సమస్యలతో ఓ పోలీస్ కానిస్టేబుల్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. సికింద్రాబాద్ గోపాలపురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నరసింహరాజు గత కాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబ్బుకు సంబంధించి సమస్యలు తాళలేక జీవితంపై విరక్తి చెంది ఘట్‌కేసర్ మండలం హెచ్‌పిసిల్ ఎదురుగా జాతీయరహదారి పక్కన తన బైక్‌ను నిలిపి రైలు పట్టాల పడుకున్నాడు. రైలు అతనిపై నుంచి వెళ్లడంతో తల, మొండెం వేరుగా విడిపోయి మృతిచెందాడు. ఆత్మహత్య చేసుకున్న నరసింహరాజుకు హైదరాబాద్ అంబర్‌పేట్‌కు చెందిన వాడు కాగా అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆర్థిక సమస్యలతోనే రైలు కింద పడి ఆత్మహ్యకు పాల్పడ్డారని తెలుస్తోంది. ఈమేరకు సికింద్రాబాద్ జిఆర్‌పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.



## పోలింగ్ బూత్ కేంద్రంగానే సభ్యత్వ నమోదు కార్యాచరణ

### సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యాచరణ పోలింగ్ బూత్ కేంద్రంగా జరగాలని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలో ఒక హోటల్‌లో తెలంగాణలో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దేశంలో క్రమం తప్పకుండా నియమబద్ధంగా సభ్యత్వం నమోదు చేసుకుంటున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, జాతీయ అధ్యక్షులు నడ్డా నుంచి పోలింగ్ బూత్ ఏజెంట్ వరకు ప్రతి ఒక్కరు మరోసారి సభ్యత్వ నమోదు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రజాస్వాబద్ధంగా పార్టీ కమిటీల పునర్నిర్మాణం జరుపుకునే పార్టీ బిజెపి మాత్రమే అన్నారు. సిద్ధాంతం కోసం పనిచేసే పార్టీ బిజెపి అన్నారు. పార్టీలో సభ్యత్వం తీసుకుంటున్న వారంతా స్వచ్ఛందంగా పార్టీ చేరుతున్న వాళ్లే అన్నారు. మిగిలిన పార్టీలు సబభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సు రెన్సు ఇస్తున్నారు, దీనిపై చర్చించాలని అన్నప్పుడు పార్టీ సభ్యత్వం కోసం ఎవరికీ ఎలాంటి విధంగా మభ్యపెట్టాల్సిన అవసరం లేదని పార్టీ అగ్రనాయకత్వం నిర్ణయించిందన్నారు. అనేక త్యాగాలు చేసిన పార్టీ బిజెపి అన్నారు. నఉగ్రవాదులు, తీవ్ర వాదులు చేతిలో బలైన నాయకులు మన పార్టీ నాయకులే అన్నారు. బిజెపిలో చేరిన కార్యకర్తలకు అన్నింటికంటే ముందే దేశ మాత్రమే అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా సిద్ధాం కోసం పనిచేస్తున్నామన్నారు. మన పార్టీ పార్టీలో చేరడంతో పాటు కనీసం వంద మందిని చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ క్రియాశీల సభ్యత్వం కోసం కనీసం 100 మందితో సభ్యత్వం చేయించాలన్నారు. సభ్యత్వ సేకరణ నిర్దేశిత షెడ్యూల్‌లోపు పూర్తిచేయాలన్నారు. సభ్యత్వ నమోదు అనంతరం పార్టీ కమిటీలను పునర్నిర్మాణం చేయనున్నట్లు నేషనల్ సెక్రటరీ అరవింద్ మీనన్ అన్నారు. ఏ ఒక్క వ్యక్తిని మభ్యపెట్టే ప్రసక్తే లేదన్నారు. బిజెపిలో సభ్యులుగా చేరేందుకు ఏ ఒక్కరికి కూడా ఆశపెట్టే ఆలోచన లేదన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతపరంగా, కేడర్ బేస్ ఆర్గనైజేషన్ సిస్టంతో పనిచేసే పార్టీ అన్నారు.



## సిఎం రేవంత్‌ను కలిసిన టిపిసిసి నూతన అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** టిపిసిసి నూతన అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. వినాయక చవితి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో వినాయక పూజలో ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి దంపతులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. టిపిసిసి నూతన అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కూడా తన కుటుంబ సభ్యులతో కలిసి సిఎం నివాసంలో వినాయక పూజలో పాల్గొన్నారు. వ్యవసాయ అండ్ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి తదితరులు కూడా సిఎం రేవంత్‌రెడ్డిని కలిశారు.

## రుణమాఫీ, రైతు భరోసాపై స్పష్టమైన విధానం

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** రుణ మాఫీ, రైతు భరోసాపై స్పష్టమైన విధానంతో ఉన్నామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. గత ప్రభుత్వం వలె రుణ మాఫీ పధకాన్ని ఐదేళ్లు చేయమని, తమ ప్రభుత్వం ఈ పంట కాలంలోనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ఇచ్చిన మాట ప్రకారం అగస్టు 15వ తేదీ కల్లా సరైన వివరాలు ఉన్న 2 లక్షల రూపాయల లోపు రుణాలను మాఫీ చేశామన్నారు. మొదటి పంట కాలంలోనే 22 లక్షల మందికి 18 వేల కోట్ల రూపాయలను ఒకే విడతలో మాఫీ చేశామని చెప్పారు. కుటుంబ నిర్ధారణ కానివారిని వ్యవసాయ శాఖ వివరాలు సేకరిస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే రైతు సంక్షేమానికి 26,140.13 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు వివరించారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన యాసంగి రైతు బంధు, పచ్చి రొట్ట విత్తన సబ్సిడీ, పామాయిల్‌కు ప్రోత్సాహకాలు, మైక్రో ఇరిగేషన్ సబ్సిడీల బకాయిలను తాము చెల్లించామన్నారు. గత ప్రభుత్వ హయంలో రైతు బంధులో 25 వేల కోట్ల రూపాలు దుర్వినియోగం చేయడంతో తాము పగడ్బందీగా పంటలు సాగయ్యే భూములతో పాటు, కౌలు రైతులకు రైతు భరోసా వర్తింప చేయాలనే ఉద్దేశ్యంతో విధివిధానాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. అయితే తమపై అర్ధం పర్ధం లేని ఆరోణలు చేస్తూ రైతులను ఆందోళనలకు గురి చేయడం సరికాదని బిఆర్ఎస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణకు, రైతులకు ద్రోహం చేశారని, ఇదే విషయం ఎవరిని అడిగినా చెబుతారని విమర్శించారు.

# వరద బాధితుల కోసం ఎంత ఖర్చయినా వెనుకాడం

### ఖమ్మం జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు, కట్టలు తెగుతున్న చెరువులు

### భారీగా ముంపునకు గురైన పంట పొలాలు, ఇళ్లు

### రెండు రోజులపాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో డిప్యూటీ సిఎం విస్తృత పర్యటన

### గండ్లు పడిన బిడ్జిలు, చెరువుల పునర్నిర్మాణానికి అంచనాలు రూపొందించాలంటూ ఆదేశాలు

### బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పన చెక్కులు పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో ఎడతెరపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లా మొత్తం అతలాకుతలం అవుతోంది. వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగారు. అడగడుగునా బాధితులకు భరోసా కల్పిస్తూ అధికారులకు ఆదేశాలు ఇస్తూ ముందుకు వెళ్లారు. గండ్లు పడ్డ రహదారి గోడ పై నుంచి ముందుకు వెళుతూ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు.

శనివారం రాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా కేంద్రంలోని నేరుగా ప్రభావిత ప్రాంతాలను పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆహారం, వైద్యం, మంచినీళ్లు అందుతున్న తీరుపై ఆరా తీశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం 24గంటలు పనిచేస్తుందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బొక్కలగడ్డ పునరావాస కేంద్రం, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. మున్నేరు కాల్వకు క్రమక్రమంగా వరద పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు చుట్టుపక్కల ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను ఆదేశించారు. భారి వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఆదివారం విస్తృత పర్యటన**

భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి బాధితులకు భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో సాహసోపేతంగా పర్యటించారు. దెబ్బతిన్న, రోడ్లు, బ్రిడ్జిలు, చెరువుల పునర్నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతిచెందిన రెండు బాధిత కుటుంబాలకు 5లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఆదివారం ఉదయాన్నే ముదిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. తదుపరి చిరుమర్రి గ్రామంలో వరద నష్టం ప్రాంతాల్లో పరిశీలించారు. ముదిగొండ మండలం కమలాపురంలో నీట మునిగిన జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. అరడుగుల మేర మట్టితో నింపాలని,దెబ్బతిన్న కాలువను పునర్మించాలని ఆదేశించారు. అయ్యవారిపల్లె, వల్లభి గ్రామాల్లో తెగిన చెరువు కట్టలు, నీటమునిగిన పంట పోలాలను, తెగిపోయిన రోడ్లను పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు అంచనాలు రూపొందించాలని రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం ఉదృతంగా ప్రవహిస్తున్న గట్టు బందం చెరువు ప్రవాహం వల్ల మత్కేపల్లి తిరుమలాపురం రహదారి మీద భారీగా గండ్లు ఏర్పడ్డాయి. రోడ్డు ఎక్కడిక్కడికి కోతకు గురైన రోడ్లను పరిశీలించారు. వాగుల నుంచి వంకల నుంచి ఉదృతంగా ప్రవహిస్తున్న నీటితో చెరువులు ఎక్కడికి అక్కడికి కట్టలు తెగుతున్నాయి. మత్కేపల్లి గ్రామంలో గురైన ఇండ్లను కూడా ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరిశీలించారు. ఆర్యోగ్య కేంద్రం భవన మరమ్మత్తులు, వైద్య సామాగ్రి, డాక్టర్ల నియామకానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధిర మండలం చిలుకూరు పరిధిలో వైరా, కట్టలేరు కలిసి ఉదృతంగా రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్డుపై రెండు అడుగుల ఎత్తులో నీళ్ల ప్రవహిస్తున్న ముఖ్యమంత్రి రోడ్లపై నడుచుకుంటూ పరిశీలించారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయి కన్నుమూసిన మధిర నియోజకవర్గంలోని దెందుకూరు గ్రామవాసి నన్నెబోయిన పద్మావతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పక్షాన రూ.5లక్షల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇదే తరహాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయి మృతి చెందిన ఎర్రుపాలెం మండలం భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబానికి రూ.5లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



వరద బాధితులకు పరిహారం చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

# అమీన్‌పూర్‌లో హడలెత్తించిన హైడ్రా

### ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలు కూల్చివేత

**అమీన్‌పూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** హైడ్రా అక్రమార్కులకు వణుకు పుట్టిస్తుంది. అక్రమార్కులు చేరపట్టిన చెరువులు, కుంటలను కాపాడుతుంది. అక్రమార్కులు ఎవరనేది లెక్కచేయకుండా ముందుకెళ్తుంది. ఇప్పటికే చాలా అక్రమ నిర్మాణాలను కూల్చివేసి హైడ్రా చెరువులు, కుంటలను రక్షించి తనేంటో నిరూపించుకుంది. హైడ్రా బృందం మళ్లీ దూకుడు పెంచింది. నగరంలో చెరువులు, నాలాల పరిక్షణ ధ్యేయంగా ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను గత కొద్ది రోజుల నుండి హైనరడా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. వర్షాల కారణంగా గత కొద్ది రోజులుగా కూల్చివేతలు నిలిపివేడయం జరిగింది. తాజాగా ఆదివారం ఉదయం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటీ



పరిధిలో హైడ్రా గురి పెట్టింది. హైడ్రా గురి తప్పకుండా వాణి నగర్, హెచ్ఎంటీ కాలనీల్లో 323, 324, 329 ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లలో అక్రమంగా నిర్మించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి నిర్మించిన నిర్మాణాలను హైనరడా డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ అ ధికారుల సమన్వయంతో పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. అమీన్‌పూర్ అక్రమ నిర్మాణాలపై పెద్దఎతునతన ఫిర్యాదులు రావడంతో గత వారం హైడ్రా కమీషనర్ రంగనాథ్ పటాన్‌చెరు, అమీన్‌పూర్‌లలో పర్యటించారు. ఈ క్రమంలోనే పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో వెలిసిన ఆక్రమణలను తొలగించడం చర్చనీయాశంగా మాంది. దీంతో అమీన్‌పూర్ పెద్ద చెరువు చుట్టుప్రక్కల ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఆక్రమణదారుల్లో హడల్ మొదలైంది. ఇంకా మునుముందు కూడా కూల్చివేతలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఈ కూల్చివేతల్లో తమశీల్దార్ రాధా, మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి, టీపీవో పవన్, ఇరిగేషన్ డీఈ రామస్వామి, అమీన్‌పూర్ సీఐ సదా నాగ రాజు, హైడ్రా, పోలీస్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

**సర్వే చేసి కూల్చివేతలు చేపట్టాం: హైడ్రా డిఎస్పీ**

హైడ్రా ఏజెన్సీ ద్వాఆర అమీన్పూర్ పెద్దచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన ప్రహారీ గోడను, ఇండ్లను సర్వే చేసి హైడ్రా ఆధ్వర్యంలో కూల్చివేతలు చేసి చెరువును రక్షించడం జరిగిందని హైడ్రా డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టరాదు: తహశీల్దార్ రాధా**

అమీన్‌పూర్ పెద్ద చెరువు ప్రాంతంలో 323, 324, 329 లలో గల పట్టా భూమిలోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన ప్రహారీ గోడను, ఇంటి నిర్మాణాన్ని హైడ్రా డీఎస్పీ ఆధ్వర్యంలో కూల్చివేయడం జరిగిందని తెలిపారు.

రాంభూపాల్‌రెడ్డి సంబంధించిన పట్టా భూమిలో వ్యవసాయం చేసుకుంటున్నామని రాంభూపాల్‌రెడ్డి సన్నిహితుడు రామాగౌడ్ తెలిపారు. 1993-1994లో రాంభూపాల్‌రెడ్డి, శివారెడ్డి ఇతరులు రైతుల దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

# గణేశ ఉత్సవాలవేళ సంచలనం రేపుతున్న కొత్వాల్‌ల బదలీ

### నాడు దినేష్‌రెడ్డి నేడు శ్రీనివాస్‌రెడ్డి

### రాజకీయ ఒత్తిళ్లు, సీనియర్ బ్యూరోక్రాట్ల సిఫార్సులకు తలొగ్గిన సర్కారు?


**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** జంట నగరాలలో గణేష్ నవరాత్రులు కొనసాగుతున్న వేళ సిటీ పోలీసు కమిషనర్ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక బదిలీ పోలీసు, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత ఏడాది డిసెంబర్ నెలలో కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సిటీ నాటి పోలీసు కమిషనర్‌గా సందీప్ శాండి ల్యా నుంచి బాధ్యతలు చేబట్టడం తెలిసిందే. గడచిన పది నెలల కాలంలో ఆయన రూల్ ఆఫ్ లా విషయంలో రాజీ పడకుండా విధులు నిర్వహించినట్లు పోలీసు వర్గా లే చెబుతుండగా ఆయనను వున్నట్లుండి బదిలీ చేయడం వెనుక రాజకీయ కారణాలతో పాటు కొందరు బ్యూరోక్రాట్ల ఒత్తిళ్లకు సర్కారు తలొగ్గినట్లు వార్తలు వినవస్తున్నా యి. ఇంతకు ముందు 2005లో నాటి పోలీసు కమిషనర్ దినేష్ రెడ్డిని కూడా గణేష్ వేడుకలు కొనసాగుతున్న సమయంలోనే అప్పటి కాంగ్రెస్ సర్కారు బదిలీ చేయడ ం సంచలనం రేపగా 19 ఏళ్ల తరువాత ఇదే తరహాలో ప్రస్తుత కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కూడా అనూహ్య రీతిలో బదిలీ అవడం మరింత సంచలనం రేపింది. శ్రీనివాస్ రెడ్డి బదిలీ వెనుక కూడా రాజకీయ ఒత్తిళ్లు వున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో సిటీలో కొంతకాలంగా జరిగిన హత్యలు, ఇతరత్రా కారణాలు కూడా ఆయన బదలీకి కారణమై వుంటారని వార్తలు వస్తున్నాయి. రాష్ట్ర పోలీసు విభా గంలో హైదరాబాద్ పోలీసు కమిషనర్ పోస్టుకు అత్యంత ప్రాధాన్యం వుందనేది తెలిసిందే. సిటీ పోలీసు కమిషనర్‌గా ఎవరు వచ్చినా తనదైన శై లిలో విధులు నిర్వహించి ప్రభుత్వానికి ఎక్కడా చెడ్డపేరు రాకుండా చూడడంలో తమవంతు కృషి చేస్తుండడం విదితమే. అయితే కొందరు కమిషనర్లు రాజకీయ నాయ కుల ఒత్తిళ్లకు తలొగ్గక పోవడంతో ఇంకొందరు బ్యూరోక్రాట్ల సిఫార్సు ల విషయంలోనూ కఠినంగా వుంటారని పేరుంది. ఈ కారణంగానే వారు ఆకస్మికంగా బదిలీ అ య్యారనే ప్రచారం వుంది. ఇలాంటి కమిషనర్లలో దినేష్ రెడ్డి ముందు వరుసలో వుంటారు. రాజకీయ ఒత్తిళ్లు, బ్యూరోక్రాట్ల సిఫార్సు లను ఆయన ఏమాత్రం లెక్క చే యరనే ప్రచారం వుంది. కొందరు రాజకీయ నేతల సిఫార్సు ల లేఖలను ఆయన కొన్ని సందర్భాలలో బహిరంగంగా మీడియాకు చెప్పిన ఉదంతాలు వున్నాయి. రాజ కీయ నేతలు కొన్నిసార్లు దినేష్ రెడ్డిపై విమర్శలు చేస్తే దానికి బదులుగా ఆయన కూడా అంతే ధీటుగా వారికి సమాధానాలు ఇచ్చేవారు. పోలీసు శాఖలో నిజాయితీ ప రుడు, సమర్థుడైన అధికారిగా పేరున్న దినేష్ రెడ్డి సిటీ కొత్వాల్‌గా ఏడాది పాటు పనిచేయగానే అనూహ్యంగాబదిలీ అయ్యారు. అప్పట్లో ఆయన బదిలీ వెనుక కొందరు బ్యూరోక్రాట్లతో పాటు రాజకీయ నేతల ఒత్తిళ్లు వున్నాయని ప్రచారం జరిగింది. దినేష్ రెడ్డి తదనంతర కాలంలో ఉమ్మడి ఎపి డిజిపిగా మూడేళ్లకు పైగా పనిచేశారు. ఇ క ప్రస్తుత విషయానికి వస్తే సిటీ కొత్వాల్‌గా పది నెలల స్వల్ప కాలం పనిచేసిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కూడా దినేష్ రెడ్డి తరహాలో అనూహ్యంగా బదిలీ అవడం పో లీసు వర్గాలల్లోనే సంచలనం రేపింది. విధి నిర్వహణలో కచ్చితంగా వుండే అధికారుల్లో ఆయన ఒకరుగా పేరుంది. క్రమశిక్షణను అతిక్రమించిన వారు ఎంతటి వారైనా ఆయన ఉపేక్షించరని పేరుంది. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు మొత్తం పోలీసు స్టేషన్ సిబ్బందిని ఆయన బదిలీ చేశారు. ఆ తరువాత సిసిఎస్‌లోనూ 50 మందికి పైగా వేటు వేశారు, ఆయన హయాంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వున్నందుకు, అవి నీతి ఆరోపణలు వచ్చిన 50 మందికి పైగా అధికారులు, సిబ్బందిని సస్పెండ్ చేశారు. సిటీ పోలీసు కమిషనరేట్‌లో ఇది ఒక రికార్డుగా చెప్పాలి. ఇక రాజకీయ నాయ కుల ఒత్తిళ్లు, అడ్డగోలు సిఫార్సు లకు కూడా శ్రీనివాస్ రెడ్డి ఏమాత్రం లెక్కచేయరని చెబుతారు. నిజాయితీగా పని చేసే అధికారులకు ఆయన హయాంలో ప్రోత్సా హం కూడా బాగానే లభించింది. రాజకీయ నాయకులు శ్రీనివాస్ రెడ్డిపై కక్షగట్టి సర్కారుపై ఒత్తిడి తెచ్చి బదిలీ చేయించారని ప్రచారం జరుగుతోంది. సిటీ పోలీసు కమిషనరేట్‌లో కొంతకాలంగా జరిగిన హత్యలు, చిన్నపాటి గొడవలను సదరు నాయకులు బూచీగా చూపి సర్కారుపై ఒత్తిడి తెచ్చి ఆయనను బదిలీ చేయించారని ప్రచారం జ రుగుతోంది. సిటీ పోలీసు విభాగంలో శ్రీనివాస్ రెడ్డి పట్టు సాధించలేక పోయారని కూడా సదరు నాయకులు సర్కారు వద్ద ప్రస్తావించారని, ఇందుకు కొందరు సీనియర్ బ్యూరోక్రాట్లు కూడా తోడవడం కారణంగా ఆయన బదిలీ జరిగినట్లు తెలిసింది.

## కోర్టు ధిక్కరణ కేసులో మహంకాళి ఇఒకు జైలుశిక్షపై సుప్రీంకోర్టు స్టే

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** కోర్టు ధిక్కరణ కేసులో సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళీ దేవస్థానం ఈవోకు హైకోర్టు విధించిన నెల రోజుల సాధారణ జైలు,రూ 2000ల జరిమానా తీర్పుపై సుప్రీంకోర్టు స్టే మంజూరు చేసింది. చీరెలు,జాకెట్ ముక్కలు,కొబ్బరి చిప్పల సేకరణ నిమిత్తం సికింద్రాబాద్ మహంకాళీ ఆలయ ఈ ఓ మార్చి 3వ తేదీన జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్ సవాల్ చేస్తూ రాకేష్ తో పాటు మరికొంతమంది హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసారు. దీనిపై న్యాయమూర్తి పిటిషినర్ల లీజును జులై 1వ తేదీ నుంచి 5నెలలు పొడిగించాలని ఉత్తర్వులు జారీ చేసారు. జూన్ 13వ తేదీన కోర్టు తీర్పు ఇచ్చినా ఈ ఓ వాటిని ఉల్లంఘించి జూన్ 26వ తేదీన మళ్లీ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసి కోర్టు ధిక్కరణక పాల్పడ్డారని పిటీషనర్లు ధిక్కరణ కేసు దాఖలు చేసారు. పిటీషనర్ల వాదనలు విన్న హైకోర్టు కొద్ది రోజుల క్రితం ఈ ఓ కు నెల రోజుల పాటు సాధారణ జైలుతో పాటు రెండు వేల రూపాయల జరిమానాను విధించారు. దీనిపై ఈ ఓ సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈఓకు హైకోర్టు విధించిన నెల రోజుల జైలు శిక్షతో పాటు పిటీషనర్లకు 5నెలల పాటు లీజును పొడిగించాలనే తీర్పుపై 6వ తేదీన సుప్రీం కోర్టు స్టేను మంజూరు చేసింది.

# సన్నబియ్యం సాధ్యమేనా?

>> దిగుబడి దీపావళి పండుగ అంటే నవంబర్‌లో మార్కెట్‌లోకి వస్తుంది. డిసెంబర్ వరకు ఖరీఫ్ ధాన్యం సేకరణ చేస్తూఉంటారు. సివిల్‌సప్లయి కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుమారు ఏడువేల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరణ చేస్తారు. దీనికి తోడు ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాలు కూడా సేకరణ ధాన్యం సేకరణ చేస్తూ ఉంటాయి. అయితే సూపర్‌ఫైన్ రకాలుగా పేర్కొనే సన్నబియ్యం బిపిటి,హెచ్ఎంటి,ఆర్ఎన్ఆర్, జెజిఎల్,వరంగల్ కల్చర్ అతితక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తూ ఉంటారు. దీనితో పెద్ద బియ్యం వ్యాపారులు, మిల్లర్లు రైతుల వద్దకు వెళ్ళి సన్నబియ్యం సేకరణ చేస్తూ ఉంటారు. సివిల్‌సప్లయ్ శాఖ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వీటిని అమ్మకానికి తీసుకొని రాకముందే హాట్‌కేక్‌గా అమ్ముడు పోతాయి. 2020-21లో వానాకాలం సీజన్‌లో కోవిడ్ కారణంగా ప్రైవేట్ వ్యాపారులు సన్నబియ్యం సేకరణకు ముందుకు రాకపోవడంతో అప్పడు విధిలేక తెలంగాణ రైతాంగం సివిల్ సప్లయ్ శాఖ కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించుకున్నారు. అప్పుడు 18.73లక్షల టన్నుల సన్నధాన్యం కొనుగోలు చేశారు. హంస,సురేఖ ఎంటియుఎం 1010 రకాలకు ఏద్దైతే గ్రేడ్ ఏ కనిష్ఠ మద్దతు ధర ఇచ్చారో వీటికి అదే రేటు చొప్పున చెల్లించారు. గత ఏడాది గ్రేడ్-ధాన్యంకు క్వింటాల్‌కు 2203 రూపాయలు కామన్ రకంకు రూ.2183 క్వింటాల్‌కు ఎంఎస్‌పి ఉండేది . సూపర్‌ఫైన్ రకాలైన సన్నాలు వ్యాపారులు వ్యవసాయ క్షేత్రాలకు పోయి 2800కింటాల్ చొప్పున కొనుగోలు చేశారు. సగటు నాణ్యతా ప్రమాణాల పేరుతో కోతలు లేకుండా అక్కడ వ్యాపారులు తేమ17 మించి తేమ ఉన్నా కొనుగోలు చేయడంతో రైతులు వారికే విక్రయిస్తున్నారు. ఆగస్టు సెప్టెంబర్ నెలలలో సన్నాల ధర క్వింటాల్‌కు రూ. 3450-3500 పలుకుతోన్నది. నవంబర్‌లో పంట చేతికి వచ్చేనాటికి ధరలు పడిపోయినా రైతులు గ్రేడ్-1 రకం ఎంఎస్‌పితో రూ.500 బోనస్‌తో ధాన్యం విక్రయించేందుకు సివిల్‌సప్లయ్ కొనుగోలు కేంద్రాలకు వస్తారా అనే విషయంలో అనిశ్చితి నెలకొంది. గతంలో అత్యధిక భాగం దొడ్డురకాలు సాగు చేసేవారు. సన్నరకాలు చీడపీడలు సోకి పంట చేతికి వచ్చే వరకు నమ్మకం ఉండదు. దొడ్డురకాలు ఎకరాకు 33క్వింటాళ్ళు ధాన్యం దిగుబడైతే సన్నాలు సగటున ఎకరాకు కనిష్ఠంగా21- గరిష్ఠంగా 25 క్వింటాళ్ళు మాత్రమే దిగుబడి వస్తుంది. దీనితో గతంలో 30శాతం మేరకు మాత్రమే సన్నాలు సాగు చేసేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. 61శాతం మేరకు సన్నరకాలు సాగు చేస్తున్నారు. ఆగస్టు చివరి వారం వరకు తెలంగాణలో 47,81,815 ఎకరాల విస్తీర్ణంలో వరినాట్లు వేశారు. 29.17లక్షల ఎకరాలలలో సన్నాలు సాగు చేస్తున్నారు. అక్టోబర్ నుంచి పెరిగిన ఎంఎస్‌పి అమలులోకి రానున్నది కొత్త దాని ప్రకారం గ్రేడ్ ఏ రకంకు క్వింటాల్‌కు రూ.2320 ,కామన్ రకానికి రూ. 2300 చెల్లించాల్సి ఉంటుంది. దీనికి ఐదు వందలు బోనస్ కలిపితే 2830 క్వింటాల్‌కు రైతుకు లభిస్తుంది. అయితే ప్రైవేట్ వ్యాపారులు ఏలాంటి కోతలు లేకుండా మూడు వేల రూపాయలు క్వింటాల్‌కు చెల్లిస్తే అటువైపు వెళ్ళే అవకాశం ఉంది.



ఆత్మహత్యకు యత్నించిన సురేష్

# బాధితుల ఆత్మహత్యాయత్నంతో ఉద్రిక్తత

### తీవ్ర ఉద్రిక్తతల మధ్య సున్నం చెరువు ఆక్రమణల తొలగింపు

### ఖాళీ చేయాలని విల్లాలకూ నోటీసులు

**సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పేదల ఆక్రందనలు, బాధితుల ఆత్మహత్యా యత్నాలు, మధ్యతరగతివారి భయాందోళనల మధ్య మాదాపూర్ పక్కనేవున్న సున్నం చెరువులోని ఆక్రమణలను ఆదివారం హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ నేతృత్వంలో భారీ బందోభస్తు మధ్య ఆదివారం ఉదయమే చెరువు వద్దకు చేరుకున్న అధికారులు భారీ యంత్రాలతో కూల్చివేతలు ప్రారంభించారు. దీంతో ఆప్రాంతమంతా ఏడుపులు పెడబొబ్బలతో భయానక పరిస్థితి నెలకొంది. తాము బతుకుదెరువుకోసం ఇక్కడకు వచ్చి ఇంటి అద్దెలు కట్టలేక చెరువు పక్కన నివాసముంటున్నామని పేదలు వాపోతే అనుమతులు ఉన్నాయన్న నమ్మకంతో ఇక్కడ ఇండ్లు కొనుగోలు చేశామని మధ్యతరగతి ప్రజలు వాపోయారు. హైడ్రా అధికారులు మాత్రం అక్కడున్నవారి సామాన్లు తొలగించుకునేందుకు అవకాశమిచ్చి అనంతరం కూల్చివేతలు ప్రారంభించడంతో చేసేదిలేక పేద ప్రజలు విలపిస్తూ అక్కడినుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఇక కొందరు ఆక్రమణదారులు షెడ్లు నిర్మించి వాటిని ఇతరులకు అద్దెకివ్వగా సదరు గోదాముల్లో వస్తువులు పెట్టుకొని వ్యాపారం చేస్తున్నవారు మాత్రం తాము పూర్తిగా నష్టపోయామని ఆందోళన వ్యక్తంచేశారు. ఈఘటన పూర్తి వివరాలు ఇలావున్నాయి.

హైటెక్‌సిటీకి అతిచేరువలో 26 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సున్నంచెరువు పూర్తిగా కూకట్‌పల్లి మండలం అల్లాపూర్ గ్రామ పరిధిలోకి వస్తుండగా చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ మాత్రం పూర్తిగా శేరిలింగంపల్లి మండలంలోని గుట్టలబేగంపేట్ సర్వేనెంబరు 11 నుంచి 17 సర్వే నెంబర్లలో విస్తరించి ఉంది. ఇందులో ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ 15.20 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా 11నుంచి 16 వరకు ఉన్న సర్వేనెంబర్లలోని స్థలంలో అక్రమంగా వెలసిన 15షెడ్లు, నాలుగు అపార్టుమెంట్లు, 20 గుడిసెలను అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు.

బాధితుల ఆత్మహత్యాయత్నం...

వికారాబాద్ నుంచి వలసవచ్చి సున్నంచెరువు ఎఫ్‌టిఎల్‌లో గుడిసెవేసుకొని నివాసముంటున్న సురేష్ దంపతుల నివాసాన్ని హైడ్రా అధికారులు కూల్చివేయడంతో వారు తీవ్ర మనస్థాపం చెందారు. తమ నివాసం కూల్చివేయవద్దంటూ సురేష్ ఒంటిపై కిరోసిన్ పోసుకోగా పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని అతనిపై నీరు పోయడం ద్వారా ప్రమాదాన్ని నివారించారు. ఈఘటనతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

**విల్లాలకు నోటీసులు..**

గుట్టలబేగంపేట్ సర్వేనెంబరు 17లోని బఫర్‌జోన్‌లో ఉన్న ప్రెస్టన్ లేఅవుట్‌లోని విల్లాలకు శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు ఆదివారం నోటీసులు జారీచేశారు. అందులో గత కొన్నేళ్లుగా నివాస ముంటున్నవారు 15రోజుల్లోగా తమ విల్లాలలో ఉన్న సామాన్లు తీసివేయాలని, ఆతర్వాత హైడ్రా అధికారులు సదరు విల్లాలను సైతం కూల్చివేస్తారని తెలిపారు. వీటితో పాటే గత పదేళ్లుగా ఉంటున్న రెండు అపార్టుమెంట్ల వాసులకు సైతం నోటీసులు జారీచేశారు. దీంతో బాధితులు తాము కోట్లాది రూపాయలు పెట్టి విల్లాలు అపార్టుమెంట్లు కొనుగోలు చేశామని వాపోయారు. విల్లాలకు అనుమతులు ఇచ్చిన వారిని, నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన స్థిరాస్తిని కూల్చివేస్తామనడం అన్యాయమని పేర్కొన్నారు.

**నిర్మాణంలో ఉన్నవాటిని మాత్రమే కూల్చివేస్తాం:రంగనాథ్**

తాము చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లలో ప్రస్తుతం నిర్మాణంలోఉన్న భవనాలతోపాటు నిర్మాణం పూర్తయి ఇంకా అందులో నివాసాలు ఏర్పాటు చేసుకోనివాటినే వెనువెంటనే కూలుస్తున్నామని, నివాసముంటున్న వారికి తమ ఇండ్లు ఖాళీ చేసేందుకు పక్షం రోజులు అవకాశమిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఎఫ్‌టిఎల్‌లో వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారికి సైతం తమ సామానును తరలించుకునేందుకు తగిన సమయం ఇస్తున్నామని, అయినా వారు మొండి పట్టుదలతో తమ విధులకే ఆటంకాలు కలిగేలా ప్రవర్తిస్తే సదరు నిర్మాణాలను తొలగించక తప్పడంలేదన్నారు.

# యుఎస్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న 'దేవర' ప్రి బుకింగ్స్



**మ్యాన్ ఆఫ్ మాసెస్** ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'దేవర'. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈచిత్రం అనేక సంచనాలను క్రియేట్ చేస్తోంది. అభిమానులు సహా అందరూ ఎంతో ఆతృతగా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. ఈ మధ్య విడుదలైన ఫియర్ సాంగ్, చుట్టమల్లే.. దావుడి సాంగ్స్‌కు, టీజర్‌కు వచ్చిన రెస్పాన్స్ సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. ఓవరీస్‌సీన్‌లో 'దేవర' అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని ప్రత్యాంగిర సినిమాస్ అమెరికాలోనే ఎప్పుడు ఎవరూ చేయలేనంత గొప్పగా రిలీజ్‌చేయడానికి సన్నాహాలు చేస్తోంది. రీసెంట్‌గా ప్రీబుకింగ్స్‌ను యుఎస్‌లో ఓపెన్ చేయగా అక్కడ సెన్సేషన్ క్రియేట్ అవుతుంది. ఇప్పటికే ప్రీ సేల్స్ ఐదులక్షల డాలర్స్‌ను దాటేయటం విశేషం. సినిమాపై ఉన్న బజ్, ఊపు చూస్తుంటే ఇంకా ఈ లెక్కరోజురోజుకీ పెరుగుతోందే కానీ తగ్గడం లేదు. ఆడియెన్స్ ఎప్పుడెప్పుడు ఈ సినిమాకి ఫిల్‌ను తెరపై ఎంజాయ్ చేయద్దామా అని ఎదురు చూస్తు న్నారు. అభిమానులు టికెట్స్ కోసం ఎగబడుతున్న తీరు చూస్తుంటే దేవర బాక్సాఫీస్ దగ్గర జోరు చూపిస్తారని అందరూ ఎదురు చూస్తున్నారు.

ఈ స్పీడు చూస్తుంటే యు.ఎస్‌లో దేవర రికార్డ్ బ్రేకింగ్ ఓపెనింగ్ కలెక్షన్స్ సాధిస్తుందని పిస్తోంది. త్వరలోనే రాబోతున్న ఈ మూవీ థియేట్రికల్ ట్రైలర్‌తో ఈ అంచనాలు నెక్ట్‌లెవల్‌కు రీచ్ అవుతాయనటంలో సందేహం లేదు. 2024లో విడుదలకు సిద్ధమైన ఈ యాక్షన్ చిత్రంలో భైరా అనే పాత్రలో సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. ఈ అమేజింగ్ సినిమాటిక్ ఎక్స్‌హై యాక్షన్ థ్రిల్లర్‌ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తు న్నారు. మొదటి భాగం 'దేవర' పార్ట్ 1ను తెలుగు, తమిళం, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో సెప్టెంబర్ 27న విడుదల చేస్తున్నారు. 'దేవర'గా టైటిల్ పాత్రలో మ్యాన్ ఆఫ్‌ది మాసెస్ ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, నరైన్ కీలక పాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధా కర్, హరికృష్ణ, కె ఈ ని నివాసం నిర్మిస్తున్నారు. ఆర్. రత్న వేలు సినిమాటో గ్రఫీ, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలను నిర్వ హిస్తు న్నారు.



# 'రామ్ నగర్ బన్నీ' ఫస్ట్‌లుక్ రిలీజ్

**ఆటిట్యూడ్ స్టార్** చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'రామ్‌నగర్ బన్నీ. విస్మయశ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ (వెలిగొండ శ్రీనివాస్) దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్‌లో 'రామ్ నగర్ బన్నీ' సినిమాగ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ఫస్ట్‌లుక్, గ్లింప్స్ రిలీజ్ గ్రాండ్ ఈవెంట్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వరదబాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి తన వంతు సహాయాన్ని గడ్డం ప్రసాద్ కుమార్‌కి అందజేశారు హీరో చంద్రహాస్.

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, ప్రభాకర్ నాకు సుపరిచితులు. ఆయన రామ్‌నగర్ బన్నీసినిమా గురించి చెప్పి నన్ను ఇన్వైట్ చేశారు. ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా వుంది. చంద్రహాస్ మా అమ్మాయి క్లాస్‌మేట్. తెలంగాణలో వరదబాధితులను ఆదుకునేందుకు చంద్రహాస్ తనవంతు సహాయాన్ని అందించడం సంతోషంగా వుంది. మొదటి సినిమాకు హీరోలు అంతగా ఆకట్టుకోరు. కానీ చంద్రహాస్ బాగున్నాడు. ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌తో ఆకట్టుకున్నాడు. అతన్ని రెండు రాష్ట్రాల ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నా. అలాగే కుటుంబ సభ్యులు ఆయన ఎలా ఎదగాలని కోరుకుంటున్నారో ఆ స్థాయికి చంద్రహాస్ చేరుకోవాలని బెస్ట్ విషెస్ అందిస్తున్నానని అన్నారు.

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ మాట్లాడుతూ, 'మా రామ్‌నగర్ బన్నీ' ఫస్ట్‌లుక్, గ్లింప్స్ రిలీజ్ కార్యక్రమానికి అతిథిగావచ్చిన తెలంగాణ అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి థాంక్స్ చెబుతున్నా. రెండేళ్లక్రితం ఈ సినిమా అనౌన్స్ చేసినప్పుడు ఆటిట్యూడ్ చూపిస్తున్నాడు అనికామెంట్స్ చేశారు. నేను సినిమాల్లో ఒకలా, బయట మరొకలా బిహేవ్ చేయను. నా మనసులో ఏముందో అదే మాట్లాడుతుంటా. అది కొందరికినచ్చలేదు. ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేయాలనే కోరికతో హీరోగా మారాను. అందుకు మా అమ్మానాన్నలు ఎంతో సపోర్ట్ చేశారు. మా నాన్న ప్రభాకర్ పేరు నిలబెట్టేలా కష్టపడతాను. నా ప్రతిభను నా సిని మాల రిజల్ట్ ద్వారానే తెలియ జేయాలని భావిస్తున్నా. ప్రస్తుతం మూడు సినిమాల్లో నటిస్తున్నా. వాటిలో ఫస్ట్ మూవీగా రామ్‌నగర్ బన్నీ మీ ముందుకు రాబోతోంది. నెక్స్ట్ మంత్ అక్టోబర్‌లోనే మా సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఇక నుంచి రెగ్యులర్‌గా మా మూవీ అప్డేట్స్ ఇస్తాం. అందరికీ కనెక్ట్ అయ్యే మూవీ ఇది. ఒక ఫ్లోలో వెళ్తుంటుంది. యూత్, ఫ్యామిలీ ఆడి యెన్స్ అందరికీ నచ్చుతుంది. రామ్‌నగర్ బన్నీ అనేది ఏ భాషలో సినిమా రిలీజ్ చేసేనా కనెక్ట్ అయ్యే టైటిల్. ప్రజల్ని ఎంటర్‌టైన్ ఎలా అనిపించిందో వాళ్ల బాధలో ఉన్నప్పుడు నావంతు సాయంగా వాళ్లకు సంతోషాన్ని పంచాలనిపించి నా కొద్ది పాటి సంపాదనలో వీలైనంత తెలంగాణ, ఏపీ సీఎం రిలీఫ్‌ఫండ్‌కు ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. మా కలెక్షన్‌లో 10శాతం సహాయం అందిస్తాం. మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# 'మోగ్లీ' పోస్టర్ రిలీజ్



**పీపుల్ మీడియా** ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వప్రసాద్ వినాయక చతుర్థి శుభ సందర్భంగా ఎక్స్‌యిటింగ్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. తనతొలి చిత్రం కలర్ ఫొటోతో జాతీయ మీడియా అవార్డును గెలుచుకున్న దర్శకుడు సందీప్‌రాజ్, ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో లవ్‌స్టోరీ కోసం యంగ్ ట్యాలెంటెడ్ రోషన్‌కానకాలతో కలిసి పనిచేయబోతున్నారు. యంగ్ నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ సందీప్‌రాజ్, ఈ సినిమా కోసం మరొక అద్భుతమైన కథను రెడీ చేశారు. రోషన్ కనకాల, తన పెర్ఫార్మెన్స్, డ్యాన్స్‌లతో ప్రశంసలు అందుకున్నారు. మోగ్లీ పేరుతో రాబోతున్న ఈ చిత్రంలో యూనిక్ రోల్‌లో కనిపించనున్నారు. రోషన్ కనకాల వెస్ట్ ధరించి, సాలిడ్ ఫిజిక్, దట్టమైన అడవిలో గుర్రంతో పాటు చిరునవ్వుతో కనిపించిన ఫస్ట్‌లుక్ పోస్టర్ అదిరిపోయింది. విజువల్‌గా పోస్టర్ కట్టిపడేసింది. ఈ చిత్రానికి ప్రముఖ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు, కలర్‌ఫొటోకు సక్సెస్‌ఫుల్ ఆల్బమ్ అందించిన కాలభైరవ సంగీతం సంది స్తున్నారు. బాహుబలి 1 అండ్ 2 ఆర్ ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ ప్రాజెక్ట్‌లకు చీఫ్ అసోసి యేట్ సినిమాటోగ్రాఫర్ రామ మారుతి ఎమ్, సినిమాటోగ్రఫీ నిర్వహి స్తారు. కలర్ ఫొటో, మేజర్, ఆఫ్ కమింగ్ గూఢచారి 2 హిట్ చిత్రాకు ఎడిటర్ అయిన పవన్‌కళ్యాణ్ ఈ చిత్రానికి ఎడిట్ చేయనున్నారు. 'మోగ్లీ'ని 2025 సమ్మర్‌లో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.



# శరవేగంగా 'జాక్ - కొంచెం క్రాక్'

**సిద్ధు జొన్నలగడ్డ..** రీసెంట్‌గా డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్ టిల్లు స్క్వేర్‌తో బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఈయన కథానాయ కుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ : బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందు తోన్న తాజా చిత్రం 'జాక్'- కొంచెం క్రాక్' ట్యాగ్ లైన్. విలక్షణమైన సినిమాలు చేయడానికి ఇష్టపడే సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో మరో కొత్త జోనర్ మూవీగా జాక్ తెరకెక్కుతుంది. ఆడియెన్స్‌కు ఓ సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించే చిత్రంగా ఇది రూపొందుతోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్. ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లో జరుగుతోన్న షెడ్యూల్‌లో ప్రకాష్‌రాజ్, నరేష్, బ్రహ్మాజీ తదితరులతో హిలేరియస్ కామెడీ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. వీరితోపాటు సిద్ధు తిరుగులేని కామెడీ టైమింగ్ ప్రేక్షకులకు తిరుగలేని ఎంటర్‌టైన్మెంట్‌ను అందించనుంది.

ఇప్పటి వరకు 80శాతం చిత్రీకరణ పూర్తయింది. నేపాల్‌లో [illegible] షెడ్యూల్‌ను చిత్రీకరించడానికి [illegible] చేస్తున్నారు. ఈ షెడ్యూల్‌ను సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభించనున్నారు. అచ్చు రాజమణి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. సరికొత్త జోనర్, ఫ్రెష్ కామెడీ, వావ్ అనిపించే సౌండ్ ట్రాక్‌ను అచ్చు రాజమణి సిద్ధం చేస్తున్నారు. సినిమాపై మంచి అంచనాలున్నాయి. జాక్ చిత్రంలో సిద్ధు జొన్నలగడ్డ టైటిల్‌ను పోషిస్తున్నారు. తనే క్రాక్ గాడు ఎందుకుంటాడనేదే తెలియాలంటే మాత్రం సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.


# 'శ్వాగ్' నుంచి 'గువ్వగూటి లో' సాంగ్



**కింగ్ ఆఫ్ కంటెంట్** శ్రీ విష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి కాంబో 'శ్వాగ్' హిలేరియస్ టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేశారు. టీజర్‌లో శ్రీ విష్ణు క్యారెక్టర్స్‌లో, డిఫరెంట్ టైమ్‌లైన్‌లలో అద్భుతంగా అలరించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్‌సాగర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఫస్ట్ సింగిల్ సింగరో సింగ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రం నుండి సెకండ్ సింగిల్ - గువ్వ గూటిలో విడుదల చేశారు. యయాతి డాన్స్‌ట్రూప్ హెడ్‌గా శ్రీ విష్ణు అదరగొట్టారు. ఈ పాట 80,90ల స్టయిల్ విజువల్ ఎసెన్స్, రెట్రో బీట్‌లు, స్టైలిష్ కొరియోగ్రఫీతో వింటేజ్ నాస్టాల్జిక్ డ్రైవ్ ప్రజెంట్ చేస్తోంది.

వివేక్‌సాగర్ రెట్రో - కంపోజింగ్, భువనచంద్ర ఆకట్టుకునే లిరిక్స్ కంప్లీట్ చేశాయి. మనో, గీతామాధురి, స్నిగ్ధాశర్మల డైనమిక్ వోకల్స్‌తో ఎనర్జిటిక్‌గా పాడారు, ట్రాక్ కన్నుల విందుగా ఉంది. రెట్రో -స్టైల్‌డ్యాన్స్ మూవ్‌లకు శిరీష్‌కుమార్ కొరియోగ్రఫీ చేశారు.

కలర్‌ఫుల్ జాతర నేపథ్యంలో సెట్ చేయబడిన గువ్వగూటిలో సాంగ్ ప్రత్యేకించి గణేష్ చతుర్థి పండక్కి ట్రీట్ కాబోతోంది. ఈ చిత్రంలో రీతూవర్మ హీరోఇన్‌గా నటిస్తుండగా, మీరా జాస్మిన్, సునీల్, దక్షనాగార్కర్, శరణ్యప్రదీప్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రాఫర్ కాగా, వివేక్‌సాగర్ సంగీతం అందిస్తున్నారు. జిఎం ఆర్ట్ డైరెక్టర్ కాగా, నందు మాస్టర్‌స్టంట్స్ నిర్వహిస్తు న్నారు. శ్వాగ్ అక్టోబర్ 4న థియే టర్లో విడుదల కానుంది.



క్రితి సనన్

# '6 జర్నీ' టీజర్ లాంచ్



**పాల్యం శేషమ్మ,** బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం'6 జర్నీ'. రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యారెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బసీర్ అలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్ కార్యక్రమాలకు సిద్ధమైన ఈ సినిమాను త్వరలోనే విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ మూవీ టీజర్‌ను పటేల్ రమేష్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో..

పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, 'సినిమా టీజర్‌ను లాంచ్ చేయడం ఆనందంగా వుంది. నిర్మాత రవిప్రకాష్ రెడ్డి, దర్శకుడు బషీర్, సినిమా టీంకు ఆల్‌ది బెస్ట్. టీజర్ చాలా బాగుంది. విజువల్స్, ఆర్ఆర్ బాగున్నాయి. సినిమా టీంకు ది బెస్ట్' అని అన్నారు.

దర్శకుడు బసీర్ మాట్లాడుతూ, మా అందరినీ ఆశీర్వదించేందుకు వచ్చిన రమేష్ రెడ్డి అన్నకి వెంకట్ రెడ్డి అన్నకి, ప్రతాప్ రెడ్డి అన్నకి థాంక్స్. మా కోసం వచ్చిన మీడియా వారికి థాంక్స్. మా హీరో సమీర్ ఎంతో కష్టపడి నటించారు. రవిప్రకాష్ రెడ్డి ఈ మూవీని ముందుండి నడిపించారు. మా హీరోయిన్లు అద్భుతంగా నటించారు. టేస్టీ తేజ ఎనర్జీతో నటించారు. నాకు ఇంతమంచి ఛాన్స్ ఇచ్చిన మా నిర్మాతకు థాంక్స్ అన్నారు.

నిర్మాత రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమా నిర్మించడం, ఇందులో నటించడం ఆనందంగా ఉంది. అందరూ ఎంతగానో సపోర్ట్ చేశారు. సినిమా అద్భుతంగా వచ్చింది. టీజ్ అందరికీ నచ్చేలా ఉంది. చిత్రం కూడా అందరికీ నచ్చుతుంది అని అన్నారు.

సమీర్ దత్తా మాట్లా డుతూ, మా సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన వారందరికీ థాంక్స్. ఈ చిత్రంలో నాకు ఇంత మంచి రోల్‌ను ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. మా నిర్మాత రవి డబ్బులు పెట్టడమే కాదు. ఈ చిత్రంలో మంచి పాత్రను కూడా పోషించారు. బసీర్ సినిమాను అద్భుతంగా తీశారు. టీజర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను అని అన్నారు.

హీరోయిన్ పల్లవి మాట్లాడుతూ,'ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. మా నిర్మాత రవి మాతో పాటు నటించారు. మా కెమెరామెన్ వల్లే నాకు ఈ అవకాశం వచ్చింది అని అన్నారు.

హీరోయిన్ రమ్యారెడ్డి మాట్లాడుతూ, మా కోసం వచ్చిన రమేష్ రెడ్డికి థాంక్స్. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. ఇంత మంచి టీంతో పని చేయడం ఆనందంగా ఉంది. మా నిర్మాత రవి వల్ల ఈ చిత్రం ఇంత బాగా వచ్చింది. మాతో మున్ముందు సినిమాలుతీస్తూ, నటిస్తూఉండాలని కోరుకుంటున్నానన్నారు.

అవంతిక మాట్లాడుతూ, మా నిర్మాత రవి ఈ చిత్రం అద్భుతంగా నటించారు. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. అందరూ చూడండి' అని అన్నారు.

టెస్టీ తేజ మాట్లాడుతూ, నన్నునమ్మి ఇంత మంచిపాత్ర ఇచ్చినందుకు థాంక్స్. బిగ్ బాస్‌షోకి వెళ్లక ముందే ఈ ఆఫర్ వచ్చింది. బిగ్‌బాస్ నుంచి వచ్చాకకూడా మళ్లీషూట్‌లో పాల్గొన్నాను. కొత్త వాళ్లతో చేస్తున్న ఈ సినిమా కోసం మా రవి అన్న బడ్జెట్ గురించి ఎక్కడా ఆలోచించ లేదు అని అన్నారు.

# 'ది మిస్టరీ ఆఫ్ మోక్ష ఐలాండ్' ట్రైలర్ రిలీజ్



**ఆశుతోష్ రానా,** ప్రియా ఆనంద్, నందు, సోనియా అగర్వాల్, తేజస్విని మడివాడ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ 'ది మిస్టర్ ఆఫ్ మోక్ష ఐల్యాండ్'. హాట్ స్టార్ స్పెషల్స్‌గా ఈ సిరీస్ ఈ నెల 20 వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్‌కు అనిష్ యోహాన్ కురువిల్లా దర్శకత్వం వహించారు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'ది మిస్టర్ ఆఫ్ మోక్ష ఐలాండ్' సిరీస్ ట్రైలర్‌ను ఈ రోజు రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగిస్తోంది.

'ది మిస్టర్ ఆఫ్ మోక్ష ఐలాండ్' ట్రైలర్ ఎలా ఉందో చూస్తే- నికోబార్ ఐలాండ్స్‌లో ఉన్న ప్రైవేట్ ఐలాండ్ మోక్షను విజిట్ చేసేందుకు వెళ్తారు. మోక్ష ఐలాండ్ లోని ప్రతి జీవాన్ని, ప్రతి మార్గాన్ని డాక్టర్ విశ్వక్ సేన్ సృష్టిస్తాడు. అతనికి ప్రతిబింబం లాంటిదే ఈ ఐలాండ్ . అలాంటి దీవిలోకి అడుగుపెట్టిన వారసులకు అనూహ్యమైన ఘటనలు ఎదురవుతుంటాయి. ఒక్కొక్కరుగా చనిపోతుంటారు. వీరి హత్యలకు కారణం ఏంటి? అందమైన మోక్ష దీవిలో ఇలాంటి భయంకరమైన పరిస్థితులు ఎవరు సృష్టిస్తున్నారు. వారసులనే ఎందుకు టార్గెట్ చేశారు? అనే అంశాలతో ట్రైలర్ ఆసక్తిగా సాగింది. 'ది మిస్టర్ ఆఫ్ మోక్ష ఐలాండ్' సిరిస్‌పైకావాల్సినంత క్యూరియాసిటీని ట్రైలర్ క్రియేట్ చేస్తోంది.

# అమ్మాయిల మౌనానికి కారణం



**కొంత మంది అమ్మాయిలు ఆకస్మాత్తుగా మాట్లాడటం తగ్గిస్తారు. పలకరించినా కూడా సరైన సమాధానమివ్వకుండా నిత్యం ఏదో కోల్పోయినట్లు ఉండటం చూసి తల్లిగా ఏం చేయాలో తెలియడం లేదు. ఇటువంటప్పుడు పిల్లలను సాధారణ స్థితికెలా తీసుకురావాలో చెబుతున్నారు నిపుణులు.**

పిల్లలు ఎదుగుతున్నప్పుడు పలురకాల భావోద్వేగాలకు గురవుతుంటారు. చదువులో అనుకున్న ర్యాంకు సాధించలేకపోవడం, ఇంట్లోవాళ్లు అడిగింది ఇవ్వకపోవడం వంటివి ఏవైనా కావొచ్చు. ఇటువంటి సందర్భాల్లో మౌనాన్ని వారెక్కువగా ఆశ్రయిసానతరు. అలాగే ఏదో కోల్పోయిన భావన వాళ్లలో కనిపిస్తుంది. ఈ మార్పును అమ్మానాన్నలే గుర్తించగలగాలి. ఆపై ముందు వాళ్ల మనసు తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ప్రేమగా దగ్గరకు తీసుకుని ఏది ఏమైనా మేమున్నామనే బరోసానివ్వాలి. వాళ్ల మనసులోని మాటను బయటకు చెప్పే ధైర్యాన్నివ్వగలగాలి.

**నిందించకూడదు..** ఏదైనా పొరపాటు జరిగినా, మార్కులు తగ్గినా, అనుకున్న సీటు సంపాదించలేకపోయినా.. పిల్లలను వెంటనే నిందించకూడదు. నిన్ను చదివించడానికి మేమెంత కష్టపడుతున్నాము.. నీకు చదువు వృథా వంటి మాటలతో గాయపరచకూడదు. అప్పటికే వారెంతో ఆందోళన చెందుతుంటారు. అటువంటి సమయంలో వారికి వేదన కలిగిస్తే కుంగుబాటుకు దారితీసే ప్రమాదం లేకపోలేదు. అలా కాకుండా మరోసారి ప్రయత్నిస్తే అనుకున్నది సాధించగలమనే ధైర్యాన్నిస్తే మంచిది. ప్రతి చిన్న విషయాన్ని ప్రతికూలతగా ఆలోచించకుండా సానుకూల ధోరణి అలవడేలా చేయాలి. అప్పుడే వారిలో తిరిగి మరోసారి కృషి చేద్దామనే ఆలోచన మొదలవుతుంది.

**స్ఫూర్తి నింపాలి...** ఏ విషయాన్నైతే తమ సమస్యగా భావిస్తున్నారో దాన్ని పరిష్కరించుకునే పలు మార్గాలను వారెదుట ఉంచాలి. తీరని సమస్య అంటూ లేదని అవగాహన కలిగించాలి. ఇవన్నీ వారిలోని ఆత్మన్యూనతను దూరం చేసి, ప్రేరణ పొందేలా చేస్తాయి. అంతేకాదు, దేన్నైనా సాధించగలిగే సామర్థ్యం నీలో ఉందంటూ ఉత్సాహపరచాలి. గతంలో తను చేసిన సాధనలను గుర్తు చేసి ప్రశంసించాలి. ప్రతిభను మెచ్చుకుంటూ.. ముందడుగు వేసేలా ప్రోత్సహిస్తే చాలు. చదువులోనే కాదు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకూ ఎదురు నిలిచి పోరాడే తత్వాన్ని నేర్చుకుంటారు. అనుకున్నవన్నీ సాధించి విజేతలుగా నిలుస్తారు.

# కాళ్లు లేకపోయినా ప్రపంచ రికార్డు

**వైకల్యంతో పుట్టిందని.. ముళ్ల పొదల్లోకి విసిరేస్తే.. విధి ఆమెను అమెరికా దంపతులకు దత్త పుత్రికను చేసింది. వైకల్యాన్ని ఓడించి ఆమె ట్రాక్‌పై నిలిచింది. రెండు చేతులపై శరీరాన్ని బ్యాలెన్స్ చేస్తూ స్కేటింగ్ చేసి తాజాగా ప్రపంచ రికార్డుకెక్కింది. కాళ్లు లేకపోయినా తన వేగానికి పరిమితి లేదంటున్నా 'కాన్యా సేసర్' గూర్చి తెలుసుకుందాం..**

1992, సెప్టెంబరు థాయ్‌లాండ్‌లో మధ్యాహ్న సమయం. పాక్‌చోంగ్‌కు సమీపంలో ఒకామెకు పసిబిడ్డ ఏడుపు వినిపించి వెతికింది. రోడ్డు పక్క ముళ్లతుప్పల్లో ఓ గులాబీరంగు మూట కనిపిస్తే పరుగున వెళ్లి తీసింది. అందులో కాళ్లు లేకుండా, చేతివేళ్లన్నీ అతుక్కొని, ముఖమంతా మురికితో ఒళ్లంతా గాయాలతో కనిపించిన పసిపిల్లను చూసి ఉలిక్కిపడిందామె. ఆ ప్రాంతంలో గ్యాంగ్‌స్టర్స్ పసివాళ్లను కిడ్నాప్ చేసి కాళ్లూ, చేతులూ తొలగించి బిక్షాటనకు పంపుతుంటారు. ఆ శిశువును కూడా అలా చేశారేమోననే అనుమానం వచ్చిందామెకు. వెంటనే ఆ పసిపాపతో పోలీసు స్టేషన్‌కు పరిగెత్తిందామె. పరిశీలనలో పుట్టుకతోనేకాళ్లు లేవని తెలిసింది. ప్రాథమిక చికిత్స నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలిస్తే అక్కడి సిబ్బంది ఒకామె ఆ బిడ్డను అయిదేళ్లు సాకింది. ముళ్ల పొదల మధ్య నా జీవితం మొదలైంది. మూటగా కట్టి పడి ఉన్న నేను ఏడవకపోయి ఉంటే ఈ జీవితం దొరకేది కాదేమో. నా అసలు తల్లిదండ్రులను కనిపెట్టడానికి పోలీసులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఆ తర్వాత అమెరికాకు చెందిన జానె, డేవిడ్ సేసర్ దంపతులు నన్ను దత్తత తీసుకున్నారు. వాళ్ల ఇద్దరి పిల్లలతో కలిపి నన్నూ ఎంతో ప్రేమగా పెంచారు. బాల్యమంతా పోర్ట్‌ల్యాండ్‌లో గడిచింది. అతుక్కుని ఉండే నా చేతివేళ్లకు సర్జరీలు చేయించారు. నా ఎడమ చేతికిప్పుడు మూడు వేళ్లే మిగిలాయి. నిత్య ఉత్సాహంగా ఉండే నన్ను క్రీడల్లో చేర్చాలనుకుంది అమ్మ' అంటుంది కాన్యా.

స్కేట్‌బోర్డుపై.... కాన్యాను మొదట చీర్లీడింగ్ స్క్వాడ్‌లో చేర్చారు. పదోతరగతిలోకి వచ్చేసరికే వీల్‌చైర్ రేసింగ్, రగ్బీతోపాటు ఈత, సర్ఫింగ్, స్నోబోర్డింగ్, స్లెడ్జ్ హాకీల్లో కాన్యా సాధనలెన్నో చేసింది. ఆ తర్వాత పారాలింపిక్ ట్రాక్ రేసింగ్ అథ్లెట్‌గా జాతీయస్థాయి ఛాంపియన్‌సిప్ పోటీల్లో పాల్గొని పతకాలు దక్కించుకుంది. ప్రపంచంలో మూడవ వేగవంతమైన మహిళగా నిలిచింది. 2012లో స్విట్జర్లాండ్‌లో జరిగిన ట్రాక్‌రేసింగ్ ప్రపంచకప్‌లో అర్హతనూ సాధించింది. క్రీడలన్నింటిలోనూ ప్రతిభ ప్రదర్శించి ఆల్‌స్టార్ అవార్డు అందుకుంది. హాలీవుడ్ సినిమాలు బేబీలాన్, ద కీపర్‌ల్లో నటించింది. పలు టివి షాల్లో పాల్గొంది. అడిడాస్, సెఫోరా వంటి పలు ప్రముఖ సంస్థలకు మోడల్‌గా పనిచేసింది. న్యూయార్క్ ఫ్యాషన్‌వీక్‌లో ర్యాంప్ వాక్ చేసింది. ఓసారి స్నేహితుడు స్కేట్ బోర్డ్‌పై సాధన చేయడం చూసి ఆ నరకీడపై కాన్యా మనసు పారేసుకుంది. పట్టుదలగా సాధన చేసి అందులోనూ నైపుణ్యాలను సంపాదించింది. ఈ క్రీడలో 2019 నుంచి జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీలకెళ్లి పతకాలనూ అందుకుంది. కాలిఫోర్నియాలో తాజాగా 19.65 సెకన్లు స్కేట్‌బోర్డుపైన రెండు చేతులపై శరీరాన్ని బ్యాలెన్స్ చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకుంది. ఆకాశమే హద్దుగా స్కేట్‌బోర్డ్‌పై విన్యాసాలతో, పలురకాల క్రీడల్లో ప్రతిభను ప్రదర్శిస్తూ నాలాంటివారందరినీ గర్వపడేలా చేయగలుగుతున్నా. అంతా నాకు వైకల్యం అంటే, నేను మాత్రం ఇది నా ప్రత్యేకతనే చెబుతాను. మనసుకు నచ్చింది. చేస్తే ఏదైనా సాధించొచ్చు. దొరికిన ఈ చిన్న జీవితాన్ని సంతోషంగా గడపాలని చెప్పే 31 ఏళ్ల కాన్యా తనలాంటి వారందరికీ స్ఫూర్తిదాయకం కదూ.





# గిన్నె మాడిందా..

వంటచేసేటప్పుడు కొన్నిసార్లు పాత్రలు మాడిపోవడం సహజం. ఇవి ఓ పట్టాన వదలవు కూడా. ఈ చిట్కాలతో వాటిని మెరిసేలా చేసేయొచ్చిలా..

నిమ్మలోని ఆమ్లాలకు మరకల్ని తొలగించే గుణం ఉంది. నిమ్మచెక్కను ఉప్పులో అది.. నానబెట్టిన పాత్రలను రుద్దాలి. మూడు మరకలు సులభంగా వదిలిపోతాయి.

బ్రేకింగ్ సోడాను నీటిలో కలిపి పేస్టులా చేసుకోవాలి. దాన్ని మాడిన గిన్నెలకు పట్టించి పది నిమిషాల తరవాత శుభ్రం చేస్తే మరకలు వదులుతాయి.

మాడిన గిన్నెను స్టౌవ్ మీద పెట్టి అందులో నీళ్ల, కొద్దిగా ఉప్పు వేసి అది కరిగే వరకూ మరిగించాలి. తరువాత స్క్రబ్బర్‌తో రుద్దితే మాడిన మరకలు కనిపించవు.

# వానల్లో పెద్దవాళ్ల కోసం !

**ఇంట్లో అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల** ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు మారుతున్న సీజన్ తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకొంటూ పరిరక్షించాలి. వర్షాకాలంలో వారినెలా సంరక్షించాలో చూద్దాం.

కాచి చల్లార్చిన లేదా గోరువెచ్చని నీటిని తరచూ తీసుకోవడం అలవాటు చేయాలి. సాధారణ వర్షా కాలంలో నీటి ద్వారా కలరా, టైఫాయిడ్, డయేరియా వంటి అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది. దీని నిరోధించాంటే వేడి నీటిని మాత్రమే తాగాలి. స్నానానికి కూడా గోరు వెచ్చని నీటిని ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు ఉండాలి. రయిన్‌కోటు వంటి ఏర్పాట్లు ఉండేలా జాగ్రత్త పడాలి.

వ్యాధులెక్కువగా ప్రబలే సీజన్ కావడవంతో వ్యాధినిరోధక శక్తిని పెంచేలా ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు, అతి చల్లదనం. తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు అతి చల్లదనం, తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం, దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇవ్వాలి. తీపి, నూనె పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలి. ఇంటి భోజనానికి పెద్దపీట వేసేలా చూడాలి. తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు సహా పీచు ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యతనివ్వాలి. దీంతో జీర్ణశక్తి మెరుగుపడుతుంది. త్వరగా అనారోగ్యాలు దరిచేరవు.



వీరు విశ్రాంతి తీసుకునే గది, దాని చుట్టు పక్కల పరిశుభ్రంగా ఉండాలి. గదికి సమీపంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడాలి. లేదంటే వాటిపై దోమలు పెరిగే ప్రాదం ఉంది. గదిలో వెలుతు ఉండేలా చూడాలి. ఇండోర్ ప్లాంట్స్ పెంపకం మంచిది. వీరు నిద్రపోయే గది వెచ్చగా ఉంటే రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. దోమ లెక్కువగా ఉండే ప్రాంతమైతే ఈ సీజన్ లో కిటికీలకు నెట్ వేయడం మంచిది. లేదంటే దోమకాటు కూడా తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుంది.

# చాపింగ్ బోర్డుతో..

ఫొటోలో చూపినట్లుగా బాక్స్ మాదిరిగా ఉంటుంది బోర్డు. పైన కాయగూరలు కట్ చేసుకోవడానికి వీలుగా చాపింగ్ బోర్డులా, బాక్స్ ఓపెన్ చేస్తే.. అందులో చాకులు, వివిధ రకాల స్లైసర్స్ అమర్చునేందుకు ప్రత్యేక అరలుంటాయి. ఇక ఈ బోర్డుకు మధ్య భాగంలో ఉన్న అటాచ్‌మెంట్‌ని తొలగించి..దాని స్థానంలో వివిధ రకాల స్లైసర్స్‌ని అమర్చుకొని.. ఉపయోగించుకోవచ్చు. ఇక బాక్స్ అడుగుబాగంలో జాలీ తరహా ఫోల్డబుల్ బాక్స్ ఒకటి చాపర్ కు అనుసంధానమై ఉంటుంది. కట్ చేసిన కాయగూరల్ని ఇందులో వేసుకొని శుభ్రం చేసుకోవచ్చు. ఇలా ఒక చాపింగ్ బోర్డుతో ఎన్నో రకాల పనులు చేసుకోవచ్చు.

# పండ్లే చిత్రాలైతే..

చేతులు అద్భుతాలు చేస్తే..
ఇలా పండ్లూ, కూరగాయలే చిత్రాలవుతాయి. మనసుకు రెక్కలొచ్చి ఎక్కడికో వెళ్లిపోతుంది. కళ్లు ఆశ్చర్యానందాలతో రెట్టింపు అవుతాయి. ఇలాంటి రకరకాల భావాలు ఒకేసారి కలగడానికి కారణం. జపనీస్ కళాకారిణి టొమోకో సాటో చేతి నుంచి జాలువారిని చిత్రాలే. ఫ్రూట్ కార్వింగ్ కనువిందు చేస్తుందని తెలుసుగానీ.. మరీ ఇంత అందంగా, అపురూపంగా ఉంటుందంటే ఇంకా నమ్మబుద్ధ కావడం లేదు కదా..























ఆధ్యాత్మికం

# విఘ్నేశ్వరుడు

**విఘ్నేశ్వరుడు విఘ్నాలను** తొలగించే విఘ్నేశ్వరుడి జన్మదినమే వినాయకచవితి. ఏటా భాద్రపద మాసంలో శుక్లపక్ష చవితి రోజున దేశవ్యాప్తంగా ఈ పర్వదినానినన కన్నుల పండుగగా జరుపుకొంటారు. భారతీయ సమాజంలో వినాయకచవితికి విశిష్టమైన ప్రాముఖ్యం ఉంది. అది దంపతుల ప్రథమ కుమారుడైన వినాయకుడిని పూజించనిదే ఏ పనీ ప్రరాంభించరు. గణనాథుని కృప ఉంటే అన్నీ విజయాలే లభిస్తాయనేది ప్రజల విశ్వాసం. జోత్యతిషశాస్త్రం ప్రకారం విఘ్నేశ్వరుడి ఆరాధనలోకుజుడు, బుధుడు, కేతు గ్రహాల అనుగ్రహ సిద్ధి ఉంటుంది. విఘ్నేశ్వరుడు ధూమకేతు గణాధ్యక్షుడు, మోక్ష కారకత్వానికి అధినాయకుడు కావడంతో కేతు గ్రహానికి అధిపతి అయ్యాడని, బుధుడి అనుగ్రహంతో విద్య, జ్ఞానప్రాప్తి, వ్యాపారాభివృద్ధి కలుగుతుందని, అలాగే, కుజ గ్రహం అనుగ్రహం వివాహ, అన్యోన్య దాంపత్యానికి చిహ్నం. ఒక్క పార్వతీ తనయుడిని ఆరాధించడం వల్ల ఈ మూడు గ్రహాల అనుగ్రహం పొందవచ్చని జ్యోతిషశాస్త్రం పేర్కొంటోంది. విఘ్నాలు తొలగాలన్నీ, దృష్టి దోషములు పోవాలన్నా, ఆటంకాల నుంచి రక్షణ పొందాలన్నా, విద్య, బుద్ధి, సిద్ధి ప్రాప్తి కలగాలన్నా, బుద్ధి వికాసానికి వ్యాపారాభివృద్ధికి, మోక్ష ప్రాప్తికి విఘ్నేశ్వరుడి ఆరాధన కచ్చితంగా చేయాలని పురాణాలు చెబుతున్నాయి.



# గుండె ఆరోగ్యానికి..

**ప్రత్యేకించి మహిళలు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే నెలసరి సమస్యల్ని తగ్గించుకోవడం,** పిసిఒఎస్‌ను అదుపు చేసుకోవడంతో పాటు మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలంటున్నారు నిపుణులు.

వ్యాయామం ఎలాంటి సమస్యకైనా విరుగుడుగా పనిచేస్తుంది. ఎక్సర్‌సైజ్ చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తగ్గయి అని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అందుకే క్రమం తప్పకుండా వర్కవుట్‌ను రొటీన్‌లోన భాగం చేసుకోవడం మంచిది. రోజూ కనీసం పది వేల అడుగులు వేయడం, మెట్లెక్కడం, భోజనం తర్వాత కాసేపు నడవడం.. ఇలా శరీరానికి కాస్త శ్రమ కలిగించినా చక్కటి ఫలితం ఉంటుంది.



ం గుండె ఆరోగ్యంగా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం కూడా కీలకమే. ఈ క్రమంలో ఎత్తును బట్టి ఎంత బరువు (బిఎంఐ) ఉండాలో నిర్ధారించుకోవాలి. మీ బిఎంఐ ఎంతో తెలుసుకొని.. మీరు బరువు పెరగాలా, తగ్గాలా, దానికోసం ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి. ఎలాంటి వ్యాయామాలు చేయాలి? వంటి విషయాలనీనన నిపుణులను అడిగి తెలుసుకుంటే మంచిది. ఇలా బిఎంఐని లఅదుపులో ఉంచుకోవడం వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం 32 శాతం తగ్గుతుందట. రక్తంలో చక్కెర స్థాయులు బిపి ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం వల్ల ఏమైనా హెచ్చుతగ్గులుంటే డాక్టర్ సలహా మేరకు వాటిని అదుపు చేసుకోవచ్చు. చిరుతిండ్లు నూనె సంబంధిత పదార్థాలంటే ఎవరికైనా ఇష్టమే! కానీ వాటిని అమితంగా తీసుకుంటే మాత్రం బరువు పెరిగిపోయి తద్వారా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఇలాంటి ఆహార పదార్థాలను మితంగా తీసుకోవడం లేదా వీటిని పూర్తిగా పక్కన పెట్టేయడం మంచిదంటున్నారు నిపుణులు. శరీరానికి తగిన పని చెప్పకుండా గంటల తరబడి ఒకేచోట కూర్చుండిపోయే వారిలో గుండె జబ్బులు, మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువని చెబుతున్నాయి అధ్యయనాలు, కాబట్టి శరీరానికి తగినంత వ్యాయామం అందేలా జాగ్రత్తపడాలి.

# రుచికరమైన బిస్కెట్లు ..

బిస్కెట్లలో బోలెడన్ని రకాలుంటాయి కదూ! తమ తమ ఇష్టాలను బట్టి నచ్చేవి కొనుక్కుంటారు. అంతే తప్ప బిస్కెట్లు మన తయారు చేసుకోవడం కొంచెం తక్కువ. కానేఈ గోధుమపిండితో చేసే డైజెస్టివ్ బిస్కెట్లు చాలా సులువుగా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీని కోసం స్వచ్ఛమైన గోధుమపిండి అరకిలో, పలు, పంచదార, రవ్వ, ఎండు కొబ్బరి ఒక్కోటీ కప్పు చొప్పున, సోంపు ఒకటిన్నర స్పూన్, నెయ్యి 3 టేబుల్ స్పూన్లు తీసుకోవాలి.

ఒక పాత్రలో ఈ పదార్థాలు అన్నిటినీ వేసి బాగా కలపాలి. మెత్తటి ఈ పిండితో కొంచెం మందమైన రొట్టెలు చేయాలి. దాని ఈద గ్లాసు లేదా మూతతో నొక్కి గుండ్రటి ఆకృతులు వచ్చేలా కట్ చేయాలి. వాటి మీద ఫోర్క్‌తో గుచ్చి, రంధ్రాలు చేయాలి అన్నీ పూర్తయ్యాక. కాగుతున్న నూనెలో వేయించుకంఉటే సరి. కరకరలాడే బిస్కెట్లు తయారైపోతాయి. ఇవెంతో రుచీ, ఆరోగ్యం కూడా. నిచ్చతే మీరూ చేసి చూడండి. పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టంగా తింటారు. ఇవి చాయ్‌లోకి మరింత బాగుంటాయి.





## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో..
## బోణీ కొట్టిన భారత్ హాకీ టీమ్

**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్‌లో కాంస్యంతో చరిత్ర సృష్టించిన భారత్ పురుషుల హాకీ జట్టు మరో టైటిల్ వేటను విజయంతో మొదలెట్టింది. విశ్వ క్రీడల తర్వాత ఆడుతున్న తొలి టోర్నీలో పంజా విసిరింది. ఆదివారం ప్రారంభమైన ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024లో టీమిండియా బోణీ కొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ అద్భుతంగా ఆడి 3-0తో చైనాను చిత్తుగా ఓడించింది. ఆట ఆరంభంలోనే చైనా ఆటగాళ్లు కౌంటర్ అటాక్‌తో భయపెట్టారు. కానీ భారత్ డిఫెన్స్ వాళ్లను సమర్థవంతంగా అడ్డుకుంది. అభిషేక్ సింగ్5వ నిముషంలోనే గోల్ కొట్టి భారత్ ఆదిక్యాన్ని 1-0కు పెంచాడు. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచలేకపోయాడు. అయితేనేమి ఆ వెంటనే సుఖ్‌జీత్, ఉత్తమ్‌లు తలా ఒక గోల్‌కొట్టడంతో భారత్ 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆఖర్లో చైనా ఆటగాళ్లు గోల్ కొట్టేందుకు ఎంతో ప్రయత్నించి పెనాల్టీ కార్నర్‌లతో పరువు కాపాడుకోవాలని చూశారు. కానీ భారత్ డిఫెన్స్ వాళ్ల ఎత్తులను చిత్తు చేసింది. తర్వాతి మ్యాచ్‌లో భారత్ జట్టు ఈ నెల 9వ తేదీన జపాన్‌తో తలపడనుంది.



## టి20 సిరీస్ ఆసీస్ క్లీన్ స్వీప్
### స్కాట్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. ఎడిన్‌బర్గ్ వేదికగా స్కాట్లాండ్‌తో జరిగిన మూడో టీ20లో 6 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆసిస్ క్లీన్‌స్వీప్ చేసింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాటిష్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. స్కాట్లాండ్ బ్యాటర్లల్లో బ్రాండెన్ మెక్‌కల్లమ్ 56 పరుగులతో అర్థ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో కామెరూన్ గ్రీన్ 3 వికెట్లతో సత్తా చాటగా, హార్డీ, అబాట్ తలా రెండు వికెట్లు సాధించారు. అనంతరం 150 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 16.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయిఛేదించింది. బౌలింగ్‌లో అదరగొట్టిన గ్రీన్, బ్యాటింగ్‌లోనూ దుమ్మురేపాడు. 23 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సల సాయంతో 62 పరుగులతో అర్థ చెంచరీ చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, మార్ష్ 31పరుగులు చేశాడు. స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్లీ క్యూరీ2 వికెట్లుపడగొట్టగా, సోలే, జర్వీన్ తలా వికెట్ సాధించారు. ఇక ఈ సిరీస్‌లో విజయం సాధించిన కంగారులు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మూడు టీ 20, మూడు వన్డేల సిరీస్‌తో ఇంగ్లడ్‌తో ఆస్ట్రేలియా తలపడనుంది.

# పారాలింపిక్స్‌లో ముగిసిన భారత్ పతకాల వేట

### 29 పతకాలతో 18వ స్థానంలో భారత్
### అత్యధికంగా 219 పతకాలతో అగ్రస్థానంలో చైనా
### రెండు, మూడు స్థానాల్లో బ్రిటన్, అమెరికా




**ఢిల్లీ:** పారాలింపిక్స్ గేమ్స్-2024లో భారత్ పతకాల వేట ముగిసింది. ఇందులో భాగంగా ఆదివారం చివరి రోజు పూజా ఓజా చివరి అథ్లెట్‌గా నిలిచింది. ఓజా మహిళల కయాక్ 200 మీటర్ల ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలం కావడంతో పతకాల పోటీ నుండి నిష్క్రమించింది. దీంతో ఈ పారాలింపిక్స్‌లో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 29 వద్ద ముగిసింది. ఇక ఈ పారిలింపిక్స్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్ పతకాల మోత మోగించింది. స్విట్జర్లాండ్, బెల్జియం, దక్షిణ కొరియా, టర్కీ, అర్జెంటీనా అగ్రశ్రేణి దేశాలను ఓడించి పారిస్ పారా గేమ్స్‌ను ప్రపంచంలోని టాప్ 20 దేశాల జాబితాలో భారత్ చేరింది.

ఈ పారాలింపిక్స్‌లో భారత్‌కు మొత్తం 29 పతకాలు లభించగా, ఇందులో 7 స్వర్ణం, 9 రజతం, 13 కాంస్య పతకాలు ఉన్నాయి. పారాలింపిక్స్ పతకాల పట్టికలో భారత్ 18వ స్థానానికి చేరింది. ఈ పాలింపిక్స్‌లో 219 పతకాలతో (స్వర్ణం 94, రజతం 75, కాంస్యం 50) చైనా అగ్ర స్థానంలో ఉండగా, 124 పతకాలు (49 స్వర్ణం, 44 రజతం, 31 కాంస్యం)తో బ్రిటన్ రెండో స్థానం, 104 పతకాలతో (36 స్వర్ణం, 41 రజతం, 27 కాంస్యం) అమెరికా మూడో స్థానంలో నిలిచింది. ఈ ఈవెంట్‌లో విజయం సాధించడానికి పోటీ పడిన పాకిస్తాన్ పతకాల పట్టికలో 79వ స్థానంతో ముగించింది. ఇక పారాలింపిక్స్‌లో భాగంగా భారత్‌కు మరో స్వర్ణ పతకం, కాంస్య పతకం లభించింది. దీంతో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 29కి చేరింది. పురుషుల జావెలిన్ త్రో ఎఫ్-41 విభాగంలో నవదీప్ సింగ్ ఈ గోల్డ్ మెడల్‌ను దక్కించుకున్నాడు. అయిత అనూహ్య పరిణామాల నేపథ్యంలో నవదీప్‌కు ఈ స్వర్ణ పతకం చేరింది. భారత్ కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారు ఝామున జరిగిన ఫైనల్లో 47.32 మీటర్ల త్రో విసిరిన నవదీప్, తొలుత రెండో స్థానంలో నిలిచి రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇదే విభాగంలో ఇరాన్‌కు చెందిన అథ్లెట్ సదేగ్ బీత్ సయా 47.64 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. అయితే అంతర్జాతీయ పారాలింపిక్స్ కమిటీ నిబంధనలు ఉల్లంఘించినందుకు సదేగ్‌పై అనర్హత వేటు పడింది. ఈ ఈవెంట్‌లో రెండు సార్లు అతడు ఎల్లో కార్డ్ అందుకున్నాడు. ఫలితంగా ఆఖరి రెండో కార్డ్‌తో పతకానికి అనర్హుడయ్యాడు. అనూహ్యంగా అతనిపై వేటు పడటంతో తదుపరి రెండో స్థానంలో నిలిచిన నవదీప్‌కు రజత పతకం కాస్తా స్వర్ణంగా మారింది. కాగా పారాలింపిక్ కమిటీ 8.1 నియమం ప్రకారం క్రీడల్లో అథ్లెట్ దురుసు ప్రవర్తన, రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తులు ప్రదర్శించడం నిషేధం. ఒకవేళ ఈ నిబంధనలను అథ్లెట్లు ఉల్లంఘిస్తే రెండు పసుపు కార్డులు అందుకుంటారు. ఫలితంగా రెడ్ కార్డు (అనర్హత) ఎదుర్కోవాల్సిన ఉంటుంది. ఈ విధంగానే సదేగ్‌పై అనర్హత వేటు పడటంతో భారత్‌కు కలిసొచ్చింది. అలాగే మహిళల టీ13 విభాగంలో సిమ్రన్ శర్మ కంచు మోత మోగించింది. సిమ్రాన్ 200 మీటర్ల టీ 12 ఫైనల్ రేసులో 24.75 సెకన్లలో పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలిచింది. 100 మీటర్ల పరుగు పందెంలో పతకాన్ని చేజార్చుకున్న సిమ్రాన్ 200 మీటర్ల రేసులో సత్తా చాటింది.

**భారత్‌కు స్వర్ణం సాధించింది వీరే**

కాగా పారాలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన భారత్ అథ్లెట్లలో భారత్ అథ్లెట్లలో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో అవనీ లేఖరా, పారా బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో నితేశ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ అంటిల్, పారా ఆర్చరీ పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఓపెన్‌లో హర్విందర్ సింగ్, పారా అథ్లెటిక్స్ పురుషుల క్లబ్ త్రోలో ధరంబీర్, పురుషుల హై జంప్ టీ 64 విభాగంలో పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రో ఎఫ్-41 విభాగంలో నవదీప్ సింగ్ ఉన్నారు.

# దులీప్ ట్రోఫీలో ఇండియా బి విజయం



**ఢిల్లీ:** దులీప్ ట్రోఫీ తొలి మ్యాచ్ నాలుగు రోజుల్లోనే ముగిసింది. బెంగుళూరు వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఇండియా-ఏపై ఇండియా-బి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా-బి బ్యాటర్ ముషీర్ ఖాన్ భారీ శతకంతో 181 పరుగు చేసి విజృంభించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 321 పరుగులు చేసింది. 94 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన జట్టును 56 పరుగులు చేసిన నవదీప్ సైనీ సహకారంతో ముషీర్ ఆదుకున్నాడు. ఇండియా-ఏ బౌలర్లలో ఆకాశ్‌దీప్ 4 వికెట్లు, ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు, ఆవేశ్ ఖాన్ 2 వికెట్లు, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్టు పడగొట్టారు.

### భారీ శతకంతో విజృంభించిన ముషీర్ ఖాన్

ఇండియా-బి బౌలర్లు కలిసికట్టుగా రాణించడంతో ఇండియా-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 231 పరుగులకు ఆలౌట్ అయింది. ముఖేశ్ కుమార్ 3 వికెట్లు, నవ్‌దీప్ సైనీ 3 వికెట్లు, సాయికిషోర్ 2 వికెట్లు, యశ్‌దయాల్, సుందర్ చెరో వికెట్ పడగొట్టారు. ఇండియా-ఏ ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ 37 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఇండియా-ఏ బౌలర్లలో ఆకాశ్‌దీప్ 5 వికెట్లతో రాణించడంతో ఇండియా-బి రెండో ఇన్నింగ్స్‌లో 184 పరుగులకు ఆలౌట్ అయింది. ఖలీల్ అహ్మద్ 3 వికెట్లు, ఆవేశ్ ఖాన్, తనుశ్ కోటియన్ తలో వికెట్ తీసుకున్నారు. ఇండియా-బి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ 61 పరుగులు, సర్ఫరాజ్ ఖాన్ 46 పరుగలతో రాణించారు. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ ఏడు క్యాచ్‌లు పట్టుకున్నాడు. ఇక 275 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దగిన ఇండియా-ఏ ఆది నుండి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ఓటమి పాలైంది. ఆ జట్టు 198 పరుగులకు ఆలౌట్ అయి, 76 పరుగుల తేడాతో పరాజయాన్ని ఎదుర్కొంది. కెఎల్ రాహుల్ 57 పరుగులతో ఇండియా-ఏను ఆదుకునేందుకు విఫలయత్నం చేశాడు. ఆఖర్లో ఆకాశ్‌దీప్ వేగంగా 43 పరుగులు సాధించినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇండియా-బి బౌలర్లలో యశ్ దయాల్ 3 వికెట్లు, ముకేశ్ కుమార్, నవ్‌దీప్ సైనపీ తలో 2 వికెట్టు, నితీశ్‌రెడ్డి, సుందర్ చెరో వికెట్ పడగొట్టారు.



## యుఎస్ ఓపెన్ విజేతగా సబలెంక

**ఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2024 మహిళల ఛాంపియన్‌గా అరీనా సబలెంక నిలిచింది. ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన జెస్సికా పెగులాపై 7-5, 7-5 తేడాతో సబలెంక గెలుపు సాధించింది. దీంతో తన కెరీర్‌లో తొలిసారి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ట్రోఫిని అందుకున్న వెంటనే కోర్టంతా తిరుగుతూ ఆమె ఉద్వేగానికి గురయింది. ప్రపంచ నంబర్ 2 ర్యాంకర్ అయిన సబలెంక గత యూఎస్ ఓపెన్ ఫైనల్స్‌కు చేరినప్పటకీ ఆమె టైటిల్‌ను సాధించ లేకపోయింది.

కోకో గాఫ్ చేతిలో ఓటమి చవిచూసింది. అయితే ఇప్పుడు ఈ యూఎస్ ఓపెన్‌ను గెలిచిన 26 ఏండ్ల బెలారస్ క్రీడాకారిణి సబలెంక తన గ్రాండ్ స్లామ్‌ల సంఖ్యను మూడుకు చేర్చింది. 2023, 2024లో సబలెంక ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ నెగ్గింది.

# వాణిజ్యం

## నేడే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** హెల్త్ అండ్ లైఫ్ ప్రీమియంలపై 18శాతం జిఎస్‌టిని తగ్గించడంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జిఎస్‌టి కౌన్సిల్ అనేక ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి సోమవారం సమావేశం కానుంది. ఇన్సూరెన్స్ ప్రీమియంలపై పన్ను భారాన్ని తగ్గించడానికి దేశవ్యాప్తంగా మద్దతు పెరుగుతున్నప్పటికీ, ప్రయోజనాలు వాస్తవానికి పాలసీదారులకు చేరుతాయా లేదా బీమా కంపెనీల వద్దనే ఉంటాయా అనే దానిపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. జిఎస్‌టిని తగ్గించినప్పటికీ బీమా సంస్థలు ఆర్థిక ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేయకుండా ఉంచవచ్చు. దేశంలోని ఇన్సూరెన్స్ కంపెనీలు కరోనా తర్వాత పాలసీ క్లెయిమ్స్ పెరిగిన వేళ తమ పాలసీ ప్రీమియంలను పెంచాయి. జిఎస్‌టి తగ్గించబడినా కూడా ఈ పద్ధతి కొనసాగు తుందని చాలా మంది మంత్రులు భయపడుతున్నారు. లాభదాయక నిరోధక చట్టాలు ఇకపై సక్రమంగా లేనందున, పన్ను తగ్గింపు పాలసీదారులకు తక్కువ ప్రీమియంలకు దారితీస్తుందనే హామీ చాలా తక్కువగా ఉంది. రూ.50 వేల నుంచి రూ.60 వేల మధ్య వార్షిక ప్రీమియంలతో బీమా పాలసీలకు పన్ను మినహాయింపు అందించడం అనేది చర్చలో ఉన్న ఒక ప్రతిపాదన. ఇది చాలా మధ్యతరగతి కుటుంబాలకు పెద్దగా సహాయం చేయకపోవచ్చు. నలుగురితో కూడిన సాధారణ కుటుంబం తరచుగా రూ.15 లక్షల కవర్‌తో ఆరోగ్య ఈబీమా పాలసీ కోసం దాదాపు రూ.50వేలు చెల్లిస్తుంది. తీవ్రమైన అనారోగ్యం సంభవించిన ప్పుడు ఇది సరిపోదు. సీనియర్ సిటిజన్‌లకు, వయస్సు ఆరోగ్య ప్రమాదాల కారణంగా ప్రీమియంలు మరింత ఎక్కువగా ఉంటాయి. పన్ను ప్రయోజనాల కోసం అటువంటి పరిమితులను సెట్ చేయడం జిఎస్‌టి వ్యవస్థను క్లిష్టతరం చేస్తుంది. ఇది వాస్తవానికి పన్నును సరళీకృతం చేయడానికి ఉద్దేశించబడింది. ప్రస్తుత తరుణంలో ఆరోగ్య బీమాపై జిఎస్‌టి తగ్గింపుతో వచ్చే ఆదాయ నష్టం గురించి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జాగ్రత్తపడుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం కేవలం హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంల నుంచి రూ.8,200 కోట్లకుపైగా వసూలు చేయబడింది.




## టాటా సన్స్ చైర్మన్ యేడాది వేతనం రూ.135 కోట్లు

**ముంబై, సెప్టెంబర్ 8:** టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ వేతనం యేడాదికి రూ.135 కోట్లు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆయన ఈ మొత్తం అందుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 20శాతం అధికం. దేశంలోని ఏ ఇతర కంపెనీ బాస్ కూడా ఇంత మొత్తంలో వేతనం అందుకోకపోవడం విశేషం. టాటా సన్స్ సిఎఫ్ఒ సౌరభ్ అగర్వాల్ కూడా యేడాదికి రూ.30 కోట్లు వేతనం అందుకున్నారు. టాటా గ్రూపులో రెండో అతిపెద్ద వేతనం ఆయనదే. టిసిఎస్, టాటా స్టీల్, తాజ్ హోటల్స్ చీఫ్‌ల కంటే ఆయన వేతనమే ఎక్కువ. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కంపెనీ వార్షిక నివేదికలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. 2016లో టాటా బోర్డులో చేరిన చంద్రశేఖరన్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.113 కోట్లు ఆర్జించారు. ఈ యేడాది రూ.135.32 కోట్లు పొందారు. ఇందులో రూ.121.5 కోట్లు కమీషన్ కాగా, మిగిలిన మొత్తం ఆయన వేతనం. ఇక టిసిఎస్ సిఇఒ కృతివాసన్ వార్షిక వేతనం రూ.25 కోట్లు కాగా, ఐహెచ్‌సిఎల్ హెడ్ పునీత్ చత్వాల్ వేతనం రూ.19కోట్లుగా ఉంది. టాటా స్టీల్ చీఫ్ టివి నరేంద్రన్ యేడాదికి రూ.17 కోట్లు అందుకుంటున్నారు. ఇక టాటా గ్రూపులో అత్యధిక వేతనం అందుకుంటున్న వారిలో టాటా పవర్ సిఇఒ ప్రవీర్ సిన్హా, టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ సునీల్ డిసౌజా యేడాదికి రూ.10 కోట్లు చొప్పున అందుకుంటున్నారు. టాటా కెమికల్స్ సిఇఒ ఆర్ ముకుందన్ రూ.8కోట్లు ఆర్జిస్తున్నారు. టాటా గ్రూపు సిఇఒలకు వేతనంతో పాటు కంపెనీలో వాటాలూ ఉంటాయి. అయితే విప్రో సిఇఒగా వ్యవహరించిన థియరీ డెలాపోర్టే గత ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.167కోట్లు కంపెనీ నుంచి అందుకున్నారు. ఈ మొత్తంలో పరిహార ప్యాకేజీతో పాటు ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్ చెల్లింపులు ఉన్నాయి. దీంతో వేతనం పరంగా చంద్రశేఖరన్ అత్యధిక వేతనం అందుకుంటున్న వ్యక్తిగా నిలిచారు.



**ముంబై, సెప్టెంబర్ 8:** గ్రౌండ్ అయిన విమానాలను తిరిగి సర్వీసులోకి తెచ్చేందుకు స్పైస్‌జెట్ సంస్థ ప్రమోటర్ల పెట్టుబడుల ద్వారా, క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్, వారెంట్స్ రూపంలో రూ.3,200 కోట్లు సేకరించాలని ప్రణాళికలు చేస్తోంది. అయితే అప్పులను తీర్చడానికి గానూ, ఇప్పటికే గ్రౌండ్ అయిన విమానాలను కూడా తిరిగి సర్వీసులోకి తెచ్చేందుకు ఈ ఫండ్స్‌ను సేకరించి, వాటికోసం వాడనున్నట్లు సంస్థ తెలిపింది. అయితే


## అప్పుల కోసం స్పైస్‌జెట్ తిప్పలు!

స్పైస్‌జెట్ ఇన్వెస్టర్ల ప్రజెంటేషన్‌లో రూ.736 కోట్లను ప్రమోటర్ల పెట్టుబడుల ద్వారా, వారెంట్స్‌ను ఇష్యూ చేయడం ద్వారా, వారెంట్స్‌ను ఇష్యూ చేయడం ద్వారా సేకరించాలని, మరో రూ.2500 కోట్లను క్యూఐపి ద్వారా సేకరించాలని ప్రణాళికలు చేస్తున్నట్లు సంస్థ తెలిపింది. అయితే గతేడాదే డిసెంబర్ నెలలో రూ.2,250 కోట్లు సేకరిస్తామని కంపెనీ తెలిపినా, కేవలం రూ.1,060 కోట్లను మాత్రమే ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా సేకరించగలిగింది. ప్రస్తుత రూ.3,200 కోట్ల ఫండ్స్ సేకరణ మాత్రం షేర్‌హోల్డర్ల అనుమతులపై ఆధారపడి ఉంది. కాగా తమ సంస్థలో విమానాలు తగ్గడం, వర్కింగ్ కేపిటల్ ఖర్చులు పెరగడం, ఎయిర్‌పోర్టుల వద్ద ఫిక్స్‌ండ రెంటల్స్ ఉండడం, బకాయిలు లాంటినలు సమస్యలను సంస్థ ఎదుర్కొంటోంది.




## ఐపిఒకు ట్రాఫిక్‌సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్

**ముంబై, సెప్టెంబర్ 8:** ట్రాఫిక్ సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం కంపెనీ ఐపిఒ సెప్టెంబర్ 10 నుంచి 13 వరకు అందుబాటులో ఉండనుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.70గా నిర్ణయించింది. ట్రాఫిక్‌సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్ ఐపిఒ రూ.44.87 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఐపిఒ పూర్తిగా తాజా ఇష్యూగా కంపెనీ వెల్లడించింది. కంపెనీ ప్రమోటర్లుగా జితేంద్ర నారాయణ్ దాస్, పూనమ్ దాస్ ఉన్నారు. ఐపిఒ ప్రారంభానికి ముందే ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ షేర్లపై భారీ స్పందన కనిపిస్తోంది. దీంతో ఐపిఒకు గ్రే మార్కెట్లలో బలమైన స్పందన నమోదైంది. ప్రస్తుతం గ్రేమార్కెట్లో ఒక్కో షేరుపై రూ.80 ప్రీమియం ధర పలుకుతోంది. ఇదే ధర లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే ఒక్కో షేరు మార్కెట్లో రూ.150 ధరకు బలమైన జాబితాను నమోదు చేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే కంపెనీ షేర్లపై బెట్టింగ్ వేసి షేర్లు పొందే దరఖాస్తుదారులు 115 శాతం రాబడిని అందుకుంటారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ షేర్ల లిస్టింగ్ సెప్టెంబర్ 17న ఉంటుందని తెలుస్తోంది.




## వడ్డీరేట్లు సవరించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు

**ముంబై, సెప్టెంబర్ 8:** ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన వినియోగదారులకు షాక్‌ఇచ్చింది. తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. అయితే 3 నెలల కాల వ్యవధి మినహా ఎలాంటి రుణ రేట్లను బ్యాంకు సవరించ లేదు. మూడు నెలల కాలానికి రుణ రేటు 9.25 శాతం నుంచి ఇప్పుడు 9.30 శాతానికి పెరిగింది. ఈ పెంపు సెప్టెంబర్ 7 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంకు తన వెబ్‌సైట్‌లో చూపిస్తుంది. వడ్డీరేట్లు ప్రస్తుతం 9.10శాతం నుంచి 9.45శాతం మధ్య ఉన్నాయి. ఓవర్‌నైట్ వడ్డీరేటు 9.10శాతం, ఒక నెలకు 9.15 శాతం, మూడు నెలల వ్యవధి కాలానికి మాత్రం ఇంతకు ముందు 9.25శాతం ఉండగా, ఇప్పుడు 5బిపిఎస్ పాయింట్ల పెంపుతో 9.30శాతానికి పెరిగింది. ఆరు నెలలకు 9.40శాతం, ఒక సంవత్సరం కాలానికి 9.45శాతం వద్ద ఉంది. ఈ పెంపుదలతో బ్యాంకు నుంచి మూడు నెలల కాలానికి తీసుకునే హోమ్ లోన్, వ్యాపార, వ్యక్తిగత రుణంపై వడ్డీ పెరగనుంది.




## ఈ వారం మార్కెట్ తీరుతెన్నులు

**ముంబై, సెప్టెంబర్ 8:** గడచిన వారం దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండు వారాల పాటు బుల్ జోరును కొనసాగించిన తర్వాత అనూహ్యంగా నష్టాలను చవిచూశాయి. దీనికి ప్రధానంగా అమెరికా మార్కెట్లలో కల్లోలం ప్రధాన కారణంగా నిలిచింది. అయితే ఈక్రమంలో చాలా మంది పెట్టుబడిదారులు రానున్న వారం ఎలా ఉంటాయనే గందరగోళం ఉంది. ఈ క్రమంలో మార్కెట్లను ప్రభావితం చేయనున్న అంశాలను ఇప్పుడు పరిశీలిద్దాం. వాస్తవానికి మార్కెట్లు ఓవర్ బాట్ జోన్‌లో ఉన్నందున ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో షార్ప్ కరెక్షన్ కనిపించింది. ఎఫ్ఎంసిజి, ఫార్మా వంటి డిఫెన్సివ్ స్టాక్‌లు కరెక్షన్ సమయంలో స్థితిస్థాపకతను చూపుతాయని భావిస్తున్నారు. నిపుణులు ఈ అనిశ్చిత దశలో వ్యాపారులు నష్టాన్ని కలిగించే ట్రేడ్‌లను సగటున తగ్గించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో పెట్టుబడిదారుల చూపు దేశీయంగా పెట్టుబడిదారులు సెప్టెంబర్ 12న భారత దేశ పారిశ్రామికోత్పత్తి సూచిక, వినియోగదారుల ధరల సూచిక విడుదలతో కీలక ఆర్థిక సూచికల డేటా కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ క్రమంలో రానున్న వారంలో దేశీయ స్టాక్‌మార్కెట్లో ఇప్పటికీ ఐపిఒల రద్దీ కొనసాగుతూనే ఉంది. కొత్తగా 13 ఐపిఒలు మార్కెట్లోకి వస్తుండగా, 8 లిస్టింగ్‌లు కూడా జరగనున్నాయి. గడచిన వారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.2,430.48 కోట్లను ఇన్ ఫ్యూజ్ చేశారు. ఇదే క్రమంలో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు కూడా కొనుగోళ్ల జోరును కొనసాగించి రూ.7,442.19 కోట్లను మార్కెట్లో పెట్టుబడులుగా పెట్టారు. అలాగే ఎఫ్‌పిఐలు రూ.10,978 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలలో పెట్టుబడిపెట్టాయి. భారతీయ పెట్టుబడిదారులు యుఎస్‌పై దృష్టిసారించి గ్లోబల్ మార్కెట్ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తారు. వాస్తవానికి ట్రేడర్లు, ఇన్వెస్టర్లు ప్రారంభంలో ఊహించిన దాని కంటే బలహీనమైన యుఎస్ ఉద్యోగ డేటాకు ప్రతిస్పందిస్తారు. సెప్టెంబర్ 11న అమెరికా ద్రవ్యోల్బణం నివేదిక, సెప్టెంబర్ 14న ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్‌తో సహా అదనపు కీలకమైన డేటా, ఫెడ్ సంభావ్య ద్రవ్య విధాన కదలికలపై మరింత అంతర్దృష్టిని అందిస్తుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.